శ్రీరస్తు.

ఓం, నమోవాసుదేవాయ.

శ్రీమన్నారాయణాంశాసంభూతశ్రీమద్వేద
వ్యాసమహర్షి ప్రణీతాష్టాదశ మహాపురాణాంతర్గత

శ్రీగరుడపురాణము - వచనకావ్యము.

ఈ గ్రంథము.

బ్రహ్మశ్రీ - ఉచ్చి - వీరరాఘవయ్యగారిచే
తెనుగునవచనకావ్యముగ రచియింపంబడినది.

చన్నపురినివాసులగు

బరలాడ - త్యాగరాయశాస్త్రులవారి

స్వకీయ

గీర్వాణభాషారత్నాకర ముద్రాక్షరశాలయందు
ముద్రింపంబడినది.

౧౮౯౬ వ సం॥

Registered copy Right.

దీని క్రయము (౧౦) అణాలు.

శ్రీరస్తు.

ఇది శ్రీమన్నారాయణమూర్తిచే గరుడునకుపదేశింపంబడుటవలన గ
రుడపురాణమనంబడియె, పిదపశౌనకాదిమహర్షులకు సూతపౌరాణికులచే విని
పింపంబడెను- ఇందుమనుష్యుఁడు మరణంబునొందిన పిదప యమదూతలు గుజీవు
నియమభటులు యమునిసదనమునకు గొనిపోవుటయును, మరలజీవుఁడు పేత్త్రణం
బతనశవము పద్దికినే తెంచియనేకవిధములగు బాధలనొందుటయును, కర్మము జే
యవలసినవిధియును, పదిదినములవరకు దినదినమును పిండములచే జీవుఁడు వేరు
శరీరము దాల్చుటయును, యమదూతలు పగబూని జీవుని పాశములతోఁ
గట్టి యొకసంవత్సరము వఱకు నీడ్చుకొనిపోవుటయును, యమలోకమునకు
ను భూలోకమునకు మధ్యే యెనుబదినాలుగువేల ఆమడలోనుండు అసిపత్రవన
రౌరవమహారౌరవకుంభీపాకస్వ మాంసభక్షణకాలసూత్ర నానాక్రందసుత
ప్త శీతాభ్రము మొదలగు నరకములలో పాపులను బాధించుటయును, అంధ
కారశిలాప్రదేశములుండుటయును చూచుచు అనుభవించుచు యమదూతలా
జ్ఞచేజీవుఁడుకొంతకాలమునిలచి మాసికపిండములనుభుజించుటయు, పిదపక్ర
మక్రమముగ ఊనమాసికసప్తమమాసికాదిపిండములను భుజించువిధము
ను జీవుఁడు యమలోకసమీపము జేరినతోడనే పిండశరీరమునువదలి యంగుష్ఠ
ప్రమాణమైన కర్మవశశరీరమునొంది యమదర్శనము చేయుటయును, పాపా
నుగుణ్యముగ శిక్షపొందుటయును, తత్తత్పాపానుసారముగ ప్రేతజన్మా
దులువచ్చుటయును, జీవుఁడు సద్గతినొందుటకు కారణమైన స్వర్ణ భూదానదీప
దాన తిలదానాదులు చేయవలసిన విధియును సన్యాస ప్రాయోపవేశ స
హగమనాదుల యాధిక్యతయును, జీవుఁడుముక్తిజెందుటకు సాధనమైనవిష
యములును గలవు||

శ్రీ ర స్తు.

వి ష య సూ చి క.





మహావిష్ణువు　గరుడుడు　శౌనకాదిమునులు　సూతరుషి

శ్రీరస్తు.

శ్రీగరుడపురాణము - వచనకావ్యము.

(*) వర్ణాశ్రమక్రమము, (*)

శ్రీసుత్సకలచరాచరప్రపంచరక్షకుండగు భగవంతునిచేసృష్టింపంబడి నభారతఖండమునకు నుత్తరమునందుఆర్యావర్తమనుపుణ్యభూమిగలదు అప్పుణ్యక్షేత్రము అశోకాశ్వత్థప్లక్షసహకారాద్యనేకవృక్షములచేతను కేతకీనాగపున్నాగమల్లికామాలతికాద్యనేకపుష్పరాజిచేతను- నిర్మలసరోవరములచేతను ప్రకాశించుచుండును అందుసూతపౌరాణికుండుశ్రీహరికథాసంకీర్తనపరాయణులగు శౌనకాదిమహర్షులకుపురాణేతిహాసములంజెప్పుచుండగను- ఇట్లుండగా నొకనాడుశౌనకాదిమహర్షులుసూతుంగాంచిఓకథకోత్తమా! తమవలనబ్రాహ్మ్యాదిపురాణములనువినిమిక్కిలిసంతసిల్లితిమి మఱియుబ్రహ్మనుగూర్చిచెప్పునదిరాజసపురాణములనియును పరమశివునిగూర్చి చెప్పునవితామసపురాణములనియు శ్రీమహావిష్ణువుంగూర్చి చెప్పునదిసాత్త్వికపురాణములనియును జెప్పంబడుగావునతత్త్వమునుదెలుపునది వైష్ణవంబనుచు దానిని వినఁగోరుచున్నాము- శ్రీమన్నారాయణాంశాజనితుండగుబాదరాయణమహర్షికి శిష్యుండగుటచేసకలపురాణయాథార్థ్యమునుచక్కగానెఱింగియుందువుకావునసాత్త్వికంబగు విష్ణుపురాణమును జెప్పవలయును - ప్రపంచమునందుప్రాణులకుయేనిమిత్తముచేజననమరణములుకలుగుచున్నవి? ఏకార్యములజేయుటచే పుణ్యలోకములును, పాపలోకములును,కలుగుచున్నవి? ఎందువలనతీరనిరోగములు సంభవించుచున్నవి- ప్రేతజన్మము యేకాలమునందుకలుగును - ఆప్రేతజన్మము దేనివలన నివృత్తియగును? దేనివలనమోక్షములభించును? యీవిషయములనెల్లసవిస్తరముగామాకానతీయవలయునని ప్రార్థించిరి.

అంతసూతపౌరాణికుండు పుండరీకాక్షునిహృత్కమలమున ధ్యా

నించి శౌనకాదిమహర్షులం గాంచి ఋషిశ్రేష్ఠులారా! తొల్లి వైకుంఠధాముం
డును- సర్వజగత్పరిపాలకుండును- వాసుదేవుండును-నగు శ్రీమన్నారాయణు
నికిఁ గరుడుఁడు ప్రణమిల్లి మీరడిగిన ప్రశ్నల నే అడిగి తెలిసికొనెను- దానిని నుడివెద
ను వినుండు అట్లు గరుత్మంతుడు శ్రీవిష్ణుమూర్తిం గాంచి, జగద్రక్షకా! భూ
లోకమునందు ప్రాణులు యేమినిమిత్తమున చావుపుట్టుకలం బొందుచున్నా
రు, ఏకారణమువలన స్వర్గమును నరకమును ననుభవించెదరు? ఏమి పాపము
జేసిన ప్రేతజన్మము కలుగును; ఏమి పుణ్యమును జేసిన నా ప్రేతజన్మము నివృ
త్తియగును? ఏపుణ్యకార్యముఁ జేయుటచే సదానందాస్పదంబగు స్వర్గలోకంబు
బొందవచ్చును? మనుష్యుడు తాను చేసిన పాపములను బోగొట్టుకొనుటకు ఏ
సత్కర్మములను జేయవలయును? సమస్తపాపములను దొలఁగింపఁ దగిన స
త్కర్మమేది; అంత్యకాలమందు ఏదేవుని సంస్మరించిన పుణ్యలోకావాప్తియ
గు; ఈవిషయములనన్నిటిని సవిస్తరముగా జెప్పవలయునని ప్రార్థించెను. అం
దుకు సర్వేశ్వరుండును, జగద్రక్షకుండును, సర్వసాక్షియును, సర్వాంతర్యా
మియునగు వాసుదేవుఁడు వైనతేయునిఁ జూచి యిట్లనియె- నీవు మిగుల బుద్ధి
శాలివి గావున నిట్టిదివ్యమైన ప్రశ్నల జేసితివి ఈప్రశ్నలన్నియును లోకమందు
మిగుల గుహ్యములైనవి మాత్రమే గాక మిగుల లోకోపకారములైనవి కూ
డా యగును కాఁబట్టి వానిని విస్పష్టముగాఁ దెలిపెదను, సావధానుండవై వి
నుము- ఎంతకాలము జీవించినను మరణమొందుట నిక్కమని తలచువాఁ డెవ్వ
డును లేడు- అట్లు యోచించువాఁడు వెదకిచూచిన నూటికొక్కరుండుండునో
యుండడో- ఎన్నాళ్లు బ్రతికినను మరణము సిద్ధమని యెఱిఁగి- కాలునిచేతఁ జిక్క
కుండవలయునని యెంచి- ధర్మమాచరించువాఁడు మిగుల అరుదుగానుండును
బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులకు నలుగురికిన్ని వారివారి జాతికి తగినకర్మముల
ను యేర్పరచియున్నవి- కనుక ఎవ్వడేని తనకు నియమింపఁబడిన కార్యములను జే
యునేని వానికి సద్గతి గలుగును- ఈజాతియందు బుట్టినవాఁడీక్రియ జేయవలయు
ననియు- ఈజాతియందు బుట్టిన వాఁడీక్రియ జేయగూడదనియు వేదములు శా
స్త్రములు జెప్పుచున్నవి గనుక వానివానికి విహితకర్మమే జేయవలయును- త
క్కువజాతివాఁడు శక్తిగలదని హెచ్చుకర్మమును జేయుటవలనఁ బ్రయోజన
ము లేదు- ఎవ్వడైతే విహితకర్మము జేయునో వాఁడు సర్వోత్తముఁడై స
మస్తసుఖములను బొందును- మఱియు బ్రాహ్మణాది నాలుగు జాతులకు
ను వారివారి విహితకర్మముల వివరించి చెప్పెద దత్తావధానుండవై విను
ము- అధ్యయనముఁ జేయుట. ఒకరిచేత తాము అధ్యయనముఁ జేయించుట

ఒకరికి దానము జేయుట. ఒకరి చేత తాము దానము బుచ్చుకొనుట తాము జన్నము జేయుట, ఒకరిచేత తాము జన్నము జేయించుట, అను నీయారున్ను బ్రాహ్మణులకు యుక్తకర్మములు- రాజులకు వైశ్యులకు దగిన కర్మము లెవ్వి యనిన- అధ్యయనము జేయుట- యాగము జేయుట త్యాగము జేయుట ఈమూడు మాత్రమే యగును- పైజెప్పిన మూడు జాతులవారును నియమించిన కృత్యములను జేయుటయే శూద్రులకు యుచితకర్మము- ఎవ్వడు గాని తనజాతినీతుల ననుసరించి నటించువాడు సమస్తధర్మములను నడిపినవాడై ఐహికాముష్మిక సుఖంబుల బొందును- ఇట్లు వేదములున్ను- సమస్త పురాణములున్ను ఉద్ఘోషించుచున్నవి- అట్టివారలకు సకలశ్రేయోవాప్తి గలుగును కాబట్టి ప్రతివాడును వానివాని యుచితధర్మములయందు నటింపవలయును- అట్లు జేసెనేని భుక్తిముక్తులుగలుగును- తనది కాని వస్తువు తనకు కావలయునని కోరుట యెవరికిని గాని యుచితము గాదు- ఎవ్వడుగాని ఆశ చే బాధితుడయ్యెనేని అట్టివాడు సమస్త సౌఖ్యములకు దూరస్థుడగును- కావున కోరిక నుఖండించెనేని సమస్తసుఖముల ననుభవించుటకు పాత్రుడగును- అని చెప్పి వెండియు నిట్లనియె॥

(౨) అధ్యాయము.

పుణ్యము చేయుటకు మనుష్యజన్మము తగినది.

కథ జెప్పు సూత మహాముని నైమిశారణ్యమందుండు మునులను జూచి చెప్పుచున్నాడు, తదనంతరము నారాయణుండు గరుత్మంతుని జూచి యిట్లనియె- ఓ గరుడుడా ప్రపంచమున ఎనుబది నాలుగు లక్షల యోనుల యందు జీవుడు జన్మమెత్తవలసియున్నది- ఆ యెనుబది నాలుగు జన్మములు- నాలుగు విధములుగా భాగింపబడియున్నవి- అవి యెవనగా గ్రుడ్డునందు బుట్టునవి - మావియందు బుట్టినవి- నేలయందు బుట్టునవి చెమటయందు బుట్టునవని నెఱుంగునది- అండమందు పక్షులు మొదలైన యిరువదియొక్క లక్ష జన్మములను- భూమియందు చెట్లు మొదలగు నిరువదియొక్క లక్ష జన్మములను- మావి యందు మనుష్యులు మొదలగు నిరువదియొక్క లక్ష జన్మములను- స్వేదమువలన మశకములు మొదలుగాగల యిరువదియొక్క లక్ష జన్మములను- ప్రతిజీవుడు నెత్తవలయును- పైజెప్పిన యెనుబది నాలుగు లక్షల జన్మములలోపల మానవజన్మమెత్తుట మిగుల కష్టము- జన్మములలో నంతకంటె శ్రేష్ఠమైన జన్మము లేదు- ఏలనన గాచూచుటకు కన్నులు గలవు- వినుటకుం జెవులు గలవు- చవిచూచుటకు నాలుక గలదు మాటలాడుటకు శక్తినిచ్చు కీదిపండ్లుగలవు వాసనజూచుటకు ముక్కు గలదు- సుఖములను భవించుటకు జ్ఞానసహితము గు శరీరము గలదు- మంచి చెడుగులు దెలిసికొనుటకు ప్రజ్ఞ గలదు- అనను

ష్యులలో బ్రాహ్మణులు. రాజులు-వైశ్యులుశూద్రులుతప్పతక్కినవారుఅనగా చాకలవారు మాదిగవారుభోగమువారు, నావికులు, కంసాలవారు, కోయలు, కిరాతకులు, మొదలగుజాతులుమిగులహీనజాతులనంబడుఆహారముభుజించడము, నిద్రించడము, భయమునొందడము, మైథునక్రియజేయడములలో నగునవిసమస్తప్రాణులకును సహజగుణములు జ్ఞానముసంపాదింపదగిన తెలివిమనుష్యునికిమాత్రముగలదు- మానవులు, కొన్నిరాజ్యములయందు ఏకపాదముగలవారుగాను- కొన్నిరాజ్యములందు రెండుకాళ్లుగలవారుగాను, మఱికొన్నిదేశములందు అనేకపాదములుగలవారుగాను యున్నారు- నల్లని చారలుగలజింకయేభూమిలోనివసించునో ఆభూమి పుణ్యక్షేత్రమనంబడు- ఆదేశమందు సురలు అనగాముప్పదిమూడుకోట్లదేవతలు [illegible] నివసించియుందురుగనుక, అట్టిక్షేత్రమందు, దేవపూజయు, పితృతర్పణము, బ్రాహ్మణపూజయుంజేయువారు మహాపుణ్యాత్ములైస్వర్గసుఖము లనుభవింతురు.

ప్రేతదేహము- పిశాచాదిదేహములనెత్తినజీవులు శ్రేష్ఠజీవులనంబడును, అటుతరువాతపక్షిజన్మమెత్తినజీవులుకొంత శ్రేష్ఠులు, వాటికిపదునంపైరముపశుజన్మమెత్తినజీవులు మఱికొంత శ్రేష్ఠులనిపించుకొనును- అపలమానవజన్మమెత్తుజీవులు శ్రేష్ఠులనిపించుకొనును- ఆమానవులలో భూదేవులనగా బ్రాహ్మణులుమిగులయధికులు- వారలలో వేదశాస్త్ర- పురాణములయొక్క ముందెలిసినవారు సర్వోత్తములు-వారిలో [illegible] వారు మిగులయధికులు- అట్టివారియందు దైవమునెఱిగినవారు సర్వోత్తములు- అనేకజన్మములెత్తియు- సాధించుటకుఅలవిగాని మోక్షము - [illegible] జన్మమునసునాయాసముగసాధింపవచ్చును, అట్టిజన్మమును [illegible] మునుపొందియు, ఆజన్మలో మంచిసుకర్మములను జేసి [illegible] సోమరులై, మిగులపాపకార్యములంజేసి, సర్వశ్రేష్ఠమైన జన్మమునుంచి మిగులనీచజన్మములు క్రిమికీటకజన్మములనెత్తుదురు- మిగులశ్రేష్ఠమగు జన్మమునందు అధికదుఃఖముచేతఁబొందియు ఆజన్మములో తాను [illegible] యొకనరకమునొందువాడాత్మద్రోహియగును- [illegible] దగిలి- అధర్మకార్యములనుజేయువాఁడు [illegible] చుడనిపించుకొనును- ఆశయనునది సకలకార్యములకు [illegible] వకారణింపఁబడినది- ఆశగలవానికిమితిలేనిసంపదగలిగినను- అశాశ్వత [illegible] చేత, ఇంకనుగొప్పసంపదఁగోరునేగాని, తృప్తినొందడు - [illegible] టీశ్వరుఁడుగావలయుననియు కోటీశ్వరుఁడు రాజ్యాధిపతిగావలయుననియు.

రాజ్యాధిపతి చక్రవర్తి గావలయుననియు చక్రవర్తి యింద్రాధిపత్యము గావలయుననియుఁ గోరుచుండునే గాని తనకున్నదానితో తృప్తినొందఁడు - తృప్తినొందుగుణమును బొందుటవలనఁ గష్టము, ఆశగలవాఁడు దరిద్రుఁడుగానుండెనేని- కనుబడినవారినెల్ల పీడించును వారు లేదన్న యెడల వ్యసనపడుచుండును, గనుక వానికి సౌఖ్యము గలుగుట లేనేలేదు, వాఁడు నరకప్రాప్తుఁడగును అట్టివానికి మహాకష్టములన్నియు నేక కాలముననే ప్రాప్తించును, గనుక నట్టియాశను ధ్వంసము చేసినవాఁడు పెద్దలవలన నుతింపఁబడుటయే గాక స్వర్గలోకసుఖములను భవించును- బుద్ధిచాపల్యతను వదలి యింద్రియములను జయించినవానికి స్వతంత్రశక్తి గలుగును- అట్టివానికి సమస్తసౌఖ్యములబ్బును- ఇంద్రియములు బోవుమార్గమున విడుచువాఁడు పసితనమున తల్లిదండ్రులచేత శిక్షితుఁడగును వయస్సున భార్యచేఁ దుఃఖము బొందును- ముసలితనమున బిడ్డలు మొదలగువారికొఱకు పరితాపము నొందును, కావున సమస్తదుఃఖములకును యింద్రియములే కారణముగా నున్నవి గనుక నట్టియింద్రియములను జయింపవలయును- ఇందుకు దృష్టాంతము జెప్పెదను వినుము- అడవియందు కిరాతకుఁడు పిల్లనగ్రోవి నూదగా నా వేణునాదమునకు సంతసించి వినుటకై యచ్చటికే వెంచిన జింక వాని వలలో జిక్కును- కావున జింక శ్రోత్రేంద్రియముచేత వ్యసనము నొందును- ఏనుగులఁ బట్టువాఁడు అవి పోవు మార్గములో గోయి త్రవ్వి మాటుంచి, మచ్చిపిన ఆడయేనుఁగును వదలి తాను చాటున నుండగా, ఆయాడేనుఁగుతో మైథునక్రియఁ గోరి దాని వెంటఁదగిలి గోతిలో బడి మాటు గలిగించు జిక్కును గనుక యేనుఁగు త్వగింద్రియముచేత చింతనొందును- తేనెగా తేనెను త్రాగుటకు ఆశగలదై తేనెను గూడ పెట్టికడఁట తానారగించుటకు యత్నించునప్పుడు - తెరవరులచే గొట్టఁబడి తేనె నపహరింపఁబడును కనుక జంటీగ జిహ్వేంద్రియముచేత దుఃఖము నొందిచచ్చును- కాముకుఁడగు మానవుఁడు పరస్త్రీలఁ జూచుటవలన నాశఁబడి - అందుకుఁ దగు ప్రయత్నములఁ జేయుచో - నా స్త్రీ భర్తచే నకల దుఃఖములను బొందును, గనుక కాముకుడు చక్షురింద్రియముచేత వ్యసనము జెందును. మత్స్యము గాలమందుంచిన [illegible] - ఆపలలమును వాసనచే తెలిసికొని దానిని [illegible]. కావున మనము ఘ్రాణేంద్రియముచేత [illegible] - [illegible] ఇంద్రియముచేత నాకొక [illegible] ఇంద్రియములను స్వేచ్ఛగా విడిచినవారల [illegible] సుఖదుఃఖములు రెండు [illegible] అందుకే నైకై

న నైజమిచ్చెనేని నట్టివాఁడు భార్యాబిడ్డలను కట్టచేత జిక్కువడి నరకము నొందును. బాల్యావస్థయందైనను వయోవస్థయందైనను, వార్ధక్యమందైనను, కాలముగడచిపోవుచున్నదనియు, కడపట యముని చేఁజిక్కవలయునని యెంచువారరుఁ గానరాం డెవరు- ఈసమయమున నీజీవుఁడు పుట్టునని యెవరికిఁ దెలియక యేరీతిగానైతే జీవుఁడు బుట్టుచున్నాఁడో, అదేరీతిని తానుచచ్చునప్పుడుగూడ నితరులకుఁ దెలియక యేపోవుచున్నాఁడు- మరణకాలమందు, మాతాపితలుగాని భార్యాబిడ్డలుగాని యంత్యకాలమందు తన్ను వెంటనంటి రాబోవునది లేదు- ఒకఁడు చచ్చిన వెనుక- వానిబంధువులందరు వానిని కాష్టమందుంచి రోదనము చేయుదురు- దానివలన నాజీవునకు ఫలమేమైన గలదా? లేదు-లోకములో నొకఁడు దోపదోచుట తప్పుసృష్టనలు జేయుట, హత్యజేయుట మొదలగు తప్పుకార్యములఁ జేసి, సంపాదించి దారాపుత్రులు మొదలగు బంధువులకుఁ బెట్టును, ఆసంపాదించిన ద్రవ్యమును వారనుభవించినరీతిగనే- దానివలన గలిగెడు పాపమును వారేమైన ననుభవింతురా! లేదు. ఎవ్వడైతే పాపకార్యములను జేయునో నట్టి వాఁడుమాత్రమే దానిఫలము బొందవలయును- అట్టివాఁడు నరకకూపమందు బడును పాపములను జేసి ధనము గడచినవాఁడు తానేగునపుడు ఆధనమును తన వెంట పెట్టుకొని పోవువాఁడెవ్వడును లేఁడు సకల చుట్టములు భార్యాబిడ్డలు మొదలగువారందరును వానితోఁగూడా పోవువారు గారు. వాఁడు చేసిన పాపముగాని పుణ్యముగాని వాని వెంటనంటి పోవును. ఒకమనుష్యుఁడు యెంత ధనవంతుడైనను, వాఁడు నాభక్తజనులకు నొసగిన ద్రవ్యము మాత్రము, భద్రముగా దాచిపెట్టుకొన్న వాఁడగును, తక్కిన ద్రవ్యమంతయు వృధాగా లోకులకు నొసఁగబడినదగును, లుబ్ధుఁడు తనధనము తాసత్కర్మములకును, బ్రాహ్మణసమారాధన మొదలగు యజ్ఞయాగములకును, ఖర్చుచేయుటకు మనసొప్పక వెనుకటివారివలన యేదుర్వ్యయమునకగునోయని చింతించుచుండును. పూర్వజన్మమందు విశేషముగ ద్రవ్యమార్జించి దానిని సత్కర్మములయందును, దానాదిక్రియలయందును, ఉపయోగించినవాఁడే యీజన్మమున మహాభాగ్యవంతుఁడగును- అట్టివాఁడీజన్మమున విశేషభక్తిశ్రద్ధలతోఁడ సత్కర్మములు జేసెనేని, ఇంకొకజన్మమున మిగుల భాగ్యవంతుడై ధర్మార్థ కామ్యమోక్షములకెర్హుఁడగును, భక్తిశ్రద్ధలు లేకవిశేషముగా ధర్మము జేసినను, ఆధనము వ్యర్థముగా వ్యయము జేయఁబడినదే యగును, ధర్మము మొదలగు సత్క్రియలచేత సకలకోరికలు స్వర్గమును సిద్ధించును, భక్తితో నాసర్చిన ధర్మము కొంచమైనను కొండంతయగును- ఎప్పటికార్యమునకు గాని మనసు స్థిరముగా నుంచవలెను

మనస్సుయొక్క పరిశుద్ధతవల్లనేగదా సమస్తఋషులును, శ్రీవారాహ్యాది దేవత లవల్లబొందజాలనిదగు, నిరతిశయానందాస్పదంబగుస్వర్గలోకమును బొందిరి. కనుక మనోనిశ్చయము లేక జేసినతపముగాని, దానముగాని, ధర్మముగాని, నిరర్థకంబులగును. ముక్తిహేతువులగు జపతపములు జేయునప్పుడుగాని, దానాది కృత్యముల జేయునప్పుడుగాని భక్తిశ్రద్ధలతో చేయుటయేయుత్తమమని వాసుదేవుండువైనతేయునకుం జెప్పె.

(౩) అధ్యాయము

—— ❋ వృషోత్సర్జనము, కామ్యవృషోత్సర్జనము, దానము. ❋ ——

తదనంతరము సూతుండు శౌనకాదిమహామునులతో నిట్లని చెప్పందొడంగె, అవలగరుత్మంతుండు మాధవునిపలు దేరంగులంగొనియాడి, అయ్యా! మనుష్యుడుమిగులకల్మషమగు ప్రేతజన్మమెత్తకుండునుపాయము దయచేసి చెప్పవే యనివేడగా, గరుత్మంతునకు పుండరీకాక్షుడగు నారాయణుండిట్లనియె. జనులుచనిపోయినతర్వాతం జేయదగినకర్మలుగొన్నిగలవు. అవిమొనర్చకపోయిన, మానవుండు ప్రేతజన్మమెత్తుటకు గారణమగును. అవియనగా?—ఆబోతెద్దును వెయ్యడము, ఉత్తరక్రియలు జేయడములోనగునవి. ఇందు యెద్దునువిడవడము ముఖ్యము, అదియొకమనుష్యుడు తానుబ్రతికియుండుకాలములోనే జేయవచ్చును. అట్లుగానియెడల అతనుగతించినతర్వాత, అతనికిఉత్తరక్రియలు జేయువారైనను యెద్దునువిడువవలయును. స్త్రీలకుగాని, శూద్రులకుగాని ఈక్రియజేయవలయును. ఐదేండ్లకుమీదివయస్సుగల స్త్రీశూద్రులయినను, మరణముజెందిరేనివారికుత్తరక్రియలు జేయువారు వృషోత్సర్జనముజేయుచుండిన ప్రేతజన్మముతప్పకవచ్చును.

ఈ యెద్దును వేయడమనునది ప్రేతజన్మము రాకుండుటకేను, కాబట్టి, ప్రతిమనిషియు బ్రతికియుండుకాలములోగాని లేక గతించినవెనుకగాని అవశ్యము గానీక్రియజేయవలయును. ఈవృషోత్సర్జనము జేయక, యితరత్రయెన్నిదానములుజేసినను క్రతువులుజేసినను, గతించినవానికి ప్రేతజన్మము రాకమానదు. తదనంతరము గరుత్మంతుండిట్లనియె? ఓస్వామీ! బ్రతికియుండు మానవునకు యెద్దునువిడుచుటకుందగినకాలమెద్ది? చచ్చినవానికేకాలమునందువిడవవలయును? ఈమొదలగువానిని విస్పష్టముగా నెరిగింపవేయనినవానికి భగవంతుండిట్లనియె. ఓపక్షిశ్రేష్ఠుడా! ఎవనికిగానిచనిపోయిన పదునొకండవనాడు యెద్దుబవిడువవలయును. అట్లుచేసినవానికి ప్రేతజన్మము రానేరదు. అట్టివాండు పితృలోకముపొందును. కాశీమొదలగు దివ్యస్థలములయందు జన్మువాండు

కాలునివాతఁబడక స్వర్గలోకముఁజేరును- ఎవ్వనికివృషోత్సర్జనము జేయఁబడ నోవాఁడుపుణ్యక్షేత్రములు సేవించి, పుణ్యస్థలములయందు జచ్చువానితోసమానుఁడేను, వానివలె వీనికిని పుణ్యలోకముగలదు- వృషోత్సర్జనము జేయుటకు కుమారుఁడు, భార్య, దౌహిత్రుఁడు దుహితవీరందరు అర్హులే - కుమారుఁడుగలవారలకు నితరులు జేయఁగూడదు- తదనంతరము గరుడుఁడు నారాయణునకిట్లనియె, బిడ్డలు భార్యమొదలగువారెవ్వరులేనివాఁడు గద్గరిజెందను-పుత్రులులేనివానికిఁకమ్మప్రాప్తి- కనుక పుట్టినవాఁడైనను పుత్రుఁడు బడయఁబడు తగినసత్కర్మములు జేయవలయును- ఒకమానవుఁడు తాను బ్రతికియుండు కాలము సత్క్రియలు నేవియును జేయక మరణమొందినను, అట్టివానికి కుమారుఁడుండి, వాఁడు తనతండ్రికి యుత్తరక్రియలు జేసి వృద్ధునవేసి నేసిన వానికిపుణ్యలోకముగలదు- పుత్రులు లేక, వానికర్మనిలిచిపోయినవాఁడు దివారాత్రములుక్షుత్పిపాసలచేశ్రమనొందును. లోకమంతయు బహుకాలము అల్లాడుచ, చెట్లుపుట్టలు బట్టిపాకుచుండును- తుపకుక్రిమికీటకములు మొదలగు నల్పజన్మమెత్తుచు- తిరిగిబహుజన్మములెత్తి మానవజన్మమున నీచజాతియందు బుట్టును- కాఁబట్టి ప్రతిమానవుఁడును తనకు రోగము వచ్చుననియు, వృద్ధాప్యము వచ్చుననియు బలముతగ్గుననియు, చక్కఁగా దెలిసికొని, అంత్యకాలమందు సద్గతిఁబొందుటకు - బాల్యములో మొదలుకొని సత్కార్యములు చేయుచు రావలయును, అట్లు జేయక వెనుకనాలోచించవచ్చునను వాఁడు ఇల్లుకాలుసమయమున చల్లార్చుటకు నీటికై బావిత్రవ్వయత్నించువానితోఁ సమానుఁడు.

(౪) అధ్యాయము,

సూతమహాఋషి నైమిశారణ్యవాసులంజూచి యిట్లని చెప్పఁదొడఁగె, తదనంతరము నైన తేయుఁడు శ్రీమన్నారాయణునిఁజూచి, అయ్యా! లోకమందెవ్వఁడేని పరిశుద్ధాత్మతో దానాదిక్రియలు తానుగా జేసినఫలమేమి? వానికొరకు వానిబిడ్డలు భార్య మొదలగువారు చేసినఫలమేమి? క్రమప్రకారము జేయనియెడల కలుగుఫలమేమి? ఈమొదలగు విషయములన్నియు వివరముగ వచింపుమనిన, గరుడునకు నారాయణుండిట్లనియె, ఓపక్షిశ్రేష్ఠమా! చిత్తచాంచల్యము తోడ వేయిగోదానములు జేసినఫలము, మనస్స్థిరతతో నొకగోదానము జేసినఁగలుగును- ఒకఁడుగతించిన తర్వాత వానిభార్యాబిడ్డలు వెయ్యిగోదానములు జేసినఫలము వాఁడు బ్రతికియుండు కాలములో నొకగోదానములు తాను జేసినఁ నాఫలముగలుగును,

ఒకఁడు వచ్చిన వెనుక వానికై యితరులు జేయు సత్కర్మములకంటె వాఁడు బ్రతికియుండు కాలమున వాఁడుగానే జేయునట్టి యుచితకర్మములవలన అధికఫలము లభించును. కావున నెవ్వఁడుగాని త్వరపడి తాను బ్రతికియుండు కాలముననే సత్కర్మముల నాచరింపవలయును. నిర్మలమైన మనస్సుతోటి దానధర్మములు, వస్త్రదానము, పాత్రదానము, భూదానము మొదలగునవి జేసిన నొకటొకటి నూరింతల ఫలము నొసఁగును. అందు దానము జేయునెడల యోచించి పాత్రాపాత్రతఁ దెలసి చేయవలయును. యోగ్యునికి నొసఁగిన దానము దినదిన ప్రవర్ధమానమగును. పెద్దలును శ్రేష్ఠులును, అగు మానవులకు దానమిచ్చిన నధిక ఫలము గలుగును. విషము నుడిం చెడి మంత్రమును, శీతనివారణము జేయునట్టి నిప్పును, తనమహిమ తరుగనీయకుండునట్లు దానము పట్టు మహనీయుండును తాను జేయు సత్కర్మములచేత పాపమును తప్పించుకొనినవాఁడగును. గొప్పపుణ్యమునుఁ బొందవలయునని, కోరువాఁడు గోదానము మొదలగు గొప్పదానములను, చక్కగా వేదశాస్త్రములు జదివి అందు విధింపఁబడిన ప్రకారము నటించువానికొసగవలయును. అట్లుగాక పేరుకు మాత్రము బ్రాహ్మణుడని పేరుపెట్టుకొనియుండి, మంచి నడతలు లేక, బ్రాహ్మణకర్మముల నాచరించకయుండు వానికొసగిన దానము, దాతను నరకప్రాప్తి గలుగఁజేయును. దానము పట్టుటకర్హుఁడు గాని మనుజుఁడు దానముఁ దీసెనేని అట్టివాఁడు యిరువదియొక్కతరములు నరకకూపమందు కష్టము లనుభవించును. గోదానము జేయునెడల ఒక ఆవును నొక మనుష్యునకే నియ్యవలయును. అనేకులకు అనగా నొకనికంటె నెక్కుడు మనుజులకు నొక గోదానము జేయరాదు. అట్లుగాక యొక గోవును అనేకులకిచ్చెనేని, దానిని వారు యెట్లు యుపయోగపరచుకొనినను, ఆ దానమిచ్చినవాఁడు యేడుతరములవారితోడ నరకమందుండును. యోగ్యులగు పెద్దలకు గోదానము చేసినవాఁడా జన్మమందు గాని మఱుజన్మమునందు గాని దానఫలమును బొందును. గనుక పెద్దలకు దానాదిక్రియలయందుపయోగపరచునట్టి ధనము భద్రముగా దాచిపెట్టినదే యగును. భాగ్యవంతునికి, అనేకపుత్రులు, ఉత్తరక్రియలులోనగు కర్మములయందు వేలకొలఁది ద్రవ్యము నెలవు చేయుటకంటె, బిడ్డలు లేని దరిద్రుఁడు తాను చేచేతఁ దనకు గలకొలఁది శ్రద్ధతోనిచ్చిన ధనము నెక్కుడు ఫలమొసగును. ప్రయాణము చేయుటకు యత్నించిన మానవుఁడు అన్నము మూటకట్టుకొనిపోయెనేని యెంత సౌఖ్యముగా ఆకలైనచోట భుజింపవచ్చునో అటులనే, ఎవ్వఁడుగాని తాను బ్రతికియుండు కాలమందు అన్నదానము మొదలగు సత్కర్మములు జేసినయట్టివాఁ

డు తాను జచ్చిన వెనుక జన్మాంతరమునందు అన్నపానాదులకు కష్టపడనక్క రలేదు. వానికి మంచిగతిగలుగును. అన్నమును మూటకట్టుకొనక దోవనడుచుటకెత్తించువాడు యేప్రకారము క్షుత్పిపాసలవల్ల శ్రమనొందునో యదే ప్రకారము, తాను బ్రతికియుండు కాలములో అన్నదానము మొదలగు దానములు జేయనివాడు తాను గతించిన వెనుక జన్మాంతరమున అన్నపానాదులకై బహుశ్రమనొందును. నిప్పులో నేయిబోసిన నెట్లు వృద్ధియగునో ఆదే ప్రకారము పుణ్యస్థలమందు, పర్వకాలమున జేసిన దానము మొదలగు సత్కర్మములు వృద్ధినొందును. పుణ్యస్థలముగాక ఎచ్చోటనైనను, పుణ్యకాలముగాక యేకాలమందైనను, యెద్దును వేసి దానము మొదలగునవియాచారహీనునికి జేసినవటికిన్ని యెద్దును వేసిన ఫలము చేత, మహాస్థలమందు, పుణ్యకాలమున మహాత్మునికొసగిన దానఫలముకంటె నెక్కుడు ఫలమును యిచ్చును. పుణ్యలోకవాసము జేయగోరు మనుష్యుడు వృషోత్సర్జనము జేయవలయును. సద్గతినొందుటకు తనకంటె నెక్కుడు సులభోపాయంబు వేరొండు లేదు. సత్కర్మములను రేపు జేయుదము. తర్వాత జేయుదమనుతలంపు కూడదు. ఏలననగా దేహము అనిత్యము గనుక సాధ్యమైనమట్టుకు తలచినతలచినట్లు జేయవలయును. బిడ్డలుగలవాడైన గుణహీనుడు తాను, యేసత్కర్మమును జేయక అతను గతించిన వెనుక నతని పుత్రులు అతని కొరకు యెన్ని దానములు జేసినను వానికి సద్గతిగలుగదు. బిడ్డలులేనివాడు తాను బ్రతికియుండు కాలములో నే తనశక్తికొలది యెంత స్వల్పదానము జేసినను సద్గతినొందును. దానములలో గోదానము అధికఫలమని జెప్పబడెను. వృషోత్సర్జనము అట్టి గోదానముకంటె అధికఫలము నొసగును. ఉత్తరాయణమందు శుక్లపక్షమందైనను కృష్ణపక్షమందైనను ద్వాదశియందైనను, దక్షిణాయనమందు కార్తీకపౌర్ణమియందైనను ఎద్దును వేయుటకు మిగుల శ్రేష్ఠమైనకాలము. అదియునుగాక యితరములైన పుణ్యదినంబులందును కూడ నీకార్యము జేయవచ్చును. చేయుమనుజుడు చిత్తశుద్ధిగలవాడై, సుక్షేత్రమందు, సునక్షత్రంబున, సులగ్నంబున వేదాధ్యయనము జేయు బ్రాహ్మణోత్తములను వేడిరప్పించవలయును. వారివలన జపము, హోమంబు మొదలగు సత్కర్మంబులను జేయించి, తన్ను పరిశుద్ధునిగా జేయించుకొనవలయును. అనంతరంబు పితృతర్పణంబు దేవపూజ మొదలగునవి జేయవలయును. శ్రీమన్నారాయణుని బ్రార్థించి యొకకోడెను రప్పించి, దానిని వేదోక్తమంత్రంబులు జెప్పుచు నిర్మలోదకంబుచే స్నానంబు జేయించవలయును. తర్వాత ఆకోడెదూడన ధవళవస్త్రము, శ్రీగంధము, పూజాదం

జెలు, నగలు లోనగువానిచే నలంకరించి పూజింపవలయును. అటుపిమ్మట
నాలుగు పెయ్యదూడలనురప్పించి, వాటినిగూడ పైజెప్పినట్లు ఆభరణాదుల
తో నలంకరించి, వాటినిన్ని ఆకోడెదూడనున్ను అగ్నిహోత్రంబుచుట్టును
ప్రదక్షిణంబు జేయించి ఈశాభిముఖుండై యాకోడెనుజూచి ధర్మంబునీవైతి
వి. చతుర్ముఖునివలన ఆదియందీరూపంబుగ సృష్టింపఁబడితివి, అనిచెప్పి, చ
చ్చినవానికి యెద్దును వేసినయెడల వానిపేరు జెప్పవలెను, లేక యెద్దును వేయు
వాడు తనకైజేసికొనునెడల తన్నుద్దేశించియు దానితోకనుదజలంబువిడి
చి ఆజలమును తోకతో నెత్తిమొదలు దేహమాద్యంతము ప్రోక్షించుకొన
వలయును. ఆకోడెదూడనున్ను పెయ్యలనున్ను చేర్చి స్వేచ్ఛగా విడువవల
యును. ఇట్లుజేసినదిదియె వృషోత్సర్జనమనఁబడును. చచ్చినవానికివృషోత్స
ర్జనంబు జేయునెడల నదియేకోద్దిష్టంబునకు పూర్వంబు జేయవలయును. యె
ద్దును వెయ్యనియెడల ప్రేతజన్మంబు రాకమానదు అటుచేయకయితరంబులగు
కర్మంబులు జేసినను ప్రయోజనంబులేదు. చచ్చినపిమ్మట పదునొకండవనా
డైనను పదిరెండవనాడైనను సపిండీకరణంబునకుముందే, దశతిథి జేయవల
యును. ఆశ్రాద్ధంబునకు వేదంబు దెలిసిన సద్బ్రాహ్మణులనుబిలచి వారినియో
గించి, పదదానమియ్యవలయును. సాలగ్రామదానంబు జేయవలయును. అ
దెట్లనగా సాలగ్రామంబును సంపుటమందుంచియాసంపుటంబును ప్రత్తిపై
నుంచి దివ్యమాల్యాంబరాభరణాదులచేనలంకరించి వేదవిదుండగు బ్రాహ్మ
ణునకు నివ్వవలయును. కంచుపాత్రనిండా నెయ్యిబోసి దానినియిత్తడదండం
బులతో నేర్పరచిన పడవయందుంచి పట్టువస్త్రంబుమొదలగువానితో చక్క
గనలంకరించి, వాసుదేవార్పణంబొనర్చి ఉత్తముడగు బ్రాహ్మణునిబూజిం
చియాయోడను ఆయనకు దానంబు జేయవలయును ఇట్లుజేసిన వైతరణీనదిని
కష్టంబులేక దాటుకొనిపోవును. పంచలోహంబులుసద్బ్రాహ్మణులకు నొస
గవలయును. ప్రత్తితోపరుపుగావించి నొకబ్రాహ్మణునకు శయ్యాదానంబు
జేయవలయును. తిలదానమొసగుట సర్వశ్రేష్ఠము. నవధాన్యంబులను వాని
శక్తికొలది బ్రాహ్మణులకియ్యవలయును. కార్యంబుజేయువాఁడు దరిద్రుం
డయ్యెనేని యథోచితంబుగ జేసినతృప్తియగును. తనకుగలకొలఁది దక్షిణాస
హితంబుగ శయ్యాదానంబు తిలదానంబుజేసిననాలును. దాతధనికుడయ్యె
నేని విశేషంబుగ దక్షిణలతో పైజెప్పినదానంబుజేయుట యుత్తమము. కొడు
కులులేనివానికి కూతురిబిడ్డలు యీరీతిన జేసిన పుణ్యలోకావాప్తియగును. తన
కుగలకొలది తానుజీవించియుండగానే ప్రతిదినంబు ధర్మంబుజేయువాఁడు


సర్వోత్తముండై యుత్తమలోకవాసియగును. ఇంటియందు దార్ఢ్యముగ్గ కమును సేతువు మొదలగు పుణ్యక్షేత్రంబులు జూడవలయును. తల్లిదండ్రుల కుతప్పక ప్రతిసంవత్సరము శ్రాద్ధంబు జేయవలయును. మాతాపితరులు గురువులు పేరు జెప్పి తనశక్తికొలది దానంబు జేయవలయును. ఉత్తరక్రియలు జేయుకాలంబున బ్రాహ్మణులకు భూదక్షిణల నొసగవలయును. అట్టివానికి నానోభీష్టంబులీడేరును. వానిపితరులు ప్రేతజన్మమెత్తరు. యోగాభ్యాసంబు జేయువారును సర్వసంగపరిత్యాగులును ఏలోకంబు జెందుదురో అట్టిలోకంబు వానిపితరులకు గలుగును. నీవడిగిన యర్థమంతయు తేటపడ సవిస్తరంబుగా జెప్పితినని నారాయణుండు పలికె.

(౫) అధ్యాయము,

——— * యమలోకమార్గ వివరణము. * ———

అనంతరంబు సూతుండు శౌనకాది మహామునులం జూచి, ఓమహామునులారా! వైనతేయుండు శ్రీమన్నారాయణుని ననేకవిధంబుల బ్రార్థించి, దేవా! యమధర్మరాజు యొక్క పట్టణ మెంతదూరమున్నది? అది యెట్టిదిగా నుండును? నాకు నీవిషయంబులు విశదంబుగ తేటబడ జెప్పుమని యడుగగా, వాసుదేవుండిట్లని జెప్పదొడగె. నరలోకంబునకును నరకలోకంబునకును నెనుబదియారువేల క్రోశంబుల దూరమున్నది. ఆలోకమే యమునివాసస్థానము. ఆస్థానపద్ద ఘోరరూపులగు కింకరులుగలరు. వారెట్టివారనిన, అగ్నికంటె నెక్కుడు కోపంబుగలవారును, పాశంబు ముసలాయుధంబులు లోనగు నాయుధంబుల ధరించినవారును, నీలమేఘచ్ఛాయశరీరులును, నీలాంబరధారులునగా నుందురు. ఆయుస్సు పరిపక్వమయినవారిని పిలుచుకొనివచ్చుటకు, యముడు ఇట్టిదూతలను ముగ్గురుని పంపును. వారుపోయి వానినిపట్టి ప్రాణంబులను దీసి వాయుశరీరమందు ప్రవేశింపజేసి, తీసికొనివచ్చి యమునివద్ద నిలుపుదురు.

ఇట్లు నిలిపి మాకు యేమిపని నియమించెదరో సెలవిండు. అనినవారికి యముండిట్లు విధించును. మీరు తిరిగి ఆజీవుని పిలుచుకొనిపోయి వానియింటియందు విడువుడు. పదమూడవదినంబు వచ్చినని వద్దకు కొనిరండు అనును. అట్లు యమునిచే నియమింపబడినవారై ఆజీవుని తిరిగి వానిగృహంబునకు చేర్చుదురు. ఆకారణంబు చేతనే చచ్చిన జీవుని యొక్క దేహంబును తొమ్మిదిగాలల కాల్పగూడదు. తిరిగి యాజీవుడు తనగృహంబు చేసినంతలో నతని దేహంబు కాల్చినగాని స్మశానమునకుబోయి శ్మశానసమీపంబున అల్లాడుచు రోదనము జేయును. పుణ్యకర్మంబులు జేసినమానవుండాయెనేని స్వర్గసుఖంబు ననుభవించుటకు సమ (ౕ)



చిత్రపుగుప్తుడు యమధర్మరాజు యమకింకరులు

బుద్ధోరికెనని సంతోషించును. శరీరంబు భస్మమైనంతవరకు నా జీవునికి యాశరీ
రంబుపైఁ గలయాశ వదలదు. దేహమాద్యంతము భస్మమైనతోడనే దేహము లేక
అల్లాడుచుండును. తర్వాత పుత్రుఁడుగాని పౌత్రుఁడుగాని వేయు పిండంబులవల్ల శ
రీరము నేర్పడును, తొలిదినము వేయు పిండమువల్ల తల యేర్పడును. రెండవ దినము
పిండముచేత కంఠము భుజములు నేర్పడును. మూడవ దినము పిండముచేత వక్షస్థ
లమేర్పడును. నాలవ దినము వేయు పిండముచేత నడుము యేర్పడును. ఐదవ నాటి
పిండమువల్ల బొడ్డు యేర్పడును. ఆరవ నాటి పిండంబుచేత పిరుదులు యేర్పడును. ఏ
డవ నాటి పిండముచేత గుదస్థాన మేర్పడును. అష్టమ పిండంబువలన తొడలు యేర్ప
డును. తొమ్మిదవ దినంబు పిండంబువలన కాళ్ళు గలుగును. దశమ పిండంబువలన శరీ
రలోపంబులన్నియు పూర్తియగును. పిండశరీరుండగు జీవుఁడు తాను బ్రతికియుం
డగ వాసంబు జేయుచుండిన గృహంబునకుఁ బోవును. ఆయింటి వాకిఁట నిలచి
యుండి లోనికి వెళ్ళువారిని లోనుండి వెలుపలఁ బోవువారిని, జూచుచుండును. అ
చ్చట దప్పి ఆకలి బాధలచే బీడింపఁబడుచుండును. తరువాత పదునొకండవ నాఁడు
ను, పండ్రెండవ నాఁడును తనకై పుత్రులుగాని పౌత్రులుగాని బ్రాహ్మణులకొసగు
అన్నదానాదులచేత తృప్తుఁడగును. అట్టి సమయంబున యమభటులు తమ ప్రభువు
చే నియమింపఁబడిన ప్రకారంబు వచ్చి వానిని పాశబద్ధుని జేసి బలవంతముతో శమన
పురంబునకుఁ దోడ్కొనిపోవుదురు. దినంబునకు యిన్నూట నలువది యామడ చొ
ప్పున ఆదూతలతో గూడ నడుచును. మార్గంబున అసిపత్రవనంబు గలదు. అం
దుండు వృక్షములయాకులు కత్తులవలనే యుండును. ఆయడవియందుండు వృక్షం
బులు సందులేక క్రిక్కిరిసియుండుటవలన నెవరికిగాని ప్రవేశించుట మిగుల దు
ర్లభంబు. వనంబులో బోవునపుడు కత్తుల కోతలచేతను, ఆకలి మొదలగు బాధలచే
తను శ్రమ జెందును. చెప్పుటకలవిగాని సంకటంబుల నెల్ల మార్గమం దనుభవించు
ను. యమపురంబు మిగుల భయంకరమగుటచేత త్రోవలో జెందు కష్టంబులు, యీ
పట్టణదర్శనంబుచేత జాస్తియగును. ఆపట్టణంబునందు మిగుల భయంకరంబుల
గు గోపురంబులు మీద్దెలును గలవు. అందు జీవించు ప్రాణికోట్లు మిగుల ఘోరాకా
రులై భయదాయకులై యుందురు. దండధరుని పురంబు వెళ్ళినపుడు దుఃఖంబు
ను గలుగజేయునదిగానే యుండును. పాపకృత్యంబులు జేసినవారు నరకబాధ
లకు సహింపజాలక బ్రహ్మాండంబు భేదిల్లునట్లు రోదనంబు చేయుచుందురు,
అచ్చట త్రాగుటకు జలంబు జిక్కుట బహు దుర్లభము, ఆస్థలమందుండు అగ్ని
జ్వాలలవలన గలిగిన గుండమువలె సిళ్ళకెగానబడును, త్రాగుటకు పయో
గంబుగాని నెత్తురు చీము మొదలగువానినే ఆ పట్టణమందు మేఘుడు వర్షించును

పిండశరీరుండగుజీవుని యమభటులు పదమూడవదినమందు పాశబద్ధుం జేసికాలునొద్దకు యీడ్చుకొనిపోవునపుడు అప్పటిసంకటంబులనుభవింపజాలక తన ప్రియపుత్రులను భార్యమొదలగువారిని, తలచి ఆహాకారంబుతో రోదనము జేయుచు- ఓబిడ్డా! నేనిబాధకోర్వజాలనే నేమి సేయుదును- నాకెవ్వరు గతి- జగత్ప్రభుండనీశ్వరుండొకడు యుండెనికదా. అప్పుడు స్వర్గనరకములుగలవనియు. సుకృతదుష్కృతములుగలవనియు. వానిననుభవింపఁ జేయున సన్మార్గదుర్మార్గములుగలవనియుఁ దెలిసికొనని. ఇట్లుచింతించును. మంచిమార్గముఁ జూపినవారిని తిట్టివారని నొంచి నెగతాళి జేసితిని. దేవుఁడున్నాఁడా. పెద్దలు జెప్పినది విననైతిని, వానిఫలమునిప్పుడు బొందుచున్నాను, కింకరులు నిర్దయులై కొండలవంటిసమ్మెటలచేత కొట్టెడు దెబ్బలకు నేనోర్వజాలను. ఏమిసేయుదును- మహాత్ములకుపకారము జేయనైతిని. అట్లుపకారము జేయువారిని బ్రోత్సాహపఱచనైతిని. గంగాదిపుణ్యతీర్థములయందు స్నానము జేయనైతిని. స్నానము జేయువారినైనను నుతింపనైతిని. ఏదైనను గొప్పవ్రతము జేయనైతిని. తాపసులనైన సేవింపనైతిని. త్రాగుటకు నీరుదొరకని స్థలంబులయందు వేసవికాలమందు చలివందిళ్లైన వేయించకపోతిని. అట్లుగానున్న తటాకములు, నూతులు, బావులునైన త్రవ్వించకపోతిని. వరిపొలములయందు కొంత నేలను గోవులు మేయుటకై సాగుబడి చేయక విడువనైతిని- శక్తికొలది నిత్యదానము జేయక మత్తుడనైయుంటిని. శ్రుతిస్మృతులు పురాణములు మొదలైనవి జదువనైతిని. భారతభాగవతాదిపురాణములను వ్రాసినైనను కొనినైనను జదువువారలకియ్యనైతి- నేనైనను జదివి, అం[illegible]గల మార్గములను పెద్దలచే దెలిసికొననైతిని. నేనైను దెలిసికొనియూ ధర్మము నితరులకు జెప్పనైతిని. శ్రీమన్నారాయణుని పదదాయకంబగు ఏకాదశీవ్రతమైనను నను ష్ఠింపనైతిని. పైజెప్పిన మంచిపనులలో నొకటైనను జేయవలయునని తలంపు స్వప్నమందైనను లేకయుంటిని. సమస్తదుష్కృత్యములు జేయుచుంటిని. అని యిట్లనేకవిధంబుల బ్రలాపించుచుండును,


(౬) అధ్యాయము.

అనంతరము సూతమహాముని నైమిశారణ్యవాసులకిట్లనియె. మునీశ్వరులారా! శ్రీమన్నారాయణుండు వైనతేయుం జూచి పక్షిశ్రేష్ఠుడా! ఆజీవుని యమభటులిట్లు ఈడ్చుకొనిపోవునపుడు, తనభార్యాబిడ్డలను దలంచియు, తానిచ్చిన పాపకార్యములను దలంచియు ననేకవిధంబుల దుఃఖించును. ఆ[illegible] ప్రేతకృత్యంబిదినందు వాసస్థానహీనుఁడగును. అట్టిహీనుఁడగు స్వరముతో అయ్యో నాభార్యాపుత్రులెక్కడబోయిరో గనబడరైరి నేపకలు

నగ్నస్థితిపాలైతివి. నీ మాతాపితృబంధువులును వెంటనంటి రారైరి. క్రూరకృత్యములు జేసి తప్పుడు ఖాతములు జేసి సంపాదించిన ధనము గూడ నీ వెంట రాదాయె. భార్యా బిడ్డలు బంధువులు మొదలగు సర్వజనులును, ఆ ద్రవ్యమనుభవించుచున్నారే గాని యొక్కరైన నీ యొక్క కష్టమును గురించి వగచేదరైరిగదా? వారెల్ల యింటియందుండి మనమార్జించిన ద్రవ్యము ననుభవించుచు నలరొందుచుండిరిగావ దలిరే? ఇందులకై నీవిట్లు ఇతరుల సొమ్మునేల యపహరించితివి? నన్ను నమ్మియుండినవారిని నే మోసంబు జేసినచో నవారికి ద్రోహము చేసినవాడనౌ దున్నట్లు నేనిప్పుడు శిక్షించెదను. అహా! కట్టి కష్టంబులు గలుగునని మును నీవె నాకు దెలిసియుండిన యెడల వారి ప్రాణాధారమైన ద్రవ్యంబును నే నపహరించి యుండనుగదా? అని యిట్లు సకలధర్మంబులందు నపూర్వంబు జేసిన దుష్కర్మంబులను గురించి మిక్కిలి వగచుచుండును. యమదూతలా సమయంబున వానిని గాంచి ఓ! గొట్టి బుద్ధిహీనుఁడా! నీవిప్పుడు దెలిసినది. దానికంటె మును పూర్వంబు తెలియక పోయినది కాబోలు మానవలోకమందు బ్రతికియుండినప్పుడు భార్యాబిడ్డలే గతి యని నమ్మియుంటివి. ధర్మంబు సేయవైతివి. నిరంతరంబు మించిన పాపకృత్యంబులె జేయుచుంటివి, అట్టి సమయంబున వారించిన అణుమాత్రమైనను సహాయంబుఁ బొందవైతివి. పుణ్యంబు జేయునెడల స్వర్గసౌఖ్యంబును, పాపంబు జేయునెడల నరకసంకటంబుల ననుభవించుదుమనెడి విషయంబు యిప్పుడే గదా తెలిసికొంటివి. ఈ సంకటంబులు గలుగుటకు కారణంబు నీవు మానవలోకమందితరులను మోసంబు జేయుట మొదలగు నధర్మంబులే గదా! మా యాజ్ఞలనిప్పుడు సహించలేక యేల మొఱకరించెదవు. అని యిట్లనేక ప్రకారంబుల భయంకరమగు ధ్వనిగల మాటలతో బెదరించుచుందురు. శూల ముసలంబు ముద్గరములోనగు నాయుధంబులతో గొట్టుదురు. పాపకార్యంబులు జేసినవారి అనుభవంబును వింటివిగదా! తదనంతరంబు పూర్వము జెప్పిన జీవుడు యమమార్గంబునఁ గొంతదూరంబు, భూమితో నెక్కి కొంతదూరంబును, యమభటులతోడ నరిగి యొకచోట నిలిచియుండును. చనిపోయినవానికి యిరువదియొకవదినంబున పుత్రుఁడు ఊనమాసికశ్రాద్ధంబుఁ జేయును, ఆ మాసికశ్రాద్ధాన్నంబును భక్షించి ముప్పదిరెండవ దినంబున యమపురంబునకుఁ బ్రయాణంబుఁ జేయును. అందు ప్రేతలన్ని యచట వసించును. అదోగతి బొందిన పుణ్యభద్రమను నదియును నగరము. యమభటులు వానిని అక్కట రెండవమాస తిథి వరకు నిలుపుదురు. అందు కొంత మార్గశ్రమ దీర్చుకొని రెండవ మాసికాన్నమును భుజించిన వెనుక యమభటులు వానిని తిరిగి లాగుకొని పోవుచుండగా రాత్రింబగళ్లు నీడ్చుకొనిపోయి

యెవరికిగానిజొరనశక్యంబగు కాననంబు బ్రవేశింతురు. అందును గొంతమార్గశ్రమంబు దూతలు బెట్టెడు బాధలను వాపికొనుటకై పుత్రునిచే నివ్వంబడు త్రైమాసికమాసపిండంబును భుజింతురు, అనంతరంబు కాలదూషకపురంబగు సౌరిపట్టణంబు జేరుదురు, అందు సంగముండను నామాంతరుండగు కాలదూషకుని దర్శించుదురు, అచ్చోటనుండు కాలంబున మూడవమాసపిండంబును భుజింతురు, తదనంతరంబు గంధర్వనగరమను పట్టణంబు ప్రవేశింతురు. ఆ పట్టణమందుండు కాలమున తనపుత్రపౌత్రులచే నివ్వంబడు నాలగవ మాసపిండంబును భుజించును తదనంతరంబు విశేషశీతలసహితముగు త్రోవం బోవుచుండి చలిచే మిక్కిలి శ్రమ జెందును, అనేకబాధలచే శ్రమం జెందు పిండశరీరుని పై యమభటులు రాళ్ళవాన గురిపింతురు- ఆ రాళ్ళవానవలన గలిగెడు బాధ కోర్వజాలక సహించుకొనుచు, క్రూరమను నగరము జేరును. ఆ పట్టణంబు క్రూరుడను రాజు పాలించుచుండును, అచ్చోటనుండు కాలమందైదవ మాసపిండంబును భుజించికొంత శ్రమదీర్చికొని అచ్చటనుండి బైలువెడలును ఇట్లు బైలువెడలి నడచి యనేకకష్టంబులతో క్రౌంచమను పట్టణము జేరును, అచ్చట షాణ్మాసపిండాన్నమును భుజించును, ఆరగించికొంత శ్రమదీర్చికొని, మరల మిగుల భయంకరమగు త్రోవ నేగుచు, ఆసమయంబున తన భార్యాబిడ్డలను- తానచ్చట ననుభవించిన సుఖదుఃఖములను యెంచి మిగుల వగచుచుండును- అది జూచి యమదూతలు వానివాయిపైనడతురు, ఈ ప్రకారము ప్రేతరాట్ భటులచే బాధనొందుచు పోవు సమయమున మార్గమునందు నావికులనేకులు లెక్కకెక్కుడై వికృతరూపులై గనుపడుదురు- వారా జీవుని జూచి నిన్నుగురించి మీవారు వైతరణీ గోదానమిచ్చియుండిన యెడల మేము నిన్ను నదిని సులభంబుగ దాటిపోనిత్తుము గోదానమియ్యని యెడల నిన్నందు లోపడద్రోసి సకలకష్టముల బెట్టుదుము.

ఓయీ! ఆ వైతరణీనదియందు జలములేదు. ఆనది రక్తముచేతను- చీముచేతను నిండియుండును. అది రమారమి నూరామడవిస్తీర్ణముగలదియైయున్నది. ఇదియునుగాక సకలబాధలు గలుగజేయు దుష్టజంతువులనేకము లానదియందు వాసము జేయుచుండును. ఆనదియందుండు కంపును ముక్కులేని జంతువు గూడ సహింపజాలదు. ఓరిమానవా! నీవు గోదానమిచ్చియుండినను సరే; అట్లుగాక నీకై నీవారు యుత్తరక్రియలు జేయుకాలమునం దిచ్చియుండినను సరే, ఈ రెండువిధములవలన నొకపశువు వచ్చి నిన్ను సులభముగ నావలగట్టున జేర్చును- లేనియెడల నీవు దానియందు నిరంతరము మునుగుచు తేలుచు అందలి క్రిమికీటకములవలన గలుగు బాధను సహించుకొని యుండవలయును.





పిండాకృతిశరీరము



ఘుమదగాత్రలు

4 వ   అసిపత్రవనము   15 పేజి






ప్రేత సమూహము

ఘట్యాభద్రానది

వటవృక్షము



యమభటులుపిండశరీరజీవు



పడవవారలు

వైతరణిగోవు



పిశాచములు పిండశరీరము యమకింకరులు

ఖగేంద్రుడా! ఎవ్వరుగాని గోదానమును జేసితేనే తప్ప వైతరిణీనదిని దాటుటకలవిగాదు. ఆజీవుని చేనైనను వాని పుత్రాదుల చేనైనను గోదానము జేయబడిన యెడల సులభముగ వైతరిణీనదిని దాటి యమునిసహోదరుడగు విచిత్రుని చే బరిపాలింపబడు విచిత్రమను పేరుగల పట్టణము ప్రవేశించును. అందుండు సమయమున ఊనషాణ్మాసపిండమును తినును. సప్తమమాసపిండమును తినబోవు కాలమున కొన్ని పిశాచములు లేటోలున అడ్డగించుకొని యిట్లనును. ఓదుర్మతీ! నీవు భూలోకములో జీవించియుండు కాలమునని న్నాశ్రయించినవారిని తరిమితన్ని రాగిరువ్వైనను యివ్వకపోతివిగదా; దానిఫలమునిప్పుడు అనుభవింపుమని వాని చేతిఅన్నపుముద్దను పీకుకొనును. కావున శుభకర్మదరిద్రుండైనను యాచకునికి కితనకుగల కొలదిని నొసగవలయును. దానముచేయక అతిశాఠ్యము వహించి కాలము బోద్రోసినవానికి, వానికర్తవల్లనొసంగంబడిన పిండమును భూతములు పెరికికొనితినును. పిశాచములు పీకికొను కాలమున రాలిన మెతుకులను యేరికొని తినును. భూమియందుండు కాలములోనర్థికివ్వని ఫలము గదా యిది, సంపాదించి పెట్టినధనము వలన నాకిప్పుడేమి ప్రయోజనము మార్గాయాసము వలనను ఆకలిదప్పుల చేతను పీడనొంది అన్నమడిగినవారికన్నమిడి యాదరించక పోతిని. పుట్టినవారెల్లచచ్చుట స్థిరమని యెంచనైతిని. అనియిట్లనేకప్రకారములు చింతించుచుండునప్పుడు కాలభటులు వానిని వీక్షించి ఓరీ మూర్ఖుడా! జీవునకు సమస్తకోరికలనిచ్చునట్టి కల్పవృక్షము మానవజన్మముగానున్నది. అట్టిమనుష్యజన్మము నొందిన జీవునకసాధ్యమెద్దియును లేదు. భూమియందుండు కాలములో జన్మరహితమగు కార్యములను సులభముగాం జేసికడ తేరవచ్చును. ఇదియును గాక మానవజన్మమెత్తి ఆజన్మమందు గావించిన సుకర్మదుష్కర్మములకు నితరలోకములయందు అనుభవించవచ్చునే గాని, నితరలోకములయం దెట్టికార్యమునైనను జేయుటకు సాంధ్యము లేదు. భూలోకములో సవారి చేయుటము, గుఱ్ఱమెక్కుడము మొదలగు సుఖములనుభవించుటకు గాని, లేక సవారీ మోయడము, అన్నపానాదులకు కష్టపడడము మొదలగు దుఃఖములనుభవించుటకు గాని, స్వర్గాదిదివ్యసుఖములనుభవించుటకు గాని లేక నరకకూపమునందు మునుగుటకు గాని జీవుడు తాను భూమియందుండు కాలములో జేసిన దుష్కర్మసుకర్మముల ఫలమని నెరుగవలయును.

వాటినిగురించి నీవిప్పుడు చింతించిన ప్రయోజనమేమియును లేదని చెప్పుదురు. మఱియును నారాయణుండు గరుత్మంతునితో నిట్లనియె. ఆజీవుండు నీళ్ళతో నిండినకుండను దానమిచ్చియుండె నేని ఆజలముత్రాగి శ్రమదీర్చుకొను

ను. అట్లుగాక ఆజీవునికై యుత్తరక్రియలు జేయువారైన సుజనుఁ భోజ
నముఁ జేసిరేని, ఆనీరుఁ ద్రాగి శ్రమతీర్చుకొని త్రోవంబోవును. ఆకాలమునకు
జీవుఁడు అర్ధమార్గమేగును గాన నారుమాసమందనగా నేడవమాసమందు బ్రా
హ్మణులకు సంతర్పణంబు జేయవలయును. ఆవల జీవుఁడు పక్వాపదమను పు
రము ప్రవేశించును. అచ్చట నేనిమిదవ మాసపిండాన్నమును భక్షించును ఆప
ట్టణము విడిచి దుఃఖదమను పట్టణంబు జేరును. అందు మిగుల గోడుగుడుచును,
అందుండుకాలమున నవమాసాన్నమును భుజించును. ఆపురంబును వదలి నా
నాక్రందనమను పేరుగల గ్రామము ప్రవేశించును. అందుండు కాలమున పది
యవమాసపిండమును భోజనము జేయును. ఎవ్వరికి వృషోత్సర్జనము జేయబ
డలేదో యట్టివారందరు ప్రేతజన్మములతో ఆపురమందు నిరంతరము రోదన
ము జేయుచుందురు. వారిం జూచిన దనంతరము సమరాహములోఁ జేరినవాడై
సపీడనునచ్చట సేయుచుండును. అట్లుగాక వృషోత్సర్జనము జేయబడినవాఁడ
గానుండిన నావల నడచి సుతప్తమను పట్టణము జేరును. అందుండు కాలంబున
పదునొకండవ మాస పిండంబును దినును. ఆచోటు వదలిపోయి శీతాభ్రి
మను నగరంబు ప్రవేశించును. ఆపట్టణమునందు చలిచే మిగుల కష్టపడును. గనుక
వానివారు సంవత్సరికతిథికి బ్రాహ్మణులకు ధోవతులియ్యవలయును. అట్లు
ధోవతులిత్తురేని యాజీవుఁడు చలిచే బాధనొందడు. అచ్చట పండ్రెండవ మా
సపిండాన్నంబును భక్షించి బైలుదేరును. ఇట్లుపోవుచు మార్గంబున యమభ
టులు తన్ను చుట్టివచ్చుటను జూచి మిగుల భయపడి, అయ్యా నాభార్యాపు
త్రాదులెక్కడ యున్నారు? నాకుకనబడ లేదేయని అడుగును. అందుకుకింకరు
లు ఓమూర్ఖుఁడా! ఇంకను వారిపై యాశ యేల పడెదవు? ఆయాశ వదలుము, ఇచ్చట
వారిని నీవు చూడఁబోవునది లేదు. నీవు జేసిన సుకృతదుష్కృతంబుల ఫలము మాత్ర
మే నీవిచ్చట జూతువు. అనినకింకరుల మాటలవిని మానవలోకంబున పుణ్యమేల వి
శేషంబుగ జేయనైతిని. చేయనిఫలంబుగదా యీలాటి సంకటములు బడవలసి
వచ్చెనని యనేకవిధంబుల చింతించుచు యమునినగరాభిముఖుండై పోవుచు
మార్గంబునందు ఆబ్దికపిండాన్నంబును భుజించి యమపురము ప్రవేశించును ఆ
పట్టణము నూటనలువది నాలు గామడ విస్తీర్ణము గలది. అందు గంధర్వులు, అప్స
రసస్త్రీలును వాసము జేయుచుందురు. ఆపట్టణంబునందు సర్వత్ర యెనుబది
నాలుగు వేల జీవులు నివసించియుందురు. ఆపట్టణమున శ్రవణులను వారు పం
డ్రెండుమందియుందురు. వారు జీవులు భూలోకంబున జేయునట్టి పాపపుణ్యం
బులన్ను యమునకు తెలియజేయుచుందురు. కావున సమస్తజీవరాసులు నా శ్రవ

ణంబవేసుకొనవలయును. వారి వారాచరించిన సుకృతంబు జేసినప్పుడు యీజీవుడు జేసిన పాపంబులం బైబెట్టక పుణ్యంబులను మాత్రము యముని కెరుక జేయుదురు, వారి యాలోచన గోప్యతత్త్వమని జెప్పబడును.

(౬) అధ్యాయము.

—— ❊ శ్రవణులయుత్పత్తి. ❊ ——

తదనంతరము సూతుండు నైమిశారణ్యవాసులం గని యిట్లని చెప్పందొడం గె. వదంతము గరుత్మంతుఁడు నారాయణునకు నమస్కరించి యిట్లనియె.

దేవా! తాము వక్కాణించిన శ్రవణులను వారెవరికుమారులు? వారీయముపురవాసులగుటకుఁ గారణమేమి? భూలోకంబున మానవులు జేయు పాపపుణ్యంబులు వారికెట్లు దెలియును? ఈవిషయంబులను నాకు దేటపడం దెలుపవలయుననిన వాసుదేవుండానందభరితుఁడై యిట్లనియె. మున్నొకప్పుడు మహాప్రళయము సంభవించెను. ఆకాలమునందు సర్వోత్తముఁడగు నారాయణుండు, బ్రహ్మాదిదేవతులతోడ జగమంతయు తనగర్భమునందిముడ్చుకొని పాలసముద్రంబుపై బవళించియుండెను. ఆవిష్ణువుయొక్క నాభికమలంబుననుండి బ్రహ్మ బుట్టెను. ఆయన యావిష్ణువును గుఱించి బహుకాలము తపస్సు చేయగా నాతఁడు మెచ్చి వేదంబులను, సృష్టిక్రమంబును, దెలిపెను. అనంతరము రుద్రుడు మొదలగు దేవతులను సమస్తవస్తువులను కల్పించెను. రుద్రుఁడు మొదలగు దేవతలు వారివారి నియామకము చొప్పున పనులు జేయుటకు నుపక్రమించిరి. వీరందరిలో యముఁడు మిగులబలవంతుఁడు. ఆతను సంయమినియను పట్టణంబు ప్రవేశించెను. అంతనాతండు సకలప్రాణులు జేయు దురితసుకృతంబులను తెలిసికొనుటకు యత్నించెను. ఐనను ప్రాణులు జేయునది వానికి తెలియకుండినందున మిగులవగచి చేయునదివిధాలేమి పెక్కువిధంబుల ప్రార్థించి యిట్లనియె. దేవా! ప్రాణుల దురితసుకృతంబులను తెలిసి, వానివానికి తగినదండనఖండనలు జేసి సకలప్రాణులను రక్షింపవలయునని సంయమనీనగరంబు జేరితిని. ఏ హేతువుచేతనో జీవులొనరించు సుకృతదుష్కృతములం దెలిసికొనుటకు నాకుమిక్కిలియసాధ్యంబుగనున్నది. దురితసుకృతంబులు దెలియక యెట్లు నిగ్రహంబు జేయఁగలను? వానిని దెలియువిధంబును నాకు దెలుపవలయుననిన బ్రహ్మ సంతసించి దర్భలమంత్రించి విసిరివైచెను. అందుండి మిగులసుందరశరీరులును, ఆకర్ణాంతనేత్రులును, అగు పండ్రెండుమంది యుద్భవించిరి. మఱియు వారికి సకలవిషయంబులను దెలిసికొను జ్ఞాననేత్రమొకటి యధికంబుగాఁగలదు. దానివలన సమస్తజీవులు రాత్రింబగళ్లు జేయుకార్యంబులను స్పష్టంబుగ దెలి

సికొనగలరు గనుక బ్రహ్మయమధర్మరాజుతో నిట్లనియె. ఓకృతాంతుడా! వీరికి సర్వజ్ఞత్వము గలదు. ఈ చతుర్దశ భువనంబులయందు జరుగు కార్యంబులను చక్కగ దెలిసికొని, తాము దగ్గిర యుండి చూచినవారివలెనే కెరింగంతురు. వీరినితోడుకొనిపొమ్మని జెప్పగ సత్యంతానందభరితుండై యాధాత ననేకవిధంబులను తించి వారిని వెంటబెట్టుకొని దక్షిణదిక్కునకు బోయెను. అదిమొదలు నా శ్రవణులవలన జీవుల పాపపుణ్యంబులను దెలిసికొని రక్షించుటకును శిక్షించుటకును నారంభించెను. ఓగరుత్మంతుడా! మరణంబు జెందిన వెనుక పాపాత్ములను యమభటులు యమలోకంబున కీడ్చుకొనిపోవుదురు. పుణ్యంబు జేసినవారు స్వర్గలోకంబునకు గొనిపోబడుదురు. మహాత్ములను చక్కగా విచారించిన వారు పూలతేరులయందుంచి స్వర్గంబునకు గొనిపోబడుదురు. భక్తిగోరి వేదంబుల నభ్యసించి వేదంబులందు జెప్పబడిన ప్రకారము నడుచుకొనువారు అన్నపక్షులంబూన్చిన విమానంబులయందు స్వర్గలోకంబునకు గొనిపోబడుదురు. పాపము జేసినవారు యమభటులచే కాలిత్రోవను నీడ్చుకొనిపోబడుదురు. మార్గంబులో నుండు చెట్లయాకులన్నియు కత్తులరీతిగా నుండును. మార్గమందిసుక వేడిమిబియుండును. శ్రవణులను సన్నిధ్దరిని పూజించియున్న యెడ బవాహపదయయుంచి వారివారి పాపంబులను బయలుజేయక పుణ్యంబులను మాత్రము యమునికెరుక జేయుదురు. వారిని పూజించు నెడల సకల క్రమలను పొందవలసియుండును. వారిని పూజించి పంచ్రెండు కలశంబులతో దివ్యాన్నంబును వండి బ్రాహ్మణులకు నొసగవలయును. ఆప్రకారము నొనరించిరేని సకల సుఖంబులను, యమలోకమందు వారికిచ్చెదరు. ఇది యొకటి గాక వారి పుట్టుక మొదలగునవి దత్తావధానులై, వినువారికి సకలసుఖంబులు గలుగును.

(౮) అధ్యాయము.

—— ✲ పవమానక్రమము. ✲ ——

శ్రీమన్నారాయణుండు గరుత్మంతునకు జెప్పినట్లు సూతుండు నైమిశారణ్యవాసులకిట్లనియె ప్రాణులు జేయుదురితసుకృతంబులను శ్రవణులమూలంబున చిత్రగుప్తుడు వినును. ఆవిషయంబులన్నియు లెక్కకెక్కించి యుంచును. అనంతరము ధర్మరాజు వాటిన్నిటిని చక్కగా విచారించి వారివారికి తగిన శిక్ష జేయును. ఎవ్వడు గాని నోటితో జేసిన పాపమును నోటితోను కాలితో జేసినదానిని కాలితోను యనుభవించును. వేత్తలను గౌరవించి వేదములభ్యసించినవాడు యెచ్చోటనైనను వాక్శుద్ధియును, వాగ్జాలంబును గలిగియుండును. గోపవారినియు దాసీజనము చేయువానినోలను వాక్కారుష్యంబు మొదలగు

దురితములొనరించు వానినోటనుపురుగులుపడును, పుణ్యోదకంబులయందు స్నానముజేయుట, పండితులకునమస్కరించుట లోనగుమంచిపనులుజేయు వారుదివ్యదేహధారులై యుందురు - పాపముజేసినస్త్రీలనుగూడుటయులో కులమనస్సులను సంకటపరచుటయు లోనగుదుర్వర్తనల యందుండువారు కుష్ఠురోగులై జన్మింతురు - నిరంతరబ్రహ్మానందసంధాయులై, లోకోపకారులై యితరులకు మేలుగోరువారై యుండుజనులు సంతతానందాత్ములగుదురు, సదాసర్వాపకారియగుమానవుడు తీరనిదుఃఖసముద్రములో నీదుచుండును, పరేతరాట్పుర వర్ణనమును దానిమార్గమందుగల సుఖసంకటములనువివరించిచెప్పితిని, మఱియునింకకొన్నివిశేషములుజెప్పెద సావధానుండవై వినుము, ప్రేతనుగురించి బ్రాహ్మణసమారాధనలోనగు నన్నాదిదానములుజేయవలయును. అట్లుజేసిననాజీవుడు శమనపురికేగుదారియందు పీడజెందక సులభముగనేగును- త్రోవలయందువెలుతురు నిచ్చుటకై ప్రతిజీవునికిని యొకదీపదానముజేయవలయును - వృషోత్సర్జనమునుదీపదానమును కార్తికమాస శుక్లపక్షచతుర్దశియందు జేసినజీవుడు సర్వోత్కృష్టమగు లోకమునుజేరి యందుసౌఖ్యమనుభవించును - పదునొకండవదినమందు వేయుపిండంబువలనసర్వాంగసౌష్ఠవంబును, రోమోత్పత్తియుయగును- జలకుంభదానమువలనయమభటులు తృప్తిపొందినవారచేతజిక్కిన జీవునికిఏహానియుంగలుగనివ్వక సంతసంబొనరింతురు - జీవుడుసద్గతిజెందునిమిత్తము విహంగారూఢుడగుటకు శయ్యాదానము జేయవలయును, పండ్రెండవదినమందు ఆకటిదప్పులతోద్వారదేశమందు గాచియుండునుగాన సకలదానములువాడు చేయవలయును, మఱియుగరుడుండు వాసుదేవునకిట్లనియె, ఓదేవా! పదదానములేవేమి? అవిజేయవలసినక్రమమెద్ది? దానివలనఫలమేమి? ఈసందియంబులంబోర్పవేయుమనభగవంతుండిట్లని చెప్పదొడంగె. గొడుగు, కాళ్ళకుజోడు, చేతికఱ్ఱ, కట్టువస్త్రములు, ప్రేలిఉంగరములు, త్రాగునీళ్లు, కూర్చుండుపీట, భోజనమునకుఅన్నమును, పూజచేయుటకుతగినవస్తువులు, జంధ్యములు, రాగిపాత్ర, బియ్యము మొదలగువానిని యోగ్యుడగుబ్రాహ్మణునకు దానంబుజేయవలయును, వీనివలనగలుగుఫలములను కొంతవరకువిశదపరచెదను వినుము, గొడుగుదానముజేయుటకు ఫలముశమనపురికేగునపుడు మార్గమందు యెండవలనిబాధజెందనీక చల్లనిమార్గమునగొనిపోవురు - పాదరక్షలుదానమిచ్చుటచేత ముందుజెప్పబడిన వేడిమినుకయందుగొనిపోక అశ్వముమీనెక్కించిపిలుచుకొనిపోవుదురు, వస్త్రదానంబుజేసినమార్గమందు చలివల

బాధ జెందనీక యమదూతలు సుఖంబుగ దీసికొనిపోవుదురు, అన్నదానము వలనఫలము, ఆకలివలనిబాధ జెందవ్వాడు, నీరుపోసినట్టి కుంభదానముచేత దప్పివలన శ్రమజెందనివ్వాడు. అందుగొన్నదానములిచ్చుటచే శమనభటులు తృప్తిజెంది యాజీవుని మార్గాయాసము పొందనీక పిలుచుకొనిపోవుదురు అంతిరము గరుడుండు నా దేవుని జూచి స్వామీ నరకము లెన్నివిధములు? వానిపాపములు ఏలా భవించును? ఈవిషయంబులను నాకనుగ్రహించవలయునని నవానికి వైకుంఠవాసుండిట్లనెను నరకములలో భేదములు ఎనుబదినాలుగులక్షలు గలవు. వానియందు ఇరువదియొకటి ముఖ్యములు. అవి యెవ్వనగా తామిస్రంబును, కృత్తియాకులయడవియును, పందిముఖమును, అంధకూపంబును, క్రిమిభోజనంబును, సందంశంబును, తప్తోర్మియును, వజ్రకంటకశాల్మలియును, పూయోదయును, ప్రాణరోధమును, తమిస్రంబును, అంధతామిస్రంబును, రౌరవంబును, మహారౌరవంబును, కుంభీపాకంబును, రేతఃపానంబును, అవీచిరయంబును, విశసనంబును, లాలాభక్షంబును, సారమేయాదనంబు ననునవి - ఉదకుంభదానము జేసినవారి ప్రేతము తృప్తిగా యమదూతల గొనిపోయి సంతుష్టులగుదురు. దానివలన జీవునకు మి సంతోషము గలదన్నారు. మాసమాసము పెట్టిన పిండములను జీవుడు భక్షించి సంతుష్టుడగును. జీవుండు పిండములవలన గలిగిన శరీరంబుతో సంవత్సరమునకు యమపురికేగునని చెప్పి యుంటివిగదా? ఆపిండశరీరుండగు జీవుడు ఆశరీరంబుచేతను సూక్ష్మశరీరంబును నైశమీకృతమంచె కొద్దికాలము నివసించియుండును - తదనంతరము యాతనాశరీరమగు కర్మశరీరంబును బొంది యమమందిరమున కేగునని చెప్పి వెండి యునిట్లనియె.

(౯) అధ్యాయము.

యమలోకములో జీవుడుచేరుట.

అంగుష్ఠమాత్రశరీరుండగు జీవుండు యాతనాశరీరము విడిచి యమపురికేగుమార్గమున చిత్రగుప్తునిపట్టణము చేరును. అపట్టణము ఇరువదినాలుగు యోజనముల విస్తీర్ణముగలదిగాయున్నది, అందు చిత్రగుప్తుని దర్శించి యాపట్టణమువిడిచి యమపురముజేరును. పుణ్యాత్ములకు అయమపట్టణము మిగులసౌందర్యంబుగా గనబడును. పాపకర్ములకు మిగులభయంకరముగా గనబడును - యమభటులుసంతోషము నొందుటకై, ఉప్పు, దూది, గద, తిలలు మొదలగు దానంబుజేయవలయును. వారుసంతుష్టులైరేని జీవుడు శమనపురప్రవేశించినతోడనే వారి రాకయమధర్మరాజునకు తెలియజేయుదురు - అట్లు దెలుపుటవలన యాజీవుని

పాపపుణ్యంబులు లెక్కగాను తీర్పుగాబడి త్వరలో విముక్తి యగును, ధర్మధ్వజుఁ
డను నొకఁడు నిరంతరము యమునినగరముఁ బాయక యుండును. యవలు, పెస
లు, నువ్వులు, అనుములు, ఉలవలు, శనగలు, కందులు, గోధుమలు, వడ్లు అనునవి
నవధాన్యంబులను సపాత్రంబులుగా ధర్మము జేసిన నా ధర్మధ్వజుఁడు తృప్తుఁడై
ఆ జీవునిగురించి యమునివద్ద మిగుల సహాయంబుగ మాటలాడును మిగుల దూ
ష్యుఁడని జెప్పును- యముఁడు పాపకర్మునకు మిగుల భయంకరాకృతితో నున్నట్లు దో
చును- అట్టి జీవుఁడు ఆ యమునిదర్శనమైనతోడనె మిగుల భీతి జెంది గడగడ వణకుచు
కేకలు వేయును- పుణ్యాత్మునకు మిగుల సంతోషకరమగు రూపంబుతో గనబడును.
అట్టి పుణ్యంబు జేసిన జీవుఁడు ఆ యమదర్శనమైనతోడనే మిగుల సంతోషంబును
జెందును- యముఁడు పాపము జేసిన వానికి భయంకరాకృతితోడను పుణ్యాత్ము
నకు దివ్యమంగళవిగ్రహంబుగాను అగుపడును- పుణ్యము నరించిన ప్రాణము
నుమున్న వానిని దర్శించవలయును- అప్పుడు ఉండి గగనమార్గంబుగా బ్రహ్మ
లోకంబునకు బోవలయును- అట్టి పుణ్యాత్ముఁడు యమలోకంబు చేరగానే యి
ముఁడు ఆసనము డిగ్గి వానినెదుర్కొనును, అచ్చటి భటులుగూడ, పాశతోమ
ర, ముసల, ముద్గరాద్యనేకాయుధంబులు చేతులందుంచుకొని ఉరుగటలనాలు
తురు- అట్లుగాక పాపిగానుండెనేని యా జీవునియముఁడు చీరికి గొనడు- కాల
భటులు నాచి తవధ జేయుదురు ఆ జీవునికి పిపాసకిఁడ, శాతెసుంభ, పథదానా
ద్యనేకదానంబులు జేయబడని యెడల శమనభటులు ఆ జీవుని వివిధదండనల జే
యుదురు ధర్మసెదుటకీడ్చుకొనిపోవుదురు- అంత ధర్మరాజు వానిఁజూచి వాఁ
డు మున్నొనర్చిన పాపపుణ్యంబులు విచారించి వానికి తగిన జన్మంబును నిర్ణయిం
చును అధిక పుణ్యము నరించిన వానిని యమదూతలు అడుగులకు మడుగులొత్తు
చు యమునియెదుటకి పిలుచుకొనిపోదురు- వానిఁజూచి యముఁడు సంతసిం
చి దేవత్వమిచ్చును- పాపపుణ్యంబులు సమంబులుగానుండెనేని తిరుగ మాన
వజన్మమెత్తునట్లొనర్చును. పుణ్యకార్యంబులగు దానాది సత్కార్యంబులు జేసి
నవాఁడు కొన్నిటిని స్థలసే అల్పజన్మమెత్తినను తాను జేసిన సత్కార్యంబుల
ఫలంబును తప్పక యనుభవించును, గతాయుర్దాయుడైనవాని భూమియందు పా
తిపెట్టిన ఆ శరీరంబు మన్నుతో గలసిపోవును- తునియలు జేసి పారవైచిన కు
క్కలు మొదలగునవి తినును. అందు చెదలు గరూపంబుగా నేర్పడును, కాల్చిన
యెడల భస్మమై కడపట మన్నేయగును- దేహంబు యీరీతిగా ప్రయోజనంబు
లేనివస్తువుగా నుండియు, మానవజన్మంబు లభించుట మిగుల కష్టము- అందు పురు
షజన్మమును, దానిలో బ్రాహ్మణజన్మంబును మిగుల దుర్లభము నిమున్నే వ

కాంక్షింపఁబడియె, కావున నట్టి బ్రాహ్మణజన్మ మెత్తి, సుశీలుఁడై యుండి మోక్షంబునకు దోవ వెదకఁడేని, అట్టివాఁడు అనేక తపంబులు జేసి సంపాదించిన యమృతఘటంబును నేలఁబడవైచినవాఁడగును, అని యిట్లు గరుడునికి శ్రీమన్నారాయణుండు జెప్పె.

(౧౦) అధ్యాయము.

ప్రేతజన్మవిషయము ప్రేతజన్మమువలన కలుగుబాధలు ప్రేతజన్మనివృత్తియును.

మఱియు గరుడుండు శ్రీమన్నారాయణుని జూచి యిట్లనియె, దేవా! ప్రేతజన్మంబు యెల్లవారికిని సహజంబుగాఁ గలుగునా? లేక కొందఱికి గలుగదా? ప్రేతజన్మంబు నివారణమగుటకు యేదియేని మార్గంబు గలదా? ప్రేతరూపుఁడగు జీవుఁడు భూలోకంబున స్వేచ్ఛావిహారుఁడగునా లేక యమునిచట్టదిట్టములకు లోఁబడియుండునా? ఇవి మొదలుగాఁ గలవిషయంబులను తేటపడఁ జెప్పవలయునని గరుడుండడుగ నాతనికి వాసుదేవుం డిట్లనియె, పరదారాపహరణమును? పరద్రవ్యాపహరణంబును జేయువాఁడు పిండశరీరుఁడు గాక వాయుశరీరుఁడగుచు- యమునిచట్టంబులకు లోనుగాఁడు- క్షుత్పిపాసలచేత మిగుల శ్రమ జెందును- ఎఱుకలేక సకలప్రదేశంబులఁ బొందును సంచరించుచుండును, ఒకయింటికాప్తుఁడగు పురుషుఁడు మరణంబునొంది, వానికళేబరంబును శ్మశానంబునకు గొనిపోవుటకు మున్నే వానిభార్యాబిడ్డలు శోకించుచుండు కాలంబున వానియింటియందుండు ద్రవ్యము నపహరించిన మానవుఁడును, అట్టితలంపుగలవాఁడును వీరలు రౌరవాదినరకంబుల ననుభవింతురు- ఒకమానవుఁడు చనిపోగా నేవానిద్రవ్యంబును భార్యాబిడ్డలకు జెందనీక మోసంబు సేయువాఁడు సమస్తపాపంబులను బొందును, ఇట్టిక్రూరకర్మంబులు జేయువాఁడు వాయుప్రేతరూపమై తనబంధువులను భార్యాబిడ్డలు సహోదరులు మొదలగువారి నిన్ని వేధించును. పితృదేవతారాధనకాలంబున అరిగట్టి వాకిలిలోనికి జొరనియ్యక వెళ్లఁగఱుమును- పితృహవిస్సులను వారికి జెందనీయఁడు, తాను యితరులను అన్యాయపరచి తెచ్చిన ద్రవ్యంబును తనకుటుంబపువారిని యనుభవింపనీక నష్టపరచును, ఆవంశమందు పిల్లలు పుట్టకుండ జేయును- వంశనిర్మూలంబు జేయును- చలిజ్వరము పెట్టుజ్వరంబు మొదలగువ్యాధులను గలుగ జేసి వానిసంతతివారికి సకలబాధలను గలుగ జేయును త్రాగుటకు నీరు దొరకక, వానిబిడ్డలు మొదలుగాఁ గలవానినోటిజొల్లును పానము జేయును. తదనంతరంబు గరుడుండు స్వామీ! ప్రేతజన్మమెత్తినవాఁడు నింక యేయే కార్యంబు లొనర్చును- ఒకవంశంబున

నొకడు ప్రేతరూపుడై యున్నది యెట్లు తెలియనగును. అనిన నాతనికి మాధవుండిట్లనియె- ప్రేతరూపుఁడగుజీవుఁడు తనసంతతివారి నెమిగుల బాధించుచుండును. అట్టిబాధలను పొందకుండుటకై- దానము ధర్మము జేయవలయును. శ్రీమన్నారాయణస్మరణ జేయవలయును- సేతువు గంగాదిపుణ్యతీర్థాభిగమనమును జేయవలయును- పితృదేవతులకు చక్కగ సంతర్పణము చేయవలయును- ఇదిగాక. కులాచారధర్మములను విడుచువారికిని, పరనింద, పరధనాపహరణము జేయువారికిని, మద్యపానము మాంసాహారము మొదలగు నిషిద్ధవస్తువులను దినువారికిని- పెద్దలను నిందించువారికిని, అనృతమాడువారికిని అట్టి ప్రేతజన్మని చే మిగుల బాధలు గలుగును- మఱియు ప్రేతజన్మమెత్తినవాని వలన వాని సంతతివారికి నింక ననేక బాధలు గలుగును- అవి యెట్లన గా పాపకృత్యములను జేయుచుందురు- వారికి పురుషసంతతి నాశనమగును- మొగబిడ్డలు పుట్టిపుట్టి చత్తురు- ఆడబిడ్డలు విశేషముగా గలుగుదురు- చుట్టాలందరు విరోధులై నిరంతరం ద్వేషము గలవారగుదురు. పశువులు, పాడి, పంట మొదలగునవి క్షీణించును- అష్టకష్టములు వారినే బాధించును- మిత్రులు శత్రులగుదురు- వ్రతాచరణము జేయరు. శ్రీమన్నారాయణుని కలయందైనను ధ్యానింపరు- జపతపములు నాచరింపరు హీనజాతివారితో సాంగత్యము జేయుదురు- భూదేవులను- దేవతలను నిందింపుదురు- మాతాపితలను లక్ష్యపెట్టక వారికెల్లప్పుడు దుఃఖమును గలుగ జేయుచుందురు- గోబ్రాహ్మణాదిహత్యలు జేయుదురు- హీనజాతిబాంధవ్యము జేయుదురు- హీనజాతివారికి పుత్రిక నిత్తురు- హీనకృత్యములు జేయుదురు- ఎల్లప్పుడు నధర్మములయందే ప్రవేశింతురు- తీరని దారిద్ర్యము ననుభవింతురు- వారికి అగ్నిభయము- రాజభీతి- చోరభయము మొదలగు భయములు మెండుగ గలిగి యుండును- శూలనొప్పి మొదలగు మహారోగములు వారిని విడ తెగక బాధించుచుండును- వేదములయందును పురాణములయందును- ఇతిహాసములయందును నమ్మకముండదు. వారిముఖములందు ప్రేతకళ యుండును. పితృకార్యములు జేయుటయందు మనసుండదు. తండ్రికి బిడ్డలకును ద్వేషము గలిగియుందురు- భార్యాభర్తలకు అనుకూలముండదు- ప్రేతము యే సంతతియందుండునో ఆసంతతివారికి తీరని వ్యాకులముండును- ఆ ప్రేతము అప్పుడప్పుడు వారికి కలలో వికారాకృతితో కనబడును. క్షుత్పిపాసలు నన్ను మిగుల శ్రమపెట్టుచున్నవి వాటిని తీర్చువారెవ్వరును లేరే యని మొఱపెట్టును.

౧౧-వ యధ్యాయము.

ప్రే త జ న్మ వి ష య ము.

సూతుండు మహర్షులగు శౌనకాదులం జూచి, ఋషులారా! ఖగేశ్వరుండు వాసుదేవుని జూచి స్వామీ! ప్రేతజన్మవిముక్తిం బెలాగున గలుగును? ఆజన్మము చేనొక జీవుఁ డెంతకాలము క్రేశపడవలయును? సవిస్తరముగా వినుటకు నాకు మిగుల ఆశ గలదు కరుణించి చెప్పవలయుననగా నతనికి వైకుంఠధాముం డిట్లనియె. ప్రేతజన్మము గలవాడు తనవారలకు రెండువిధములుగ దోచునని మున్నె వాక్రువ్వంబడియె. అవియనగా, కలయందగుపడడముగాగాని, లేక, అనేకవిధములగు పీడలను కలుగజేయడముగాగాని యుండును. ఇందేవిధమైన బాధ గలిగినను పెద్దలగు తెలిసినవారికి తెరుక జేయవలయును. ఎరిగించి వారు చెప్పిన ప్రకారము, నడుచుటయే గాక, ధర్మచింత గలిగియుండి, అనేక వనతటాక కూపప్రతిష్ఠలు చేయవలయును. అశ్వత్థ, బిల్వాది వృక్షములును. అనేక పూలచెట్లును పెట్టియా బిల్వము చేతను పుష్పములచేతను శ్రీహరిని పూజింపవలయును. బ్రాహ్మణులకు భూదాన గోదానాద్యనేక దానములు జేయవలయును. గోవులకు జలము పచ్చిక మొదలగు జీవాధారము లేర్పరపవలయును. భాగవతోత్తములగు పురుషులను కనిపెనిన మిగుల భక్తిశ్రద్ధలు గలిగి వారిని సేవించవలయును. భాగీరథి మొదలగు పుణ్యతీర్థములయందు స్నానము చేసి దానధర్మములు జేయవలయును. ఎప్పుడు విశేష సంకటములు గలుగుచున్నవో అవన్నియు నీ హేతువువల్లననితలంచి పైజెప్పిన కార్యములనన్నిటిని చేయవలయును. ఒకవేళ తన యింటియందు ప్రేతరూపుని మహిమచే నీకార్యములయందు బుద్ధిచారకపోయినను పట్టుబట్టి చేసిన మేలు గలుగును, అట్లు జేయుటచేయా ప్రేతజన్ముడు భూలోకమును విడిచి యమలోకమునకు బోవును. అందా ప్రేతరూపమును వదలి క్షేమపడును. అనంతరము ఆసంతతివారికి పురుషసంతానము గలుగును. స్వామీ! ప్రేతజన్మమెత్తిన మానవుఁడు స్వప్నమందు కనబడక - ఇంటియందు దుర్ఘటములగు సంకటములు మాత్రము గలిగియున్నయెడల పెద్దలతో జెప్పినవారు ప్రేతరూపకారణమని చెప్పినయెడల యేమి జేయనగును. అనిన గరుత్మంతునకు వాసుదేవుఁ డిట్లనియె. తెలిసినవారు జెప్పినవిషయములు నిజమనినమ్మి వారాజ్ఞ జేయు ప్రకారము జేయవలయును. దానధర్మములు జేయవలయును. శ్రీహరిసంస్మరణంబు జేయవలయును. పాపమును తొలిగించుకొనకయే సత్కార్యములొనరించుట కెల్నించినయెడల అవి నిర్విఘ్నముగ నెరవేరవు గనుక, మున్ముందుగ నేపాపము తొలగించుకొనవలయును. పర్వసమయములందు పుణ్యస్థలములలో పితృప్రీతిగా దానధర్మ

ములు పిండప్రదానములు మొదలైనవి జేయవలయును. అట్లు జేసినవాడు ప్రేతశక్తిపై శాచికగణముల వలని భయమును పొందవలసినది లేదు. మానవునకు మాతాపితరులు గురుజనులును వీరలు ముఖ్యములగు దైవములు. కాయకారణభూతులగుటచేత తల్లి తండ్రియును విద్యాభ్యాసలౌకికవ్యవహారములు తెలుపుటచే గురువును దైవతములగుదురు. ఎప్పుడుగాని ముందు వారిని ముగ్గురిని పూజించి అనంతరము ఏ కార్యముగాని జేయవలయును. మాతాపితరుల యాజ్ఞను జనవ దాటరాదు. తల్లికి మించిన దైవమును గాయత్రికి మించిన మంత్రమును లేదన్నట్లు. తల్లిదండ్రుల సత్కరించినవానికి సమస్త తీర్థయాత్రలు జేసిన ఫలమును, సకలవ్రతములు నాచరించిన ఫలమును గలుగును. వేయేల, వారినతిక్రమించినట్టివాడు మెన్ని సత్కర్మములు జేసియును సకలదుష్కృత్యములను జేసినవాడే యగును. వారు గతించిన వెనుక వారికి యుచితక్రియలు జేయవలయును. వారి పేర దానములు జేసిన మహదైశ్వర్యయుతుండగును. పున్నామనరకమునందుండి తొలగించువాడు గనుక పుత్రుడను పేరు వచ్చెను. మాతాపితరుల యాజ్ఞ మీరినవాడు పంచమునకంటె యధముడగును. మఱియు రౌరవనరకప్రాప్తుడగును. బావియందు గాని తటాకమందు గాని యేటియందు గాని పడి చచ్చినవానికిని కత్తిచే జంపబడినవానికిని. తనజీవమును తాను తీసికొన్న వానికిని, సంవత్సరాంతములోపల కర్మాంతరము జేయరాదు. అట్లొనరించిన ప్రయోజనము గలుగదు. కర్తయునంత పర్యంతమును పెండ్లి జేసికొనగూడదు. తీర్థక్షేత్రములు సేవించగూడదు. బహువగు దానములు జేయరాదు. ఆసంవత్సరాంతంబునను త్తరక్రియలొనరించి అనంతరము సత్కార్యములు జేయవలయును.

౧౨-యధ్యాయము.
ప్రేతజన్మమెత్తుటకు కారణము.

వైకుంఠవాసుండు ఖగేశ్వరునకు జెప్పినట్లు సూతుండు శౌనకాదిఋషులతో నిట్లనియె. జీవి ప్రేతరూపమెత్తుటకు కారణమగు పాపమెద్ది? ఆప్రేతములకు నిరంతరమాహారమెద్ది? వాసస్థానమెద్ది? ఇవి విశదముగా నెరుగజేయవలయునని గరుత్మంతుండడుగగ నా భగవంతుడిట్లనియె. మానవజన్మమందు దుర్ఘటనులగు పాపములొనర్చినవాడు ప్రేతత్వము నొందును. చెరువులు, బావులు, కాలువలు, వనములు, మఠములు, దేవాలయములును, ఇంకననేక విధోపయోగములగు విషయములను నాశము జేయువాడు మహాపాపి గావున వానికి

ప్రేతజన్మములభించును. ఈపైజెప్పినసత్కార్యములు జేసినవాఁడే వాటినినాశము జేయునేరివాఁడుగూడ ప్రేతజన్మమెత్తును, పరులభూములనుఅపహరించినవాఁడు ప్రేతత్వమొందును. ఊరియొక్కగాని, నివేశనముయొక్కగాని, తోటయొక్కగాని, తోపుయొక్కగాని, దేవబ్రాహ్మణక్షేత్రముల యొక్కగాని హద్దులనుచెరచి తనభూమిలోచేర్చుకొన్నవాడు ప్రేతత్వమొందును. మఱియు నీళ్లలోబడిచచ్చువాఁడును, పాముకాటుచేజచ్చువాఁడును, కుక్క, నక్క, మూషికము వీనిచేమరణమొందువాఁడును, పిడుగుచేజచ్చినవాఁడును, అగ్నిదగ్ధమైనవాఁడును, పశువులచేపొడిచిచంపఁబడినవాఁడును, ప్రాణత్యాగము జేసికొన్నవాఁడును, విషముదినిమృతుడైనవాఁడును, కర్మముజేయుటకుకర్త లేకచచ్చినవాఁడును, దేశాంతరగతుడై గతించినవాఁడును, కుష్ఠు, క్షయము మొదలగువ్యాధిబాధలచేగతించినవాఁడును, చోరులచేమృతినొందినవాఁడును. గొడ్డువయిక మృతిబొందినవాఁడును, మాతాపితరులకు దినములుబెట్టక వదలినవాఁడును, ప్రేతరూపమెత్తును. ఇదియునుగాక, కర్త లేకయుండి భూసురుఁడుమరణించెనేనివానికియుత్తరక్రియలు, బ్రాహ్మణుడే కారుణ్యముతో చేయవలయును మఱియుకర్త లేనిశూద్రుఁడుచనిపోయినవానికర్మము శూద్రుడే కారుణ్యముతో జేయవలయును. గతించినభూతసంస్కారార్థమైకట్టెలు, పిడకలు, బియ్యము, ఇంకనితరములయినవస్తువులు, రుద్రభూమికిశూద్రుఁడుతీసికొనిపోయినట్లైన, పంచత్వమొందినయాబ్రాహ్మణుండును. వస్తువులంగొనిపోయినశూద్రుడును వీరిద్దఱును ప్రేతత్వమువహింతురు. అదేప్రకారముశూద్రునికిబ్రాహ్మణుడుజేసినవారిరువురు ప్రేతజన్మమొందుదురు, కొండమీఁదనుండిపడిమడిసినవాఁడును గోడక్రిందఁబడిచచ్చినవాఁడును. మంచముమీఁదజీవమువిడుచువాఁడును. శ్రీహరిధ్యానము జేయకగతించినవాఁడును. జైటచేసినవారిని. పంచములనుస్పృశించిస్నానము జేయుటకుముందేజీవమునువిడిచినవాఁడును ఇట్టికిదూరముగానుండుకాలమునమృతిబొందిన యామడియును. మాతా, పత్నీ, కొమార్తె, మొదలగువారునీచదోషములు జేసిరనినితరులుజెప్పినమాత్రమునమ్మి వారిని బహిష్కారము జేయువాఁడును, మనుధర్మశాస్త్రప్రకారముదండనజేయనివాఁడును, స్నేహితునికిద్రోహము జేయువాఁడును. హత్యజేయువాఁడును. మద్యముత్రాగువాఁడును గురుద్రోహియగువాను. దొంగలంచువాఁడును. ప్రేతరూపమెత్తుదురు. అట్టిప్రేతలు చెట్లయందుగాని లేకవనములందు తోపులందుగాని. ఇసుకబైళ్లయందుగానితిరుగుచునిరంతరముగోడుగుడుచుచుందురు.

౧౩- యధ్యాయము.

దుర్మరణ విషయము.

సూతుఁడు శౌనకాదులకిట్లనియె. ఖగకులాధ్యక్షుఁడగు గరుత్మంతుఁడు దామోదరునిఁ జూచి దేవా! బ్రాహ్మణులు- రాజులు- కోమట్లు- శూద్రులును గాక వేరొకజాతియగు మ్లేచ్ఛులనెవరు, వారును- ధర్మాధర్మవివేచన మెఱిగి చక్కఁగా నటించువారును, బాలురు- కౌమారులు- వృద్ధులును- పండితులును- పామరులును- శాస్త్రవేత్తలు బుద్ధిసత్త్వములుగలవాఁరును, మఱియు పైన జెప్పిననాలుగు జాతులలోవారైనను నకాలమరణమొందుటకు హేతువేమియని యడుగ వాసుదేవుండిట్లనియె- యమధర్మరాజెవనియాయువృత్తిలో పరిపక్వముగునోయని తీసికొనిపోవుటకు కాచికొనియుండును- ఎవఁడు పాపకృత్యములు జేయునావని యాయువును కాచుకొనియుండును. నానావిధములగు దుష్కర్మములు జేయుటచేత యాదోషములచే నాయాయువు క్షీణమగును- అందగొన్నింటిని యీ క్రిందవకాణించెదవినుము- సూతకపు గృహముఁద భోజనము సేయుట- పరస్త్రీలను కలియుట- గురుభార్యతోరమించుట- నీచవృత్తియులోనగునవి. మఱియు ముక్తిదాయకములగు కార్యములు జేయనివాఁడును, గురుపూజ జేయనివాఁడును, శుచిత్వము లేనివాఁడును, భగవద్భక్తి లేనివాఁడును, పరులద్రవ్యము నపహరించువాఁడును, అనృతమాడువాఁడును, సకలజంతువులు తనవలెనని తెలియనివాఁడును, శాస్త్రప్రతికూలముగా వర్తించువాఁడును, తనకులాచారధర్మములనువదలి స్వేచ్ఛగానడచువాఁడును, అకాలమృత్యువుచే జచ్చి యమపురియందు వివిధనరకములనుభవించుచుందురు. దివ్యతీర్థములందు ద్రుంకి జపము- తపము- హోమము- దేవతార్చనాదిక్రియలొనర్పక- అతిథిపూజజేయక- వేదశాస్త్రపురాణములు జదువక- గడపిన కాలము నిరర్థకమని యెఱుగనది. శూద్రజాతియందుపుట్టినవాఁడు భూదేవులనే అనగా బ్రాహ్మణులనే దేవతలుగా నెంచవలయును. అట్లుతలచి అతిగౌరవముతో వారు నియోగించు కార్యములు విసుగులేక నెరవేర్చుచు అణిగివర్తించినయెడల ముక్తినొందును. అట్టివాఁడైనను యెట్టిశూద్రుఁడైనను వేరొకవ్రతమాచరింపఁబనిలేదు. ద్విజజాతులకర్మలను యాశూద్రుఁడు జేయునేని ఘోరనరకపాత్రుఁడగును. ఆధారరహితమును చీము నెత్తురు మాంసము వీనిలో గూడుకొన్నదియైనగు దేహము నిత్యమని నెంచి మదోన్మత్తులై మరచితిరుగునేని రౌరవనరకప్రాప్తుఁడగును. మఱియు. శరీరము నిద్రాహారములచే వృద్ధియగునదియును, ఆనిద్రాదులు నిత్యముగా వలసినవగాను అజితగ్నానిస్వ్యాధిపుట్టుస్థానముగానుయున్నది. గనుకనట్టిశరీ

రము శాశ్వతము గాదనియు, పూర్వకృతకర్మమువలన గలుగుననియు నెంచి జన్మ మెత్తకుండుటకు వలసిన యుచితకర్మములు నాచరింపవలయును. కర్మవశమున గలిగిన శరీరము నెవ్వరిదని చెప్పవలెను. దేహాంతర్గతుండైయుండు జీవునిదని చెప్పవచ్చునా? ఏమానవుడైనకూడను గుడ్డ యిచ్చి సంతుష్టిని జేయుచున్నాడో వానిదని చెప్పవచ్చునా? బీజము నాటిన తండ్రిదననగునా? నవమాసములు మోసి ప్రసవవేదన నొందిన కన్నతల్లిదనవచ్చునా? లేక యీపలితద్రువులకు హేతుభూతులగు మాతాపితామహులదనవచ్చునా? అదియునుంగాక భస్మధూళిరూపముగా జేయు నగ్నిదేవునిదనవచ్చునా? అటుగాక జీవుండు గతించిన వెనుక శరీరమును కుక్కలు, నక్కలు, పీకుకొని తిను నవాటిదనవచ్చునా? ఇన్నింటిలో దేనిదిన్నిగాదని దృఢముగా దెలిసియుండియు, క్రిమికీటకములు వశమై కడుంట తద్రూపమైయున్న యీశరీరమునందాశయుంచి, దేవతలయందు, పరమభాగవతులయందు, గురువులయందు ప్రాజ్ఞులైన మానవుండీలోకమునందు మనుష్యరూపమెత్తియు నిరర్థకమని యెఱుగునది. తలంచెడి తలపులయందును, చెప్పెడు మాటలయందును, శరీరకృతములగు కర్మములయందును, చేసెడు కార్యములయందును పాపము బుట్టుచున్నది. పైజెప్పిన మనోవాక్కాయకర్మములు సుకర్మములుగా నుండెనేని ముముక్షుడగును. అట్లుగాక దుష్కర్మములుగా నుండెనేని ఘోరనరకప్రాప్తుడగును. అట్లు మిగుల పాపము చేయువాడు మిగుల నీచజన్మముగు క్రిమికీటకజన్మ మెత్తును. పాపములు మితకృత్యములయ్యెనేని యాజన్మము నేతిరిగి పొందును. తల్లిగర్భమునందుండు కాలములో తనవారేకాక అచ్చటనుండు మలమూత్రములదుర్గంధముచే మిగుల శ్రమబడును. చావుతీపులుగూడ పుట్టుకసమయమందలి తీపులతో సరిపోలవు. అదిచక్కగా నాలోచించి సద్వర్తనుడై యుండవలయును. తల్లిగర్భకోశము లోనుండి వెలుపలవచ్చినది మొదలు బాల్య, యౌవన, కౌమార, వార్ధక్యావస్థలలో నాయా యవస్థలయందు వానివాని నైజగుణముల బొందుచు మోక్షోపాయము వెదకుటకు మఱచిపోవును. పైతరగతిలో చేరిన జీవులే మెండుగా నుండియున్నారు. పూర్వకృతమువలన మంచిచెడుగులు తెలుసుకొనువాడు మాత్రము ముక్తికర్హుడు. కర్మముచే జీవుడు పుట్టును పుట్టినతర్వాత ధర్మాధర్మవివేచనము కలుగక ముందే గతించు జీవుండు కడచిన జన్మమందు జేసిన విశేషపాపహేతువుతప్ప వేరుకాదు. తొలిజన్మమందు సరియైన ప్రవర్తనయందు నడచువాడై యుండి, పరోపకారాదిసత్క్రియాచర్తనుడై యున్న మనుజుడు యీజన్మమునందు తాను జీవించియుండు కాలమందు ఏ దుఃఖములను బొందక సుఖముగా నుండి కడపట శ్రీహరిని జేరును. మఱియు నేస్త్రీ గాని గర్భవతిగా నుండి

ఆఱునెలలలోపల గర్భవిచ్ఛిన్నమాయెనేని ప్రథమమాసమందైన గర్భవతిగా నుండిన స్త్రీ ఒకనాఁటిసూతకమాచరింపవలయును. రెండవమాసమైన రెండు దినములాచరింపవలయును. మూఁడవనెలయందు మూఁడుదినములు నాలగవ నెలయందు నాలుగుదినములు ఐదవనెలయందైదుదినములు ఆరవమాసమునం దాఱుదినములును ఆశౌచమాచరింపవలయును. తండ్రిమొదలగువారలు ఆచ రింపఁబనిలేదు గర్భవిచ్ఛిన్నముగాక క్రమప్రసవమునొందెనేని తల్లితండ్రులు జా తాశౌచమృతాశౌచములాచరింపవలయును. పరాశువర్గములలోపలయాశి శువుపృథివిఁబొందెనేనిమృతాశౌచమాచరించునదియుగాక, ఆబిడ్డపేరుచెప్పిపిల్లి వాండ్రకు అన్నపానాదిపరమాన్నములు పెట్టవలయును. ఐదుసంవత్సరముల లోగతించినను గూడ వానినిగురించి నలుగురుబాలకులకు పప్పుపరమాన్నములు పంచెలుమొదలయినవియివ్వవలయును. ఈప్రపంచమందు చావుపుట్టుకలు సహ జధర్మములుగానుండుటచేత వచ్చినవాఁడు తిరిగిపుట్టకుండునట్టుల ప్రయత్నము జేయవలయును. మోక్షమార్గము వెదుకకయు, దానాదిసత్కర్మములనాచరిం పకయు, వృథాగాకాలమును త్రోసినాశనమొందువాఁడు, నాలుగుజాతులలో నేజాతివాడైనను మరుజన్మమందునీచజన్మమెత్తుటయేగాక ఆహారాదులకుచా లశ్రమనొందును. అందువలనత్వరగామరణమొందును తిరిగిపుట్టుచుచచ్చుచు నుండును. మఱియులోకమునందుకొందరు మానవులు రాబోవుజన్మమునందు శ్రేష్ఠమయినజన్మమెత్తవలయుననియు మహాదైశ్వర్యవంతుఁడుగా నుండవల యుననియునుకోరుదురు ప్రభుత్వముచేయవలయుననియుఁగూడ కోరుదురు అందుకంటె జన్మరహితమగు మోక్షమునొందఁగోరుటమిగులశ్రేష్ఠము. కాబ ట్టి దానికై బడుశ్రమ మోక్షమునకై బడుటమేలు. పరిశుద్ధత్వమునొందఁగోరు వాఁడు తీర్థయాత్ర జేయవలయును. అబద్ధమాడకసత్యమాడువాఁడు సమస్త శాస్త్రవేత్తలకంటె యధికుఁడగును. ధనముగలవాఁడు దానము, ధర్మము జేయ వలయును. అట్లుచేయనియెడల పైజన్మమునందు మిగులరిక్తుఁడై అన్నవస్త్రములకు గూడయుగచాట్లుబడును. క్షుత్తుమొదలగుబాధలుసహింపజాలక మిగులపాప కృత్యములొనరించును. ఆపాపకారణముననే పునర్జన్మమునందు మిగులదరి ద్రుఁడగును. దానివలనదారిద్ర్యముతోఁబుట్టుచుచచ్చుచునుండును. కావునప్ర తిమానవుఁడును తనకుగలకొలది దానముజేయవలయును॥

౧౪ అధ్యాయము.

పుత్రోత్పత్తి విచారము.

సూతుండు నైమిశారణ్యవాసులతో నిట్లనియె. తదనంతరము సంకర్షణుండు పక్షిశ్రేష్ఠముం జూచి వైనతేయా! పూర్వము జెప్పిన విషయములనుగురించి మఱికొన్ని విశేషములు జెప్పెద దత్తావధానుండవై వినుము. పురాకృత పాప హేతువుచేత నేమానవుండును పంచత్వమునొందుచున్నాడు. గర్భమునందు గతించినజీవునికి శాస్త్రసమ్మతమయిన క్రియలు జేయనక్కరలేదు. ఐదేండ్లకనంతరము మృతిబొందెనేని పదునొండు పండ్రెండు దినములయందు జేయవలసిన ట్లు నియమింపఁబడియుండు కార్యములు జేయవలయును. వృషోత్సర్జనము జేయవలసినపనిలేదు. విశేషగోప్రదానములుగూడ జేయవలసిననియమములేదు ఉదకుంభదానము మాత్రము పిల్లలకైనను పెద్దలకైనను నియతిలేక అవశ్యము జేయవలయును. మూడుసంవత్సరములలోపల చచ్చినపిల్లను అవశ్యము భూమియందు పాతిపెట్టవలెను. మూడవసంవత్సరము పుట్టినతర్వాత గతించిన పిల్లలను ముఖ్యముగా దహనము జేయవలయును. ఆరుమాసములు పూర్తియగు వరకు శిశువని పిలువఁబడును. అనంతరము మూడేండ్లవరకు బాలుఁడని పిలువఁబడును, ఆవిమొదలు ఆరేండ్లవరకు కుమారుఁడని చెప్పవలయునని శాస్త్రములు జెప్పుచున్నవి. అట్లుమిన్నను పుట్టినతరువాత ఒకసంవత్సరము నాలుగునెలలవరకు శిశువనియు జన్మమెత్తుచు, అనంతరము రెండున్నరసంవత్సరములవరకు బాలకుడనియును పౌగండకుడని యు ఏండ్లవరకు కుమారుండనియును, ఆపైని తొమ్మిదేండ్లవరకు పౌగండకుడని పదియాఱేండ్లవరకు కైశోరుడనియును కొందరు వచింతురు. శూద్రులు, వివాహపర్యంతము పదహారేండ్లవరకునైనను ఉపనయనాదిక్రియలలో మేడులస్తులయినను జంధ్యమును వేసుకొనగూడదు. ఉపనయనాదిక్రియలు లేవు. బ్రాహ్మణులకును, రాజులకును, మూడవకులమువారికిని ఉపనయనాదు లుగలవు గనుక వారుమాత్రము యజ్ఞోపవీతధారులుగావచ్చును. ఐదుసంవత్సరములు పూర్తియైచనిపోయినవాఁడు ఉపనయనమైయున్నను గాకయున్న నుత్తరక్రియలు జేయనక్కరలేదు. పదిదినములు విశేషముగ మంత్రపూర్వకముగా పిండము మాత్రము వేసి పదకొండు, పండ్రెండునుమాత్రం ముందు జెపసములు పిండము మాత్రము వేసిపదకొండు, శుద్ధిప్రక్రియగా జేసినచాలును. ఎందుకనగా వానికి లోకమునుగురించి తెలియదు వానిమమత తెలియదు. మాతాపితరుల మోదలవాత్సల్యముగూడ దెలియదు వానికి కర్మబాహుళ్యముగూడ సన్నివిషయములయందుగూడ చిక్కుదుకనుక వానికి అనేకనక్కరలేదు. ఐదుసంవత్సరములు మొదలు పండ్రెండుసంవత్సరములలోపు నేని వానికివృషోత్సర్జనము మొదలగుక్రియలు యథావిధిగా నడపవలయును, సపిం

ఉము చేయుటగూడదుగాని, దానాదికృత్యములు జేయవచ్చును, కుంభకలశదానము, గొడుగుదానము, దీపదానములోనగునవి జేయవలయును, అట్లు జేయరేని, గతించినజీవుఁడుయడవియందు వృక్షజన్మమెత్తును, అట్లుపుట్టినప్రమానులోకలికిమాత్రముఉపయోగమగును. చచ్చినవాఁడుశ్రేష్ఠమగుజన్మమెత్తగోరితిమేని, జంధ్యముప్రాచీనవీతముజేసికొని ఏకోద్దిష్టముమొదలగుకర్మలనుపూర్తిగాజేయవలయును. అట్టివాఁడుమిగులసుపుత్రులనఁగనును. మనుష్యునకుతనఅంతస్సేకుమారుడగునని శాస్త్రములుచెప్పుచున్నవి. గనుకనేతండ్రిస్వర్గస్థుడాయెనేనికుమారుఁడును, కుమారుఁడుముందుచచ్చెనేని తండ్రియునుకర్మముజేయవలయును. సూర్యుఁడు, చంద్రుఁడు మొదలగుగ్రహము లొకటొకటియైయుండియు, నీళ్ళతోనిండియుండెడు అనేక కుండలయందెట్లుఅనేకరూపములతోగనుబడునో నదేరీతిగాతానేతనకుఅనేక పుత్రులుగాఁబుట్టుచున్నాఁడు, ఈహేతువువల్లనే లోకమునందుతరుచుగా పిల్లలుతండ్రిపోలికయు, బుద్ధియు, నడవడికయుగలిగియుందురు, ఐనప్పటికినికర్మేంద్రియములలోనేదైననొకయింద్రియము తండ్రికికొదవగానుండినను నదేరీతిగాకుమారునకుగలుగుటమాత్రముఅరుదు. మఱియుకొన్నిమందిబిడ్డలుతల్లి, మేనమామవగైరాలపోలికతోనున్నను, తండ్రిగుణములలో నేదైననొకదానిని గలిగియుందురు. అనినవినివైనతేయుండు మరలయిట్లుప్రశంసించె. లోకములోనొకనికిస్వంతభార్యయందు బుట్టినబిడ్డలనియు, నితరులయందు గలిగినవారనియు పదివిధములగుపుత్రులుగలరని శాస్త్రములుజెప్పుచున్నవే. అందుదాసియందొకనికిబుట్టినబిడ్డవానికి ఉత్తరక్రియలుజేయుటకర్హుఁడగునా? అట్లుదాసీకుమారుడుకర్మముజేసెనేనివానికిముక్తిగలుగునా? కొమార్తెమాత్రముబ్రతికియుండి, కుమారుఁడును, కూతురిబిడ్డయునుతనకంటెముందేగతించిన అట్టివానికర్మమునెవ్వరుజేయవలయును? అనినవినికేశవుఁడిట్లనియె, పాణిగ్రహణముజేసికొనినపెండ్లానికి పుట్టినబిడ్డనుకన్నులార జూచినవానికి ఆజన్మమందుపున్నామనకరములేదు. అగ్నిసాక్షిగపెండ్లిజేసికొనిన భార్యకుమొగబిడ్డగలిగినవానిపితరులుసంతసింపుదురు. మిగిలినతొమ్మిదివిధములైన కొమాళ్లునుయీలోకసుఖములుమాత్రమునిత్తురు. పరలోకవ్యవహారమునకు శుద్ధముగాపనికిరారు. అట్లగుటవలన పెండ్లియైనభార్యయందు బుట్టినవాఁడుమాత్రమేఉత్తరక్రియలుజేయుటకర్హుఁడు. అట్టికుమారుఁడులేకయితర కుమాళ్లుండినను కర్మాదులుజేయుటకుపాత్రులుగారు. లోకమందెవ్వఁడేని మనుమఁడు బుట్టువరకుజీవించియుండునేనివాఁడు ముక్తిజెందును. ముదిమనమని జూచువరకుజీవిం

చువాఁడు విష్ణులోకము జేరును. కుమార్తెనుగన్నవాఁడు అల్లుని వద్ద ద్రవ్యము బుచ్చుకొనక తనకుగల కొలఁదిని సొమ్ము పెట్టి కన్యాదానము జేయవలయును. అట్లు కన్యాదానమొసంగిన కుమార్తెయందు న్యాయముగబుట్టు మొగశిశువు తనవంశమునందు యిరువైయొక్క తరముల వారికి మోక్షముగలుగజేయును. పైన చెప్పిన రీతిగా బుట్టిన కుమార్తె కుమారుఁడు గూడ కర్మజేయుటకు పాత్రుఁడేను, దాసీపుత్రుఁడు, కొన్ని కర్మములు మాత్రము జేయవచ్చును, కర్మసంబంధమగు ఉత్తర క్రియలన్నియు జేయుటకు పాత్రుఁడు గాడు. అట్లుగాక కర్మయథావిధిగా జేసెనేని, ఎవఁడు జేసెనో వాఁడును, ఎవనికి జేయబడెనో వాఁడును ఉభయులును నరకలోక ప్రాప్తులగుదురు. వేశ్యయందు బుట్టినవాఁడు తన్నుగన్నవానికి మాత్రము ప్రతిసంవత్సరము తద్దినము పెట్టవచ్చును. తక్కిన పితరులనుగురించి యేకార్యమును జేయగూడదు. దాసీకుమారుఁడు తన్ను గన్న తండ్రి మృతిబొందెనేని దానములన్నియు యథావిధిగా జేయవచ్చును. బ్రాహ్మణార్థము బ్రాహ్మణులను నిమంత్రణ జెప్పి భోజనము పెట్టకూడదు. ఐనను బియ్యము పప్పు నెయ్యి మొదలగునవి భోజనార్థము గానివ్వవలయును. కొన్ని మంది దాసీపుత్రుని స్వంత పుత్రునిగా భావింతురు, అట్టివాఁడు గూడ సకల కర్మలకు యోగ్యుఁడు గాడు. శ్రేష్ఠమగు కుమారుఁడు తీర్థయాత్ర జేయవలయును. యాత్రాకాలమందు ఆయా స్థలమునకు తగిన రీతిని, అన్నశ్రాద్ధము, ఆమశ్రాద్ధము, హిరణ్య శ్రాద్ధము మొదలగునవి జేయవలయును దాసీపుత్రుఁడు తీర్థయాత్ర జేయునెడల అన్నశ్రాద్ధము తప్ప మిగిలిన శ్రాద్ధములు యథావిధిగా జేయనగును, శూద్రుఁడు అన్నరూపముగ శ్రాద్ధము జేయరాదు, అట్లు జేసెనేని, ఆ శ్రాద్ధము పెట్టువాఁడును, వాని పితరులును అందు భుజించు బ్రాహ్మణులును వీరందరును ఘోరనరక ప్రాప్తులగుదురు. వేశ్యాపుత్రుఁడును అన్నశ్రాద్ధము జేసెనేని వాఁడును, వాని పితరులును, అందు భుజించిన బ్రాహ్మణులును రౌరవనరక ప్రాప్తులగుదురు, బ్రాహ్మణజాతి స్త్రీకిని తదితర జాతి పురుషునకును, బ్రాహ్మణ స్త్రీకిని సన్యాసికిని, బ్రాహ్మణస్త్రీకిని శూద్రునకును, సగోత్ర స్త్రీని వివాహము జేసికొనిన వారికిని, పుట్టిన పుత్రులు పంచములనబడుదురు - ఎవఁడు గాని తన జాతియందు యితర గోత్ర స్త్రీని వివాహము జేసికొని వారికి బుట్టిన బిడ్డ పుత్త్రుఁడనబరగును, కావున నెవ్వఁడు గాని సత్కులమునందు సత్పుత్రుల బడయవలయును.

౧౫- యధ్యాయము.

※ సపిండీకరణవిధిసహగమనమును. ※

సూతుఁడు శౌనకాది మహామునులంగాంచి యిట్లనియె, విష్ణుసారథి

యగు గరుత్మంతుఁడు తనరధికుఁడగు నారాయణునితో నిట్లనియె. స్వామీ! చనిపోయినవానికి సపిండీకరణము జేయుటకు ఉచితమైనకాల మెద్ది? ఎవనినిగురించి సపిండీకరణము జేయుచున్నారో వానికి దానివలన గలుగుఫల మేమి? సపిండీకరణము జేయనియెడల మృతిబొందినవానికిగలుగు చెడుగేమి? చనిపోయినపురుషునికిని, గతించినస్త్రీకిని, పిండమునొకటిగా నెట్లు చేర్చవలయును? అట్లు జేర్చుటచేత గలుగుఫల మేమి? పురుషుఁడు సజీవుఁడై యుండి భార్యముందర గతించినట్లైనచో స్త్రీకి సపిండీకరణ మెట్లు జేయవలయును? ఈవిషయములను నాకు తేటగ నెరుగ జేయవలయుననిన వాసుదేవుఁడిట్లనియె. మృతినొందినవానికి సంవత్సరాంతమందు అన్నికర్మములు సాంతముగా జేసి యనంతరము సపిండీకరణము జేయవలయును అప్పుడు పిండములు పెట్టి వీనికిముందు జచ్చినవానిపిండములతోటి వీనిపిండమును కలపవలయును. దానివలన చనిపోయినవాఁడు ప్రేతరూపము దాల్పక పితృదేవత్వము నొందును. మఱియు మృతినొందినవానికి పండ్రెండవదినమందైనను, త్రిపక్షమందైనను, ఆరవమాసమందైనను సపిండీకరణము జేయుటకు యుచితకాలము. ఒకఁడు తండ్రికి కర్మయావత్తు పూర్తి జేసి సపిండీకరణము మాత్రము నిలిపియుండునప్పుడు కర్మ జేసినవానికి ఆసంవత్సరములోపల వివాహము తటస్థించవచ్చును, అట్లు తటస్థించెనేని పెండ్లి జేసికొనుటకుముందు సపిండీకరణము జేయవలయును, ఏలననగా కర్మ జేసినవాఁడు సూతకము తీర్చుకొనకయే వివాహము జేసికొనరాదు, కాఁబట్టి సపిండీకరణము జేసేవరకు నాజీవుఁడు ప్రేతత్వముతో నుండుటచే కర్తకు సూతకము పూర్తిగా విడువదు, సపిండి జేయుటచే నాజీవుఁడు పితృత్వము దాల్చును. గనుక కర్తకు ఆశౌచదోషము తీరును, ఆశౌచము దీర్చుకొనకయే, కర్త శుభకార్యములను జేసికొనగూడదు. మఱియు సన్యాసులు మొదలగువారికి భిక్ష జేయగూడదు. పండ్రెండవదినముననే సపిండీకరణము జేయుటయుత్తమము. ఏలననగా దేహము క్షణభంగురమగుటచేతను, యింటియందు పలురోగులగు సందర్భములు గలుగుటచేతను అట్లు చేయుటయే యుత్తమము, పండ్రెండవదినమున ఔపాసనము జేయుటకు ఆటంకము గలిగినను సపిండీకరణము మాత్రము జేయవచ్చును. సపిండీకరణమైనతరువాత తలిదండ్రులకు మాత్రము శ్రాద్ధము జేయరాదు. ఆవంశమునందు మూఁడువర్గములవానిని చేర్చి తద్దినము బెట్టవలెను, ఆడబిడ్డను గన్నవాఁడు ద్రవ్యమును బుచ్చుకొనక సాలంకృత కన్యాదానము జేసెనేని మహాపుణ్యమని మునుపే జెప్పబడియె. అట్టికుమార్తె బిడ్డలు లేక చనిపోయెనేని దాని పురుషునిగోత్రము జెప్పి దానికి యుత్తరక్రియలు యథావిధిగ జేయనగు

సూ. ఒకఁడుతనకూతురినిమఱియొకనికివిక్రయించెనేని, అట్టికుమార్తెగతించి
నదానికి యుత్తరక్రియలు జేయునపుడు తండ్రివంశపుగోత్రమును జెప్పి కర్మ
ము జేయవలయును, తండ్రికికుమారుఁడె కర్మ జేయవలయును కుమారుఁడు
లేనియెడలతమ్ముఁడు జేయవలయును, తమ్ములు లేనిపక్షమున అన్న జేయవలయు
ను, అన్నతమ్ములుగతించి వారికిపుత్రులున్నయెడలవారు జేయవలయును, చని
పోయినవానియన్నదమ్ములు వేరుపోయియున్నపక్షమున, గతించినవానిభా
ర్యకర్మ జేయవలయును- మఱియుచచ్చినవానిబిడ్డలుగాని, అన్నదమ్ములుగాని
వారిబిడ్డలుగానిభార్యగాని లేనిపక్షమునకర్మ జేయుటకు దాయాదులుతగుదు
రు, దాయాదులులేనిచో అంతేవాసులు(శిష్యులు) న్నయెడలవారు జేయవచ్చును
పైనజెప్పినవారెవ్వరు లేనియెడల పురోహితుఁడె కర్మ జేయవలయును, అన్న
దమ్ములు పెక్కండ్రుండి అందొకనికిమాత్రము సంతానమున్నయెడల తక్కి
నవారందరును సంతానముగలవారేయగుదురు. మఱియు ఒకమనుష్యునకు
నలుగురైదుగురు భార్యలున్నయెడల, అందులోనొకని భార్యకుమాత్రము
సంతానముండితక్కినవారికిలేదేని అందరును సంతానముగలవారెయగుదురు-
కుమారుడికివరుసగాకనుచుండె మాతాపితరులుగతించిరేని వారికియుత్తర
క్రియలుఆపుత్రుడే జేయవలయును, పుత్రులఁబడయక గతించినస్త్రీకి కర్మము
యజమానుఁడు జేయవలయును, సపిండీకరణానంతరము పొరపాటుచేతనైననుగ
తించినవారికిమాత్రమే తిథిపెట్టరాదు, ఆవర్గత్రయములోజేరిన వారికందరి
కి శ్రాద్ధము జేయవలయును, అట్లుజేయక యొకరికిమాత్రమే చేసినట్లైన తద్ది
నము బెట్టినవాఁడును. పెట్టబడినవాఁడును, పెట్టించినవాఁడును నరకమును
బొందుదురు, చచ్చినవానికిఅనేకులు పుత్రులుండివారు వేరుపోయియుండినను,
సంవత్సరములోపల జేయుక్రియలన్నియునొకటిగా జేయవలయును, ఏడూడిత
ద్దినము పెట్టువరకు ప్రతిదినము ఉదకుంభదానము చేయుచుండవలెను, చచ్చిన
వానికికర్మలన్నియుతప్పక జేయబడినయెడల ఆమనుష్యుఁడు విమానముపై పుణ్య
లోకమునకుబోవును, తాను బ్రతికియుండగా తండ్రిగతించెనేని వానికిసపిండీక
రణము చేయరాదు, తాను చచ్చినతరువాత వానికర్మము జేసి సపిండీకరణము
జేసినతరువాత తండ్రికిసపిండీకరణము జేయనగును, తండ్రిఅవ్వ వీరిద్దరు బ్రతి
కియుండగా తల్లికాలముచేసెనేని ఆమెకు సపిండీకరణము జేయరాదు,
అవ్వయు తండ్రియు కాలధర్మము నొందినతర్వాత వారికి సపిండీకరణమా
చరించి అనంతరము ముందుగతించిన తల్లికి సపిండీకరణము చేయవలెను,
ఇదిమతమే స్థిరముగాను, ఇదియొకఋషి యభిప్రాయము- పైనిమిటి


బ్రతికియుండు కాలమునవాని కనుకూలముగ నడచుచుండి పతివ్రత
యనిపించుకొనవలెను, అతనుచావగానే వానిశరీరముతోకూడ నిప్పు
లోబడిమృతిబొందవలెను, అనగాసహగమనము జేయవలెను, అట్లు జేసిన
స్త్రీపుణ్యలోకము నొందును- మిగులక్రూర కర్మిరాలైనను. భర్తతోడ
సహగమనముచేయుటచేత నాపాపములన్నియునశించిపోయి మిగులపుణ్యా
త్మురాలగును. ఆడుదియీరీతిగాజేయుటచేత తనభర్తయొక్కపాపములను
గూడపాఁదోలిభద్రాత్మురాలై యుభయులుస్వర్గమందుచిరకాలముందురు. అ
ట్లుగతించిన తలిదండ్రులకుకుమారుడు యొకటిగానేకపిండీకరణము జేయవ
లెను, వృషోత్సర్జనము దానములుమొదలగునవి వేరువేరుగా జేయవలయును
శ్రాద్ధములుమాసికములులోనగునవియుగూడ వేరువేరుగా జేయవలెను. అబ్రా
హ్మణులకువంటమాత్రమునేకముగా జేయవచ్చును. భక్ష్యములు వేరువేరుగా
జేయవలెను. ఒకయేడాదికడవరకు ఆప్రకారముజేసిన, వారుసంతుష్టులగుదు
రు. పుణ్యతీర్థయాత్రలు జేయునప్పుడుగాని, పుణ్యక్షేత్రయాత్రలు జేయునప్పు
డుగాని లేకయితరపర్వదినములయందుగాని, శ్రాద్ధములుజేయునప్పుడుపిండ
ములు వేరువేరుగాబెట్టవలయును. సహగమనముజేయుటచే, మురికితోసమ్మిళి
తమైయుండుబంగారమును అగ్నిలోవేసికాల్చుటచే నాబంగారునందుండుమ
లినముబోయి పరిశుద్ధమగురీతిని. సహగమనముజేసినయాడుదిగూడసకలపాప
ములుబోయినదై పరిశుద్ధాత్మగలదియగును. సహగమనముజేయుస్త్రీకిసమా
నులీలోకమందితరులెవ్వరునుగారు. ఏలయనగానాభాగ్యవతి మాతాపితాపు
త్రులుసోదరులు లోనగుసకలబంధువర్గమునువదలి పెనిమిటికన్న దైవమువేరు
లేదనియెంచి తనదేహమును అగ్నితోగాల్పవలయును. ఇంతకంటె నెక్కుడు
కార్యమెద్దియేనిగలదా? లేదుకావుననట్టిస్త్రీకి యుత్తమలోకముగలుగుట చి
త్రముగాదు. సహగమనముజేయుటచే భార్యాభర్తలకు యుభయులకును
మూడుకోట్లయేభైలక్షలదేవవర్షములు స్వర్గలోకవాసము దొరకును. అనం
తరము యొకమహర్షి వంగసమున నాస్త్రీయునుమఱియొకఋషివంశమునను నా
పురుషుండునుజన్మించి తిరిగివారిరువురువివాహముగుదురు. అట్లువివాహమై
యీలోకమునచిరకాలముతపస్సంపన్నులైయుండిస్వర్గభోగములనుబొందుదురు
సహగమనముజేయనిస్త్రీ ప్రతిజన్మములోనుదుఃఖవారధినిమునుఁగుచుండును. పెని
మిటినివదలి అన్యపురుషునిగోరరాదు, అట్లుగోరివానియిష్టానుసారముగనడ
చుయాడుది యుభయగోత్రములవారికిని తప్పుపేరుతెచ్చుటయేగాక, తాను
నాతీరనినరకమునునుభవించును. భర్తజ్ఞానియైనను అజ్ఞానియైనను యోగ్యుడై

నను అయోగ్యుడైనను బ్రతికియుండు కాలములోను గతించిన తరువాతను కూ
డా వానియందు గౌరవముంచవలెను. అట్టి స్త్రీకి యుత్తమలోకములు కలుగును.
పెండ్లి జేసికొనినవాని యెడల శ్రద్ధయు భక్తియు లేని స్త్రీ సకలజనుల చేతను నిం
దింపఁబడి పిమ్మట రాలై చచ్చును. మఱుసటి జన్మమునందొక దుర్మార్గునకు భార్య
యై వానిచేత దెబ్బలు తినుచు మిగుల వ్యసనము బొందును. పెనిమిటి దేవతా
రాధనయు తత్పూజ మొదలగునవి జేయుటకు యత్నించునప్పుడు, భార్యయు నా జ
మానునకు మారొడ్డక ప్రతికార్యము మిగుల నుత్సాహముతో జేయవలయును
బ్రాహ్మణుల బూజించుటవలన శూద్రులకు ముక్తి యెట్లు గలదో అదే ప్రకార
ము పెనిమిటిని బూజించుటవలన భార్యకు ముక్తి గలదు. పెనిమిటియే దైవము
గా నెంచి నటించు వనిత గతించిన వెనుక శ్రేష్ఠమయిన కులమునందు జనించును.
మహాత్ముని యజమానుని గా వరించును. మంచిబిడ్డలను గనును. కన్నయింటివారి
కిని చొచ్చిన యింటివారికిని కీర్తి తెచ్చును. కుంకుమశోభితురాలుగా గతించి స్వ
ర్గలోకము జేరును. చనిపోయినవాఁడు వ్యసనము జెందుటకు గాని లేక సంతోష
ము జెందుటకు గాని ముఖ్యకారణము జెప్పెద వినుము. పండ్రెండవనాడు శాస్త్రో
క్తముగ సపిండీకరణము జేయవలయును. అది మొదలు ప్రతిదినము శ్రాద్ధమును
నుదకుంభ దానమును జేసి రేని ఆచచ్చిన మనిషి స్వర్గలోకములో సంతసము నొం
దుచుండును. అట్లు జేయ రేని గోడు గుడుచును.

౧౬వ అధ్యాయము.

(*) బభ్రువాహనప్రేతసంవాదము. (*)

అనంతరము వైనతేయుండు వాసుదేవునిఁ గని దేవదేవోత్తమా దేవ
తాసార్వభౌమా! ప్రేతజన్మమును గురించిన యుపాఖ్యానము గలదేని జెప్ప
వలయునన నాతనికి యప్పుడిట్లనియె. ఓయీ త్రేతాయుగమున బభ్రువా
హనుఁడను రాజొకఁడుండెను. అతను మిగుల ధర్మాత్ముఁడు, సకలసుగుణశ్రేష్ఠుఁ
డు. మహోదయమను పేరుగల పురమునందు రాజ్యము జేయుచుండెను. ఆ
యనయొకనాడు మృగయావినోదార్థియై భయంకరమగు కాననము ప్రవేశించె
ను. అట్లు ప్రవేశించి యాయడవిమధ్యమున నొకలేడిని జూచి దానిపై బాణము
సంధించెను. ఆబాణము దానికి దగిలి అది పోవుటచే నాస్త్రము విడిచి పారిపో
యెను. అంతట నామృగమును వేరొకయంబు దెబ్బచేఁ జంపయత్నించి అదిపో
యిన మార్గమును తగిలిన దెబ్బవలన గారుచుండె రక్తమును గురుతు పెట్టుకొ
ని వేఱొకయడవికిబోయెను. అందుకొంతదూరము జాడదొరికి వెనకమార్గము
తెలియకుండిన మృగము నగుపడదాయె. మార్గాయాసముచేత అలసి శ్రమ జెంది ని



స్త్రీలసమూహము



బభ్రువాహనుడు

గులదప్పిగొని యీ వనమంతయు నీళ్ళకై తిరుగుచుండెను. ఆసమయమున నాకన మధ్యమున నొక దివ్యమగు నొక తామరకొలనుఁ గాంచెను. దానియందు స్నానముజేసి వలయువరకు నాదివ్యజలమును పానముజేసి యాగుంటగట్టున నొక చెట్టుక్రిందకూర్చుండియుండెను. ఇట్లుకూర్చొనియుండు నప్పుడు రాజొక ప్రేతమును జూచెను. దానికి యెముకలు, నరములు, మాంసమును శుద్ధముగ లేవు. వికారముగాను చూచుటకు భయంకరముగా నుండెను. దానిచుట్టును అనేక ప్రేతములుండెను. అవియన్నియు నిచ్చటికచ్చటికి పరుగెత్తుచుండెను. అవి యాకలిచేతను దప్పిచేతను మిగుల శ్రమపడుచుండెను- వానిని జూచి యీ రాజు మిగుల భయమును ఆశ్చర్యమును జెందెను. ఆరాజును జూచిన నాప్రేతయు మిగుల సంతోషపడి కొంత సమీపమునకు వచ్చి యిట్లనియె. ఓ రాజోత్తమా! నిన్ను దర్శించుటచే నాకీ పాపజన్మము బోయి పుణ్యలోకము జేరుటకు దోవదొరికెను. నాకష్టము తీరినదని చెప్పెను- అనంతనా రాజు యీ ప్రేతజన్మ చూచినీ వెవ్వరు? చూచినవారికి భయమును గలుగజేయునట్టి ప్రేతరూపముతో నున్నావు. నీచరిత్రమంతయు సాంతముగా జెప్పిన వినవలతునని నయా భూవిభునకు నాప్రేత మిట్లని విన్నవించె. ఓ మహారాజా! నా వృత్తాంతంబంతయు సాంతముగా విన్నవించెద దత్తావధానుడవై వినవలయును- వైదశమను నొక పట్టణము గలదు-అది సమస్త కలుములచేతను, ఏనుగులు, గుఱ్ఱములు, విమానములు మొదలగువానిచేతను మిగుల ప్రకాశించుచుండును. ఆపురములో నేనొక వైశ్యునింట బుట్టితిని- నన్ను దేవగుప్తుడని పిలుతురు- నాయావజ్జీవితకాలము దేవపూజయు, ద్విజపూజయు, గురుపూజయు జేయుచుంటిని. దేవతలకై గుళ్ళు గోపురములను గట్టించితిని. దేవప్రతిష్ఠలు గావించితిని బ్రాహ్మణులకు అగ్రహారములు గట్టించి పెట్టితిని. వేదపాదలను, అన్నపానీయాదులచే తృప్తులఁ జేసి కాపాడితిని. నాయాయుః ప్రమాణము తీరగానే యీరూపము ధరించితిని. ఏమనగా! నాకునుత్తరక్రియలొనర్చుటకు పుత్రులు గాని దాయాదులు గాని లేనందున నాకీజన్మము లభించినది. నేనీరూపము ధరించి చాలాదినములాయెను. హే రాజోత్తమా! చచ్చినవానికిదహనము, సంచయనము, వృషోత్సర్జనము, షోడశసప్తకములు, సపిండీకరణము, మాసతిథుల శ్రాద్ధములు, దానములు లోనగునవి పుత్రులు మొదలగువారు జేయవలయును. అట్లుజేయనివానికి ప్రేతత్వము ప్రాప్తించును. నీవు భూమినిపాలించెడు రాజవగుటచే ప్రాణులకు రక్షకుడవే యగుదువు. కావున మరణానంతరము విధ్యుక్తముగ జేయతగిన కార్యములను, నాకు తామేయొనర్చి నన్ను కృతార్థునిఁగా జేయవలయునని ప్రార్థించెదను. ఇదిగో యొక మేలైన రత్నము

దీనికిసమానముగాగలది యీరేడు పదునాలుగులోకములయందును లేదు- దీని
వలన బహుమతిగానిచ్చెద తీసికొనుమని యిచ్చెను - అందుకాయన నీకునుత్తర
క్రియలు నేనెట్లు జేతును? నీవద్దనే నీ రత్నమును పుచ్చుకొనవచ్చునా? కర్మ జేయు
మిం జేసి ప్రేతరూపము ధరించితివి? జెప్పితివే? మఱియు నింకే కార్యములచే ప్రే
తజన్మము లభించును? వినవలతును జెప్పుమనిన నాప్రేతము యాభూకాంతునిం
జూచి యిట్లనియె- ఓ రేడా! దేవబ్రాహ్మణ స్త్రీబాలులయొక్కయు, గుడ్డివా
రియొక్కయు, చెవిటివారియొక్కయు, మూగలులోనగువారియొక్కయు,
ద్రవ్యమును అపహరించినవాఁడు ప్రేతత్వ మొందును- నియతిగలస్త్రీని, సగోత్ర
స్త్రీని, పరపురుషుని భార్యను, గలయుగోరువాఁడు ప్రేతజన్మమెత్తును- కమలము
లను గాని, నవరత్నములను గాని, బంగారుని గాని, ఆడవారి రవికలను గాని, దొం
గిలించువాఁడు ప్రేతత్వము బొందును- యుద్ధము జేయుచుండి వెనుకకు తిరిగి ప
రుగెత్తువాఁడును, మేలుబొందిమరచువాఁడును, ఉపకారికిని పకారము జేయు
వాఁడును, ప్రేతజన్మమెత్తుదురు- అని చెప్పగావిని మానవేంద్రుఁడిట్లనియె-
ఓ ప్రేతమా! ప్రేతత్వము విడుచుటకు తగుమయిన ప్రయత్నమేమి? వానికినుత్త
ర క్రియలు యెట్లు ఆచరించవలెను? ఇవి మొదలగునవి వినవలతుననిన వానికి ప్రే
తమిట్లనియె- విస్తరించి చెప్పుటచే మిగుల కాలయాపనమగును గనుక సంక్షేప
ముగా జెప్పెద వినుము- నారాయణబలి జేయుటచేతను, బంగారము దెచ్చి రేకు
గొట్టించి దానియందు స్వర్గాధిపతియగు వాసుదేవుని ప్రతిమను, శంఖచక్రగదా
ద్యాయుధములచే నొప్పించి, ఆరేకునందుననే ఆనారాయణుని విగ్రహమునకు
పూర్వభాగమున శ్రీధరుని, దక్షిణభాగమున మధుసూదనుని, పశ్చిమభాగమున
వామనుని, ఉత్తరభాగమున గదాధరుని, మధ్యమున బ్రహ్మరుద్రేంద్రులను నే
ర్పాచి వైకుంఠవాసుని పూజించుటచేతను ప్రేతత్వము వదలును- మఱియు
హోమము జేయవలయును- అనంతరము వృషోత్సర్జనము జేయవలయును-
పిదప పదమువ్వురు బ్రాహ్మణులకు గొడుగులు, పాదరక్షలు, ఉంగరములు, పీట
లు వస్త్రములు బంగారములోనగువానిని దానము జేయవలయును- బ్రా
హ్మణులకు షడ్రసోపేతముగా సంతర్పణ జేయవలయును- శయ్యాదానము
ఉదకుంభదానము మొదలగునవి చేయవలయును- ఇట్లొనర్చుటచే నా ప్రేతము
నకు ప్రేతత్వము వదలును- వీరు యీరీతిని ప్రసంగించుచుండగా నారాజభటు
లు వచ్చి చేరిరి- ఆమహాసైన్యమును జూచినతోడనే కండ్లకగుపడక మటుమాయ
మాయెను- ఆహా! వండును జూడగానె ప్రేతము మరుగుపడెనుగదా! మనము
ఊరుచేరగానే యీప్రేతమునకుత్తరక్రియలు జేయవలయును- అని చెప్పితోం

దరపడి వేగమున దహనము జేసెను. తర్పణము అందుకుగావలసినవస్తువులన్నియు
సమకూర్చి కర్మము జేసెను. అట్లొనరించుటచే నా ప్రేతము ఆ జన్మము విడిచి స్వ
ర్గమునకేగెను- ఆపల గరుడుఁడు వైకుంఠుని జూచి, దేవా! ఇంకే కార్యములు జే
యుటచే ప్రేతత్వము వీడునో వివరించి చెప్పెదరేని వినగోరెదనన ఆదిపురుషుండి
ట్లనియె- ఒక పాత్రము నిండ నూనెబోసి గొప్ప బ్రాహ్మణునకునిచ్చిన సకలపా
పములు వదలును ప్రేతత్వము విడుచును- ఆ చచ్చినవాఁడు స్వర్గలోకము జేరును
బంగారముతో పదునొకండు పాత్రములను నేర్పరచి, వానినిండుగా పాలు నె
య్యిబోసి, త్రిమూర్తులను, అష్టదిక్పతులను ఆరాధించి యా పాత్రలను యోగ్యు
లగు బ్రాహ్మణులకు దానమివ్వవలయును- అందుచేత గూడ ప్రేతత్వము విడుచు
నుఅని వక్కాణించెను॥

౧౭-వ అధ్యాయము.

(*) కర్మవిధి. (*)

నైమిశారణ్యవాసులకు సూతుఁడిట్లనియె! అనంతరము పక్షిశ్రేష్ఠ
ము దేవోత్తముని జూచి వందనమాచరించి యిట్లనియె. స్వామీ! తాము సంక్షే
పించి చెప్పినవృత్తాంతము నాకు తృప్తినిచ్చినది గాదు- ఇంకను కొన్ని కార్యముల
ను వినగోరెద పితృకార్యములు జేయుటకు యత్నించునపుడు గృహమును గోమ
యముచే అలికి పరిశుద్ధి జేయుటకు కారణమేమి? ఆ కార్యము జేయునపుడు నువ్వు
లును కుశయును ఉపయోగించుటకు కారణమేమి? మిద్దెమీద జచ్చినవాఁడును
మంచముమీద ప్రాణము విడుచువాఁడును ప్రేతజన్మమెత్తుదురని పూర్వము జెప్పి
యుంటిరి- మరణకాలమందు యే స్థలమునందు యేరీతిగా నుండవలయును దాన
ములేరీతిగా జేయవలయును. ఇట్లు దానములు జేయుటచేత ప్రయోజనమేమి? ఈ
విషయములన్నియు కరతలామలకముగ దెలుపవలయుననిన నాతనికి పురుషోత్త
ముఁడిట్లనియె- ఓ గరుడుఁడా! చచ్చినవానినిగురించి చేయు కార్యములన్నియు వి
వరించి తేటపడం జెప్పెద వినుము. అపుత్రస్య గతిర్నాస్తి యనునట్లు, బిడ్డలు లేని
వానికి ఇహపర సౌఖ్యములు రెండును లేదు. ఇహపర సౌఖ్యము గోరువాఁడు ముం
దు దానధర్మములు, జపతపములు జేయవలయును. అట్లు జేయుటచేత భార్య గ
ర్భమును ధరించును. సత్కార్యములు జేయనివాని భార్య గర్భమును ధరించ
దు- అట్లు ధరించినను నవమాస పూర్తిగాకయే పిండము పడిపోవును. పిండము
పడిపోయిన మానవునికి ముక్తి గలుగనేరదు. మంచిబిడ్డను గన్నవానికి ఇహపర సౌ
ఖ్యములబ్బును. కర్మ జేయుటకు యత్నించిన స్థలమును ఊడ్చి గోమయము బెట్టి అ
లకరేని, ఆ స్థలమునకు భూతములు ప్రేతములు దయ్యములు లోనగు జంతువులు

వచ్చి ఆకార్యముగాకుండ విఘ్నపరచును. ఉపక్రమించుటకు ముందు చిమ్మిశలి కిందిశుద్ధి జేయుదురేని దేవగణములచోటికివచ్చి ఆకార్యమును సాంగముగ నెరవేర్చుదురు. స్థలముశుద్ధి జేయక చచ్చినవానికి కర్మ జేసిరేని వానికిఫలము నివ్వదు. చేసినవాడు గూడ నరకప్రాప్తుడగును. ఈహేతువువలననే పితృకార్యములు జేయుకాలమున గోమయముచే శుద్ధిచేయుదురు. నువ్వులను పయోగించుటకు కారణమేమనగా. నువ్వులు నాస్వేదముచేత బుట్టినవి. కావున మహాశుద్ధి చేయువస్తువు. తిలలను దర్శించగానే భూతప్రేతపిశాచాది గణములు భూత్యాగములై పోవును. వీనిలో రెండువిధములగు జాతులుగలవు. తెల్లనువ్వులని యునల్లనివనియును దానాదికార్యములకు రెండుజాతులును సమములేను. సమఫలమిచ్చును. శ్రాద్ధమునకుమాత్రము నల్లనివేకమును పయోగించవలయును. అట్లుజేయుటచేత పితృదేవతలు అధికోత్సాహులగుదురు. దర్భ ఆకసమునందు బుట్టుటచేత దానియందుగలకొనలయందు ఒకదానియందు బ్రహ్మయును, మఱియొకదానియందు రుద్రుడునుయుందురు. మధ్యమున విష్ణుండును కావున పితృకర్మములు జేయునప్పుడు దర్భ అవశ్యముగావలయును. ద్విజాతులకును, శ్రుతులకును, కుశమునకును, నిప్పునకును, తులసికిని, నిర్మాల్యదోషము గలుగదు. పైజెప్పినవస్తువులు ఒకతూరియుపయోగించినవైనను తిరుగానుపయోగించవచ్చును ఏకాదశీవ్రతమును, తులసియును, భగవద్గీతయును. గోవులు బ్రాహ్మణులయందు భక్తియును శ్రీహరిచరణసేవయును, సంసారమను సముద్రమును దాటగోరువారికి తెప్పవంటివి. మరణసమయమున మానవుండు గోమయముచే శుద్ధమైనస్థలమునందు దర్భపైనుండి నువ్వులునుదర్భయుచేతబూని, నానామములను చెప్పుచు ప్రాణమువిడిచెనేని బ్రహ్మరుద్రేంద్రాదులకుగూడన లవిగానిదియు, శ్రేష్ఠమైనవియునగు నాలోకమును జేరును. మరణావస్థలో నుండుమనుజుడు బోర్లపడుకొనగూడదు. వెన్నుభూమికై త్రిప్పి పరుండవలయును. తానుస్మృతితో నుండగానే తులసీదళసహితముగ సకలదానములు చేతిమీదుగా జేయవలయును. ఉప్పుదానము జేయుటచే మహాఫలము గల్గును. అది స్వర్గలోకమందు ఉత్పత్తియైనదిగావున దానిని దానమిచ్చువాడు స్వర్గవాసుడగును॥

౧౩-వ యధ్యాయము.

నైమిశారణ్యవాసులగు ఋషులు సూతునిం గాంచి ఓ పురాణకర్తా! భగవంతునవలన గరుడునికి జరిగినపురాణము వినవలెనను నాసక్తి మాకు హెచ్చుగానున్నది జెప్ప వేడిన వారితో సూతుండిట్లనియె. తపోధనులారా! జగద్రక్షకుండగు గరుత్మంతునిం గాం

చి, గరుడుడా! దానధర్మములు జేయవలసినరీతియు వానికిగలుగుఫలమును వ
క్కాణించెదవినుము- ప్రత్తిదానము నెల్ల దానములలో శ్రేష్ఠమైనదియగును. వే
దవిదులగు బ్రాహ్మణులుధరించునట్టి జంధ్యములకు ప్రత్తియే కారణముగనుక అ
దియెల్లవస్తువులకంటె మేలయినది. ప్రత్తిచేత నే జంధ్యములు వడుకుచున్నారు-
దానిని సత్పురుషులకిచ్చుటచే దేవాదిదేవతలుగూడ సంతోషింతురు- ప్రత్తిదాన
ము సేసినవానికి శివసాయుజ్యముగలుగును. అంతె బహుకాలముండును- అవ
లసకలసద్గుణపూర్ణుడుగాను, మిక్కిలి తేజోవంతుడుగాను, మిగులబలశాలి
గాను, ధైర్యస్థైర్యములుగలవాడుగాను, దీర్ఘాయుష్మంతుడుగాను, రా
జాన్వయమునబుట్టును. భూమియందుబహుకాలముచక్కగా రాజ్య పరిపాల
నము జేయుచుండి యెల్లవారిచే మంచివాడనిపించుకొని స్వర్గలోకముబోయి చే
రును. నువ్వులుదానము, ధనదానము, ధాన్యదానము, పశుదానము పృథివి
దానములోనగునవి యెవ్వడుగాని తనచేతిమీదుగా జేసెనేని, వానికిసకలపా
పములుతొలగిపోవును. గోభూదానాదిగొప్ప దానములుబ్రాహ్మణులకేనివ్వ
వలయును. తనబంధువులకును యాచకవారికిని అట్టిపదార్థములు దానపూర్వక
ముగనివ్వగూడదు. కరుణచేనివ్వవచ్చును. గ్రహణకాలమును మరణావస్థలో
నుండుకాలమును, దానధర్మములకుయుచితమగుకాలములు. లోకములో ప్ర
తివాడును తాను జీవించియుండుకాలముననె తన్నుతరింప జేయదగినదాన
ములు జేసికొనవలయును. అట్లు దానము జేయయత్నించినవానికి వయస్సాక్కము
డగుపుత్రుడుండెనేని వానియిష్టమునుగూడపుచ్చుకొని దానాదికార్యములు జే
యుటయుచితమగును. మరణావస్థలోనుండుకాలమున గోభూదానములును
తిలలును, ప్రత్తి మొదలగుదానములు జేయునేనివాడు స్వర్గలోకము జేరును.
నువ్వులు మొదలగుదానములచేతయము ధర్మరాజుమిగులతృప్తుడగును. ఉప్పుదా
నము జేసినయెడల వాడుయమునికి భయపడవలసినదిలేదు. ప్రత్తిదానము జే
యుటచేశమభటులయొక్కయు, ధర్మరాజుయొక్కయుభీతివానికిగలుగదు. ధా
న్యములు దానమిచ్చుటచేయముడును, దూతలును సంతసించివానికికావలసినవ
స్తువులనిత్తురు. గోభూదానములచే పాపములుతొలగునని మున్నెవక్కాణించి
తిని. మరణకాలమునందు యెవ్వడుగాని నన్నుమరువక నాపైధ్యానముతోనె
జీవమువిడుచునో వానికిశాశ్వతసాయుజ్యపదవినిచ్చెదను. పుత్రవంతుడుగా
నుండువాడు జనకుమరణకాలమందుకుమారుడుదగ్గరయుండియుత్తరక్రియలు
జేయవలయును. అట్లు జేయుటవలనవానికి గయాశ్రాద్ధఫలముకంటెనెక్కుడు
ఫలముగలుగును, స్వర్గస్థుడయినకాలమునదగ్గరయుండికర్మ జేయనియెడలతడ

నంతరము గయాశ్రాద్ధము చేసినను ఫలము లేదు. గుదియగు గర్భరోకలియు, దండము మొదలగునవి యముని ఆయుధములు. యముడు సహజముగా నిసుము నే ఆయుధములుగా నుపయోగించుకొనును. గనుక నేమరణించు కాలమున ఇను మును దానమివ్వవలెను- అంత్యకాలమున యెవ్వని గృహమందు పైన జెప్పిన దానములు జేయుంబడుచున్నవో ఆగృహము ప్రవేశించుటకు యమునకు గూడనధిక భయము గలుగును. చచ్చినపుడు ప్రతివాడును యినుము దానమివ్వవలెను అట్లు దానమిచ్చుట చేత ఔదుంబరుడు, శంబరుడు, శార్దూలుడు లోనగు యమభటులు సంతుష్టులగుదురు. మానవుని శిరము మొదలు పాదముల వరకు గల ప్రతి అంగమందును బ్రహ్మాది దేవతలును, విష్ణువును నివసించుదురు. జీవునకు మాతాపితరులును సహోదరులును, బంధువులును లోనగు సమస్త జనంబులు నేనే యగుదును "సర్వం విష్ణుమయమ్,, అను నీతివాక్యము నీకు తెలిసిన దేను. కావున నీలోకములో నుండు సర్వపదార్థములు నేనే యగుదును. పంచభూతములగు పృథివి నీళ్ళు-నిప్పు-గాలి- ఆకాశము నేనే యగుదును. పంచలోహములును నవరత్నములును-సమస్త ధాన్యములును నేనే యగుదును. త్రిమూర్తులును ఇంద్రాది దేవతలును నేనే యగుదును- సర్వమును నేనేను. నాకంటే అన్యమేమియును లేదు- దేవాది దేవతులు మొదలు సమస్త జీవులు జేయు కార్యములకు ఫలకర్తను నేనేను, ప్రతివానికిని వానివాని పూర్వజన్మకర్మాను సారముగా బుద్ధి నిచ్చెదను, అతిపాపిగా నున్న యెడల వాని బుద్ధి నపకర్మముల యందును పుణ్యాత్ముడుగా నుండు వాని బుద్ధి పుణ్యకర్మముల యందును ప్రవేశింపజేయుదును- పాపకృత్యములు జేయునతడు నరకకూపములో బడును- వానికి యమబాధ తప ్ప వేరు లేదు. సుకృతములు జేయువాడు స్వర్గమందు దేవాంశము జేయును. కావున మానవుడు నిరంతరము పుణ్యము జేయుచు నన్ను స్మరించుచుండవలెను॥

౧౯- వ యధ్యాయము.

పౌరాణికుండగు సూతుండు శౌనకాది మహర్షులజూచి యిట్లనియె. ఋషులారా! నారాయణుడు గరుత్మంతునితో నిట్లని పలికెను. నన్ను పూజించువాడును, నా క్షేత్రముల యందు దానధర్మములు జేయువాడును. స్వర్గసుఖముల ననుభవించును, చచ్చినవానిని గురించి భూదానము అవశ్యముగ జేయవలయును. భూదానము జేసిన యెడల ఆభూమి యెన్ని అడుగులుండునో అన్ని సంవత్సరములు ఆజీవుడు స్వర్గమందుండును, సోదరత్వలు దానమిచ్చిన యెడల యెవనిని గురించి యియ్యంబడినదో అతను అశ్వారూఢుడై స్వర్గలోకమునకేగను- కాబట్టి మార్గమునందు గుండ్లు మొదలగువాని వలన వాతడు భయము జెంద

డు, గోవృషభదానము జేయుటచేత మార్గమునయుండవలసిన బాధపడకుండ నేపోవును. మఱి యమవర్గము మొదలగు వారివలన బాధనొందడు. ఆశ్వీజ, కార్తిక, మాఘ మాసములయందును, కృష్ణ చతుర్దశియందును, పౌర్ణమియందును, వచ్చిన దినమునందును దీపదానము జేయవలయును, అట్లు జేసిన మృతినొందిన జీవుడు చీకటితోగూడినదియేగక వెల్తురుగల మార్గమునబోవును, ఏమానవుడైనగాని మృతినొందిన దినము మొదలు సంవత్సరము కడవరకును దీపదానము జేసిన మిగుల శ్రేయముగలుగును, ఆమృతినొందిన జీవుడు మంచి వెలుతురు మార్గమున యమపట్టణము చేరును? అంతియుండు తన బంధుపుత్రులను వెంటబెట్టుకొని స్వర్గలోకమునకేగును, దీపదానమువలనగల విశేషమింతియగాదు, దేవతాస్థలములయందు, తూర్పుముఖముగాగాని ఉత్తరముఖముగాగాని దీపముంచిన శ్రీకైవలోకము ప్రాప్తించును. దీపదానమిచ్చువాడు తనయెదురుగా దీపముంచికొని దానమియ్యవలయును, దీపము నూనెతోనో నేయితోనో చాప్రసిద్ధమొనరించినవాడు దీపదానము పైనజెప్పినరీతిని చేయవలయును. కూర్చుండుటకు ఆసనమును, రాగిచెంబును, భోజనసామగ్రియును దానమిచ్చినయెడల మృతినొందినవాడు త్రోవయందు ఆకలిదప్పులచేత శ్రమనొందక సుఖముగబోయిచేరును. బియ్యము, తిలలును, పదమూడు కలశములును, నుసరమును, గోధుమను, విసనకఱ్ఱయును చెప్పులును, తప్పక దానమియ్యవలయును గజాశ్వదానములచే మిగుల ఫలముగలుగును, ఎనుమును దాసీతో కూడ మిగుల దక్షిణతోచేర్చియిచ్చిన మిగుల ఫలముగలుగును. తాంబూలము, పువ్వులు గంధమును, దానమియ్యవలెను దానివలన యమభటులు మిగుల తృప్తులగుదురు. వస్త్రదానంబవశ్యముగ జేయవలయును. దానిచే యమభటులు వికృతరూపములతో నామృతినొందిన జీవునకునగుపడరు. అందువలన భయములేకపోవును, అనినవిని వైనతేయుడు వైకుంఠునకిట్లనియె. స్వామీ! జీవుడు యీదేహమెట్లు వదలును? అదివినగోరెద చెప్పవేడెదనన వాసుదేవుడిట్లనియె. ఓపక్షీంద్రమా? జీవుడు అనేకమార్గముల వెడలును. నేత్రములతోనైనను, కర్ణరంధ్రములనైనను మోముబిలముననైనను. ముక్కురంధ్రములగుండానైనను, సర్వాంగములయందుండు కేశములమార్గముగానైనను జీవుడు వెడలును, వేత్తలగువారలకు కపాలమోక్షమైఆతోవన జీవుడు వెడలును పాపాత్ములగువారికి గుదద్వారమున జీవముబోవును. జీవుడు వెడలినతరువాత శరీరము శుద్ధమైనకొయ్యవలెపడగను. శరీరము పంచభూతములతో గూడియుండినందున ఆయాభూతములు ఆయాభూతములలో చేరును అనగా, పృథివి భూమియందును, జలము నీటియందును, తేజము

అగ్నియందును, వాయువు గాలియందును ఆకాశము ఆకాశమునందును జేరును, అరిషడ్వర్గములగు కామము, క్రోధము, మోహము, లోభము, మదము, మాత్సర్యమునను నీయారును. త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణములనబడును. జ్ఞానేంద్రియములు శరీరమునందు దాగియుండును. జీవుడు వెడలునపుడు యింద్రియములు మాత్రము మనస్సు వగలసికొనును, అరిషడ్వర్గములు జీవుఁడు వెడలగానే నశించును, జీవునకెప్పుడును లయము లేదు, కాఁబట్టి పూర్వజన్మకృతమునకు తగినట్లు వేరుజన్మమెత్తును శిథిలమైనయింటిని యజమాను డేరీతిగా బాగుపరచి దానియందు వాసము జేయునో ఆదే ప్రకారము జీవుఁడు వేరుదేహమందు ప్రవేశించును, వాతపిత్తశ్లేష్మములును, మలమూత్రములును, చీము నెత్తురు మొదలగునవియును, దేహయష్టితోడ కాల్పఁబడును, జీవుఁడు గతించు విధము నీరీతిగా యున్నది, మనుజజన్మమెత్తెడు రీతిని వివరించెద వినుము, పెక్కులగు నెముకలతోడను నరములు నెత్తురు చీము మొదలగు వానితో దేహము ప్రతిజీవునకును సులభముగా నేర్పడును, మఱియును అది యింద్రియములతో గూడినదియును, రాగద్వేషములతోడను గూడియుండునదియును అగును, సమస్తజీవులును. సకలదేవతలును. దేహధారులుగానే యుండెదరు॥

౧౦-వ యధ్యాయము.

——(*) జననము. (*)——

సూతుఁడు శౌనకాది మహామునులకిట్లనియె, ఋషులారా! వైనతేయుండు వాసుదేవుని నుతించి యిట్లనియె. ఓ జగద్రక్షకా! చర్మము, నరములు, యెముకలు, రక్తము, మాంసము, శిరము, కాళ్లు, చేతులు, నోరు, నాలుక, ముక్కు, కండ్లు, చెవులు, గుదము, గోళ్లు, వెంట్రుకలు లోనగు వానితో గూడియుండు యీశరీరము యేరీతిగా నేర్పడును? తేటబడ జెప్పవేయనిన వానికి వాసుదేవుఁడిట్లనియె, ఓ గరుడా! వినుము తేటపడఁ జెప్పెదను. బహిష్ఠులగు స్త్రీలు నాలుగు దినములు గృహమునకు వెలుపల నుండవలయును. ఋతుమతులగుటకు గారణము చెప్పెద వినుము. పూర్వము బ్రహ్మహత్య చేసిన దేవేంద్రుఁడు బ్రహ్మ యొద్దకు బోయి నాకీపాపము తొలగునటుల జేయుమని మొఱబెట్టగా నా విశ్వకర్తయు నా బ్రహ్మహత్యను నాలుగు భాగములు జేసి, అందొక భాగము స్త్రీలకిచ్చెను. వారు ఈ భాగమును వేము ధరింపజాలమనగా బహిష్ఠులగు నాలుగు దినములు మాత్రము ఆరూపముతో వారిని పీడించునటుల జేసెను ఆ కారణముచేతనే ఋతుమతులైన వారిని ఆ నాలుగు దినములు అంటరాదు, అంటినయెడ బ్రహ్మహత్యాదోషము వారినంటును, ఆ నాలుగు దినములలో తొలిదినము చండాలస్త్రీతో సమానము, రెండ

వదినము బ్రాహ్మణి జంపినపాపమునకు సమము, మూడవదినమున రజకస్త్రీతో సమము, నాలవదినమున శూద్రస్త్రీసమము. ఐదవదినమున గృహకృత్యములు జేయుటకు ప్రయోగమగును, నాలవనాడు రతిక్రియకు నుపయోగించదు, ఆరవనాడు, యెనిమిదవనాడు, పదియవనాడు, పండ్రెండవనాడు, పదునాల్గవనాడు, పదునారవనాడు, పదునెనిమిదవనాడును భార్యతోగలసినయెడల మొగశిశువుబుట్టును, ఐదవనాడు, ఏడవనాడు, తొమ్మిదవనాడు, పదునొండవనాడు, పదమూడవనాడు, పదునైదవనాడు, పదునేడవనాడును, భార్యతోరమించినయెడల ఆడశిశువుబుట్టును- అనగా బహిష్టయైనతర్వాత పదునెనిమిదిదినములలో నేదేని దినములయందు భార్యాభర్తలుగలసిరేని ఆడబిడ్డయు సరిదినములయందుగూడిన మొగబిడ్డయును బుట్టును. మగబిడ్డగావలయునని గోరువాడు సరిదినములయందు భార్యతోగూడవలయును. రజస్వలయైననాల్గవదినమునకుతర్వాత పదునెనిమిదిదినములలోపల సరిదినములయందు భార్యతోరమించినయెడల. గుణరత్నమును. సంపదగలవాడును. ధార్మికుడును, విష్ణుసేవాసిరతుండునగు పుత్రుండుగలుగును. తరుచుగా నెనిమిదిదినములలోపలనే గర్భమును భరింతురు ఐదవదినమున ముఖ్యముగాతియ్యనిపదార్థములు భక్షించవలయును కటువగువస్తువులుదినుటయుచితముగాదు- భార్యాభర్తలుచందనము పుష్పము మొదలగు శీతవస్తువలనుధరించుకొని తమలముసేయుచు రమించవలయును, కూడుకాలమున అన్యోన్యాతిశయానురాగముగలవారై యుండవలయును, అట్లుగూడిరేని పురుషుని రేతమువల్లను, స్త్రీయొక్క శోణితమువల్లను, గర్భవతియగును- ఆపిండము శుక్లపక్షమునందలి చంద్రునివలె దినదిన ప్రవర్ధమానమగును- భార్యాభర్తలు మిగుల యనురాగముతోచేరినప్పుడు శుక్లము విశేషముగాపడెనేని మగశిశువును శోణితము అధికమాయెనేని ఆడబిడ్డయును పుట్టుదురు శుక్లశోణితములు సమభాగములుగాచేరెనేని నపుంసకుడగుశిశువు బుట్టును-గర్భవతియాయెనేని భార్యాభర్తలు కలిసిననైదుదినములలోపల కడుపులోగర్భకోశమందు బుగ్గయొకటిగలుగును. ఒకపక్షములోపల నదికొంత మాంసముచేతవృద్ధియగును- ఇట్లుక్రమముగ వృద్ధియగుచువచ్చును. ఒకమాసమున పంచభూతములయొక్క కూడికగలుగును. రెండవమాసమున చర్మమేర్పడును. మూడవమాసమునందువరములుశల్యములుబుట్టును. నాల్గవమాసమున వెండ్రుకలుకనుబొమలు రెప్పలుమొదలైనవిగలుగును. ఐదవమాసమున చెవులుముక్కు-తలమొదలగు అవయవములుబుట్టును. ఆరవమాసమునకుతుకయందంతములకు ఆధారమగుచిగుళ్లు నేర్పడును. ఏడవమాసమున మగశిశువుగా

నున్నయెడల మాంసపిండము. ఆదశిశువు గాకున్నయెడల అండరూపునగలుగును. ఎనిమిదవ మాసమున అంగాంగ సౌష్టవము చక్కగా గలుగును. ప్రాణమును గూడ ధరించును నవమాసములు పూర్తియగు కాలములో జీవుడు సుషుమ్నా నాడియందుండి- పూర్వజ్ఞానము గలవాడై పూర్వకర్మములను గురించి జన్మమెత్తుటకు చాలా చింతపడుచుండును. పదియవ మాసములో తల్లి గర్భమునుండి వెలుపడును. పంచభూతముల సంయోగముచే నేర్పడిన దేహమునందు పంచేంద్రియములు గలవు. పదివిధములగు నాడులుగలవు. ప్రాణము అపానము. వ్యానము. ఉదానము. సమానములనెడి పంచప్రాణవాయువులు గలవు. నాగము కూర్మము కృకరము దేవదత్తము ధనంజయములు లోనుగాగల దశవిధవాయువులు గలుగును. ఇదియునుగాక దేహము శుక్లము. మాంసము, శల్యములు, నీరు మెదడుకలు, నెత్తురు అనునట్టి ఆరుకోశములు గలిగియున్నది. నరముల చేత నేర్పరుపబడియుండు స్థూలశరీరమునందు తోలు ఎముకలు కేశములు. మాంసము గోళ్లు యనునవి పృథ్వీగుణములు, నోట్లో స్రవించెడు జలము మూత్రము శుక్లము చీము ఇవి అప్పుగుణములు ఆకలి దప్పి పాపము నిద్ర సోమరితనము ప్రకాశము ఇవి తేజోగుణములు, ఇచ్ఛ యు క్రోధము లజ్జ భీతి ఆశ యును తిరుగుట నడచుట కాలుచేతులు చాచుట నిశ్చేష్టముగానుండుట ఇవి వాయుగుణములు శబ్దము తలుపు వినెడి గుణము గాంభీర్యము యథార్థము ఇవి ఆకాశగుణములు చర్మము నేత్రములు చెవులు నాలుక నాసిక యీయైదును జ్ఞానేంద్రియములు ఇళ పింగళ సుషుమ్న గాంధారి మొదలగునవి దశవిధనాడులలో ముఖ్యములగునవి భోజనము జేయు పదార్థములన్నియు పైజెప్పిన వాయువుల చే ఆయా చోటికి చేర్పబడుచున్నవి- కడుపులో నుండు అగ్నియు- దానికి మీద జలము- ఆజలము నందు పైనతినెడి అన్నము మొదలగు పదార్థములు పోయి చేరును- ఆయగ్నిని వాయువు తన యొక్క చలనము వలన రగలజేయును. దేహమందు మూడుకోట్లయేబదిలక్షల రోమములు గలవు. ముప్పదిరెండు పండ్లు, ఇరువది నాలుగు గోళ్లు, ఇరువదియేడు కోట్లు గలవెంట్రుకలును గలవు. మరియు వేయిపలముల మాంసము- నూరుపలముల నెత్తురు- పదిపలముల చీము చర్మము పదిపలములు పండ్రెండు పలములు మజ్జయు. కఫము మూడు పలములు మలము మూడుపలములు- మూత్రము మూడు పలములును గలవు- గుడ్డు మొదలగు వస్తువులన్నియు శరీరమందుండును అరికాలు అతలమని చెప్పబడును చీలమండ వితలమని చెప్పబడును - మోకాలు సుతలమని వాడబడును. మోకాలికిని తొడకును మధ్యభాగము రసాతలమని చెప్పబడును- తొడ తలాతలమని పేర్కొనబడును- గుదము మహాతలమందురు. ము


ధ్వము పాతాళమని వాదురు. నాభిభూలోకమందురు కడుపు భువర్లోకమని చెప్పుదురు. హృదయము సువర్లోకమని చెప్పుదురు. భుజములు మహాలోకమని వాదుదురు ముఖము జనోలోకమని చెప్పుదురు నాసలు తపోలోకమని చెప్పుదురు శిరస్సు సత్యలోకమందురు. త్రికోణము మేరుపర్వతమందురు. అధఃకోణము మందరమందురు అధఃకోణమునకు కుడిప్రక్క కైలాసమందురు. ఎడమప్రక్క హిమవంతమందురు. పైతట్టు నిషధపర్వతమందురు. దక్షిణపుతట్టు గంధమాదనపర్వతమందురు ఎడమప్రక్క అరచేతిలో భాగమునందు రేఖ వరుణపర్వతమందురు. ఎముకలు జంబూద్వీపమందురు. మెదడు శాకద్వీపమని చెప్పుదురు హంసము కుశద్వీపమని వాదురు. నరములు క్రౌంచద్వీపమని చెప్పంబడును తోలు శాల్మలీ ద్వీపమని వాడంబడును. కేశములు ప్లక్షద్వీపమని చెప్పుదురు గోళ్లు పుష్కరద్వీపమని చెప్పబడును మూత్రము క్షారసముద్రమని చెప్పంబడును నీళ్లు పాలసముద్రమనంబడును. కఫము కల్లుసముద్రమందురు మజ్జ నేతిసముద్రమందురు ఉమ్మినీళ్లు చెరుకుసముద్రమని వాడంబడును. నెత్తురు పెరుగుసముద్రమందురు నోట్లో నూరెడు తియ్యనినీళ్లు మంచినీళ్ళసముద్రమని చెప్పుదురు. దేహమందు నాదబిందుచక్రములని రెండు చక్రములు గలవు. అందులో నాదచక్రమందు సూర్యుడుండును. బిందుచక్రమందు చంద్రుడుండును. కండ్లయందంగారకుడుండును. హృదయమందు బుధుడుండును. నాభిస్థానమున గురువుండును శుక్లమందు శుక్రుడుండును బొడ్డుయందు శనైశ్చరుడుండును ముఖమునందు రాహువుండును. పాదములయందు కేతువుండును మనుష్యదేహమునందు పదునాలుగులోకములును ఏడుకులపర్వతములును, ఏడు ద్వీపములును, తొమ్మిది గ్రహములును గలవు అని ముందే చెప్పితిని. వాటివాటియునికిస్థానములు గూడ తెలియపరచితిని. జీవుడు తల్లిగర్భమునందుండునప్పుడే ఆ జీవునికి ఆయుస్సు ఇంతయనియు, విద్య యింత మాత్రమనియు సుఖము యింత మాత్రమనియు, రోగమింతయనియు బ్రహ్మ యేర్పరుచుటయు గాక. ఫలాని కాలమున ఫలానిచోట, ఫలానివిధముగా జచ్చునని యిదియు గూడ విధినాథునిచే విధింపబడును, ఈ హేతువుచేత నే మంచి విద్యయు భోగత్యాగములో నగునవి గలుగుటకై ముందటి జన్మమునందే మంచి పూజ జేసియుండవలయును. పూర్వజన్మమునందు జేసిన పుణ్యపాపఫలమును ఈ జన్మమందు అనుభవించుననుటకు యెంతమాత్రము సందియము లేదు. లోకములకు క్షేమము గోరి యివన్నియు నీకెరుకగ జేసితిని. ఇంక యేదేని కోరదలచియున్న యెడల అడుగుము॥

(౯)

౨౧-వ అధ్యాయము.

——(*) యమలోకనిరూపణము యమయాతనలును. (*)——

సూతుండు శౌనకాదులతో నిట్లనియె. తపోధనులారా! గరుత్మంతుం డు నారాయణునిజూచి యిట్లనియె జగద్రక్షకా! యమపురమెచ్చట యున్నది? ఆలోకమునకు నేవ యెట్లుబోవును? ఈ పాపములు లేబడిన తెల్పవె యనినవానికి నారాయణ దేవుండు యిట్లనియె- గరుడుడా! ఈవిషయములన్నియు మును నే చెప్పితిని యమపట్టణమునకు బోయెడి దారిలో కొంతత్రోవ రాగికరిగిపోసిన యెడల యెల్లుపాటునో ఆరీతిగ పాటుచుండును, మఱికొంతమార్గము ముండ్ల చేత నిండియుండును. కొంతత్రోవలో మండుచుండెడి కొరుఖలుప సేషముగా నుండును అపైని కొంతదారి సహింపుట కలవిగాని శైత్యమయముగా నుండును యమలోకమునందుండి భూమికి యెనుబది యారువేల క్రోశములని మున్నే వర్ణింపబడియె పాపకర్ముండగు నుండెడు జీవుండు యింతనిడివిమార్గము బోవునపుడు త్రాగుటకు నీరును, నిలుచుటకు నీడయును లేక మహాకష్టములు బొందును మహాత్ములకు యమపురము గాని దానిమార్గము గాని మహాభయంకరముగ నుండునని మును నే జెప్పితిని. మఱియు యమపురమందలి సౌఖ్యములు నెఱిగించెదవినుము ఆపట్టణము దక్షిణదిశకును నైరుతిదిశకును మధ్యనుండును, అది వజ్రవైడూర్యగోమేధికాది మణిమయము గనుండును మఱియు దేవతులకును రాక్షసులకును జయించుటకు శక్యము గాదు. యమపురము చచ్చౌకము సూరామడవిరివిగలదిగానున్నది? అందనేక మేడలు గలవు ఆమిద్దెలు గవాక్షముల చేతను, ముత్యములతోరణముల చేతను మరకత వేదికల చేతను, పెక్కాకుల చేతను అలంకరింపబడియుండును ఆపురమందొక దివ్యమంటపము గలదు. అది పదియామడ వైశాల్యము గలదిగానున్నది వజ్రముల చే జేయబడిన స్తంభములు గలదిగా నున్నదియందు నిరంతరము మలయమారుతము వీచుచుండును ఆటలకు పాటలకుయు నికిపట్టైనదిగా నుండును ఆసభామంటపమునందు యమధర్మరాజు కొలువు దీరియుండును భటులందొక వైపున హస్తములు రెండు చేర్చి నమస్కరించువారై యుందురు రోగములన్నియు నానావిధములగు భయంకరములైన రూపములతో ఒకప్రక్కనని లిచియుండును యముని గృహమునకు ప్రకటనచిత్రగుప్తునిగృహము గలదు ఆగృహము ఇరువదియామడ వైశాల్యము గలదిగా నున్నది అదియును వైడూర్యము అలవిగాని నానావిధాలంకారములు గలదిగా నుండును అందు యొక సభామంటపము గలదు ఆమంటపమున చిత్రగుప్తుడు కొలువైయుండును అందుండి ప్రతిజీవుండు జేయు పాపకర్మములను వ్రాయుచుండు



నుచిత్రగుప్తునియింటికి తూర్పుశాలనొప్పికెను స్ఫోటకమునకును వాసగృహ ముగలదు పడమరతట్టు అజీర్ణరోగమునకు వాసగృహముగలదు. ఉత్తరమున అనుచికడుపునొప్పులు వాసము జేయుచుండును. ఆగ్నేయ మూలయందు మూర్ఛరోగమునకు వాసగృహము నైఋతిదిక్కున అతిసారరోగము వసించును. వాయవ్యభాగమున సన్నిపాతరోగమునకు గృహముగలదు. ఆయాభాగములయందాయారోగములు వసించుచు యమునియాజ్ఞ ననిరీక్షించుచుండును ఓవైనతేయా! యమునిగృహమునకు దక్షిణమైపునందొక గొప్పమైదానముగలదు అందు యమభటులు పాపులను బట్టి బాధ బెట్టుచుందురు. కొంతమందిని కుదియలచే మోదెదురు కొందరినికత్తులచే నరుకుదురు. కొందరిని పారలతో చెక్కుదురు కొందరిని గానుగలాడుదురు కొందరిని యినుపబడియల గ్రుచ్చినిప్పులలో కాల్చెదరు మరియు రాగిలో పురుషప్రతిమయు స్త్రీప్రతిమయు జేయించియుందొక ప్రదేశమునందు నిరంతరము నిప్పులలో రగలబెట్టియుందురు ఇతరుని భార్యతో రమించినవారిని గనగనకాలుచుండు ప్రతిమతో రమించుమనితొందర జేయుదురు తన్నునమ్మి తనయందతి ప్రీతిచే సకల భాగ్యములు తనశక్తికొలది దెచ్చి యిచ్చుభర్తను మోసపుచ్చి యితరపురుషునితో సంతోషముగ సుఖమనుభవించిన స్త్రీని కాలియుండు పురుషప్రతిమను కౌగిలించుకొనుమని తొందరపెట్టి యా ప్రతిమను చేర్చెదరు పరస్త్రీపరపురుష సంభోగము జేయుజీవులకు గలుగు యమప్రాప్తసుఖము లేవియు నుండదు. ఇట్టి కఠినశిక్ష గలదని తెలిసియు స్త్రీపురుషజాతులు సన్మార్గవర్తులై యుండుట మిగుల దుర్లభముగానున్నది మఱికొందరు పాపులను చెఱుకుగానుగలందు చెరుకుగడలను వలె గానుగలాడుదురు. కొందరిని నరకకూపములో వైచి పాతాళమునకు అంగత్రొక్కుదురు ఋణపాతకులను శోధించి కొరడలతో నడతురు. పాపకర్ములు కాలునిచే పొందెడు బాధలను జెప్పుటకును వినుటకును మహాకష్టముగా నుండును ఒకమానవుండు ధర్మాత్ముడనియు పాపుడనియు పుణ్యాత్ముడనియు స్వర్గలోకవాస యోగ్యుడనియు వాడుండెడు రీతియే తెలుపును. దానధర్మము జేసిన వాడే స్వర్గము జెందును. కావున నవశ్యము ధర్మమాచరింపవలెనని జెప్పెను॥

౨౨-వ అధ్యాయము.

—— * అశౌచము. * ——

వైనతేయునకు స్వర్గలోకాధిపతియగు నారాయణుండిట్లనియె, అట్లు సూతుండు శౌనకాదిమహామునులకు జెప్పె గరుడుడా! మరికొన్ని విశేషములు జెప్పెద వినుము. మానవుండు కతముగనుండు తపము జేయుటవలన తనము

త్రేతాయుగమున శ్రీమన్నారాయణుని పాదారవిందములయందు భక్తి కలిగి యుండుట సకలశ్రేయము ద్వాపరంబున యజ్ఞము జేయుట మేలు. కలియుగంబున దానము చేయుటచే సకలశ్రేయములు గలుగును. గృహస్థాశ్రమమునందుండువానికి కొన్ని నడతలు గలవు. అవియన గాస్థల ప్రతిష్ఠ వన ప్రతిష్ఠ కూపతటాకాదుల ప్రతిష్ఠ, అన్నదాన ప్రతిష్ఠ మొదలగునవి జేయుటయు. అతిథి అభ్యాగతులఘ్రాణించుటయునే, మేలైన ధర్మములగును గృహస్థుడు తన దాయాదులు గతించినవారలకు వాసోదక తిలోదకములు విడువవలయును. పితృదినములయందు తర్పణము జేయవలయును. అట్లు జేయుటచే నాయుదకమును పానము జేసి యామృతినొందిన జీవుడు తృప్తుడగును, మృతినొందిన దినము మొదలుకొని మూడు దినములు వరుసగా రాత్రులయందు మూడు చిన్నరాళ్ళకు దారములు జుట్టి పాల్గుత్రోవలు జేయుచోట పారవేయవలయును. సంచయనానంతరము మృతినొందినవానికి దాయాదులందరు వాసోదకతిలోదకముల్విడువ వలయును బ్రాహ్మణులకును రాజులకును వైశ్యులకును యీమూడు జాతులవారికిని శూ [illegible], బ్రాహ్మణులకును రాజులకును కోమటి జేయ [illegible] బ్రాహ్మణుడు బ్రాహ్మణజాతి వా [illegible] శూద్రశవముతో [illegible] అట్టి బ్రాహ్మణుడు మూడు దినము [illegible] దక స్నానము జేసిన పరిశు [illegible] దూరదేశము [illegible] నిరంతరము హో [illegible] పదిదిన [illegible] నాపదిది [illegible] అట్లు జేయక త్యాగము జేసిన మొ [illegible] మిగులవగసుండును [illegible] ఫలమునిచ్చును. [illegible] దానిఫలము వారి [illegible] దానము [illegible] కారము దానిఫల [illegible] మూడు దినములు [illegible] మొదలు ఆరో దినము వర [illegible] ఏడవ దినము మొద

లుతొమ్మిదవదివసమువరకు మూడుదినములుఆకాశములో సంచరించుచుండునుపదియవదివసమున తనగృహమందువాసముజేయుచుండును మొదటిదినముమూడవదినము, ఐదవదినము, ఏడవదినము, తొమ్మిదవదినము నవశ్రాద్ధములుజేయవలయును. మొదటిదినమున శిలనాటిన చోటనేపదిదినములవరకు తర్పణము విడువవలయును, బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రులలోనే యే జాతికియెన్నెన్నిదినములు ఆశౌచమాచరింపవలయునని శాస్త్రమునందు విధించియున్నదో అన్నిదినములవరకును, పిండముబెట్టడముతర్పణముజేయడము తప్పకనాచరించవలయును. ఏదినమునగతించెనో ఆదినమందు ప్రతినెలలోమాసికముతప్పకపెట్టవలయును. పదునొకండవదినమునందు పంచభక్ష్యపరమాన్నమువండించి నాలుగుసంధులయందును వేసిస్నానమాచరించునది. అతిదుఃఖిగానుండిమృతినొందినమానవునకు ఏకోద్దిష్టశ్రాద్ధముచక్కగాజేయబడెనేనిమృతినొందినవాడు సంకటములనుబాసిసుఖపడును. ఆఏకోద్దిష్టమును రాజులుపండ్రెండవదినమందుజేయవలయును. మూడవజాతివారుపదునేడవదినమందేకోద్దిష్టమునుజేయవలయును. శూద్రులలోబిడ్డబుట్టిననాశిశువుతలిదండ్రులొకమాసము జాతాశౌచమాచరింపవలయును. తలిదండ్రులుమృతినొందినయెడలగూడ యొకమాసమున్మృతాశౌచమాచరింపవలయును. కొందరుపైజెప్పినయాశౌచములవిధి పదునైదుదినములవరకేయుందురు. శూద్రుడుమాత్రము పదునైదుదినములలోపల నేకోద్దిష్టశ్రాద్ధముజేయరాదు. మృతినొందినవానికిదశరాత్రజ్ఞాతి అట్టికాలమునదేశాంతరముబోయియుండినమూడుమాసములలోపలయెప్పుడువిన్ననుమూడుదినములుఆశౌచమాచరింపవలయును. మూడుమాసములు మొదలుఆరుమాసములలోపల యెప్పుడువిన్ననురెండున్నరదినమాశౌచమాచరింపవలయును. ఆవలసంవత్సరాంతములోవినెనేని యొకదినము సూతకమాచరింపవలయును. ఒకవర్షమునకుతర్వాతవినెనేని స్నానమాచరించినంజాలును. ఈవిధినాల్గుజాతులవారికిసమానము. గరుడుడా! శయ్యాదానముసర్వోత్తమమనిమునుపే తెలిపితిని. ప్రతివాడును తానుబ్రతికియుండుకాలముననే శయ్యాదానముజేయనగును. అదెట్లనగా! మంచికొయ్యలతోమంచముచేయించవలెను. దానినిబంగారుచేతను, వెండిచేతను పూతపూయించవలయును. ముత్యాలహారములచేతను, పుష్పహారములచేతను, ఆమంచమునుఅలంకరించవలయును. పరుపులుదిండ్లుమొదలగునవిదానిపైవైచిశృంగారించవలయును. దీపపుశెమ్మె, వక్కాకుతట్ట, గంధపుగిన్నెమొదలగువాటతోసలంకరింపవలయును. మఱియు స్త్రీపురుషులుపయోగించదగ

నసకలవస్తువులతో నలంకరింపవలయును - తాగుటకు తామ్రపాత్రముతో శు
ద్ధోదకము నుంచవలయును- అనంతరము నవగ్రహములను పూజించి - ఉమామ
హేశ్వర, లక్ష్మీనారాయణులు యీ దానముచేత తృప్తులుగావలయునని చెప్పి,
శ్రేష్ఠుడును, కుటుంబియునగు బ్రాహ్మణునకు దానమివ్వవలయును- నా బ్రా
హ్మణుని తృప్తుని జేసి ప్రదక్షిణనమస్కారములాచరించి పంపవలయును॥

౨౩-వ అధ్యాయము.

* ధనిష్ఠాపంచకవిషయము. *

అక్కథకుండు శౌనకాదులతో నిట్లనియె. మునీంద్రులారా! నాగాంత
కుండు నారాయణపదపంకజమకరందబిందు సందోహాస్వాదియై దేవా! ఏకో
కరంప్రశ్న జేయుచున్నాను- దానిని నాకు సవిస్తరముగ నెఱుంగ జెప్పవేయనిన
వానికి శ్రీకృష్ణుండిట్లనియె. నీవడుగు విషయమునంతయు సవిస్తరముగా జెప్పెద
నదు వినుమనగా పన్నగాశనుండు! దేవా! తల్లితల్లియు, ఆబిడతల్లియు, అపెతల్లి
యు, మాతృవంశమునకై జెప్పవలయునుగాని, పితృవంశమున తాతయు, ముత్తా
తయు, మరణించు తాతయు మొదలగువారు బ్రతికియుండునపుడు తల్లిగాని, లేక
తండ్రిగాని మృత్యువువాతబడిరేని వారిపిండమును నెవరిపిండముతో చేర్చవల
యును. అనియడుగ ఖగేశ్వరునకు ఖగవాహనుండిట్లనియె- నాగాంతకా! మా
తృవంశమునగాని, పితృవంశమునగాని, బ్రతికియుండువారికన్నను ముందు మరణించు
తండ్రిమును వారితో చేర్చవలయును. పిండమును భుజించువారు మువ్వురు, ధ్యాసకు
లు మువ్వురు, లేఖకులు మువ్వురు, పిండము వేయు పంక్తియందొచ్చువాడు ఒకడు
మొత్తమునకు పదుగురగుదురు. తండ్రివంశమున పదుమందియును, తల్లివంశము
న పదుగురును నిరంతరముందురు. ఒకడు గతించి పితృవర్గములో చేరగానే నాల్గ
వ తాత మొదటి ధ్యాస సంజ్ఞగును- మూడవ ధ్యాసకుడు మొదటి లేఖకుడగును.
మూడవ లేఖకుండు పంక్తియందొచ్చువాడగును. ఇటువలె పంక్తియం
దొచ్చువాడు తిరుగా రాకుండానికి [illegible]. తండ్రికి మూడు శ్రాద్ధము
లొల్లెనని సంతసించి యా పుత్రునకు పుత్రసంతానము నిచ్చును. [illegible]
వు మొదలగువారు [illegible]. శ్రాద్ధములు పెట్టుటలు [illegible] మా
త్రముగాను, చేసిననాని [illegible] ఫలము [illegible]. ధనిష్ఠ మొదలు రేవతి వరకు
నుండు [illegible] ధనిష్ఠాపంచకము [illegible]. ఈ నైదు నక్షత్రముల
లో జచ్చినవానికి [illegible] అగ్ని [illegible]. అనంతరము [illegible]
గడచిన వెనుక సంస్కారాదిక్రియలు [illegible], ఈ పద్ధతి కొందరియభిప్రాయ
ము [illegible] వెనుక దహనము [illegible]. కావున



మరణమునొందినశవము



పరపురుషునిచేరిన పతి.


తత్త్రిమేధదహనాదిక్రియలు జేయవలయును. ధనిష్ఠా పంచకమందు గతించినవా
డు, వారణాస్థిను శాస్త్రమునందు చెప్పబడినప్రకారము కొన్ని క్రియలు అధిక
ముగా జేయవలయును. పైజెప్పినపంచకములోనినక్షత్రములయందు ఏనక్షత్ర
మందైనను గతించినవారు స్వర్గస్థులగుటదుర్లభము కావున కొన్నికర్మలు అధిక
ముగా జేయవలయును. తిలదానము గోదానము భూదానము హిరణ్యదానము
మొదలగునవి యధికముగా జేయవలయును. ధనిష్ఠాపంచకమునమృతినొందిన
వానికి శాస్త్రోక్తముగా కర్మయధావిధిగా జేయనియెడల కర్తకు చేటుగలుగును.
ప్రేతనుద్దేశించి చేయబడు శ్రాద్ధమునందు బ్రాహ్మణాశీర్వాదము, వారిచుర
స్తుతమని దీవించుటయు, జంటదర్భలు, ప్రణవము, హోమము, ఉచ్ఛిష్టమును,
కాలభైరవుడు తాకగూడదనువిధియు, పితృశేషభోజనము, వికిరాన్నము, స్వ
ధాయని చెప్పుట, వాత్యశబ్దము తోడు చెప్పడము, ఆవాహనము, నమస్కా
రము, బ్రాహ్మణులను పొల్లవరకు వెంబడించడము, ప్రదక్షిణము, ఆచారాను
సారముగ పుత్రముబెట్టుట, పూర్ణాహుతిచేయుట, ఏకోద్దిష్టమునీపదునేఁమి
దిజేయనకర్హంలేదు. మహాధత్వము చేనొకవేళవీటిని జేసినను కర్తనరకప్రాప్తు
డగును, చచ్చినతోడనే కాళ్లు చేతులు కట్టవలయును. దేహబంధువులందరుయా
శవమును గాచుకొనియుండవలయును- ఒకయూరిలో శవము బడెనేని దానిని భ
స్మము జేయువరకు నాగ్రామస్థులు అన్నపానాదులుముట్టగూడదు. అట్లుగాద
నభోజనము జేసిన నది మాంసతుల్యమగును. నీరుపానము జేసిన నది నెత్తురుతో
సమానము- తాంబూలము చేయకూడదు- పలుదోమరాదు- శవనుగుయూరి
లోనుండుకాలమున భార్యాభర్తలుసంగమించగూడదు- అట్లు జేయుదురేని
మిగుల చెడుగు గలుగును॥

౩౪- వ అధ్యాయము.

(*) ప్రాయోపవేశము. (*)

సూతుండునైమిశారణ్యవాసులతో నిట్లనియె- మునిశ్రేష్ఠులారా! గన్న
గాశనుండు భగవంతునిగని ఓజగదీశా! ప్రాయోపవేశము జేయుట శ్రేష్ఠమని
చెప్పుదురు- ఏకారణముచే నది శ్రేష్ఠము? పుట్టినది మొదలు సకల సౌఖ్యముల అ
నుభవించుచుండి, తనకు కావలసినవారితోగూడ చేరియుండుమిట్లు వదలి మహా
స్థలములయందు చావవలయుననిపోయియుండురే? అట్లు పుణ్యక్షేత్రములయం
దు జీవము విడుచుటచే ఫలమేమి? యాత్ర జేయవలయునని యిల్లువిడిచి కొంతదూ
రము బోయి దారియందు మృతిబొందినవానికేమి ఫలము గలుగును? సన్యసించిన
వాడు ఆ యాత్రను సన్యాసములను వదలెనేని యేగతి జెందును? ఈవిషయములన్ని

యు తేటపడ జెప్పఁగోరెదనన జగద్రక్షకుఁ డిట్లనియె- ఏమానవుఁడయినను ఆహారాదివ్యవహారములను విడిచి, దర్భాసీనుఁడుఁ గొని నిరంతరము నాపేరును మనమున ధ్యానించునో వాఁడు నాసాన్నిధ్యమున స్వర్గభోగములనుభవించుచుండును- పైఁజెప్పినరీతి నిష్ఠతో నుండుట ప్రాయోపవేశమనఁబడును. ఈహేతువు చేత నేయిది శ్రేష్ఠము- ఎవ్వఁడయినను ప్రాయోపవేశనిష్ఠయందు యెన్నిదినములు జీవించియుండునో అన్నిదినములు నతఁడు ఒక్కొక్కటికి ఒకయజ్ఞఫలమును భవించును- బహువగురోగములచేత పీడింపబడినవాఁడయినను, జీవమానందన వ్యాపదిచావవలయునని యెంచినవాఁడయినను ప్రాయోపవేశము జేసిన న్నా ధ్యానించి మృతిజెందినచో వానికి ముక్తిగలదు- ప్రాయోపవేశము జేసి యుండి నతఁడు మరలి సంసారము మీఁదఆశగలవాఁడాయెనేని అట్టివాఁడు బ్రాహ్మణులచే ప్రాయశ్చిత్తము బుచ్చుకొని ధర్మమార్గమునందు నటించుచుండవలయును- సన్యసించి ఆయాశ్రమధర్మములను తప్పక జరుపుచుండి కాలధర్మమునొందువాసవ్యుఁడు, ఆశ్రమము పుచ్చుకొన్న దినము మొదలు మృతినొందుదినము వరకు బ్రతికియుండిన దినములు ఒకంటికి రెండుయాగముల ఫలము బొందును- రోగపీడితుఁడైజీవాపేక్షవదలి సన్యాసము బుచ్చుకొని వ్యర్థముగ విడిచి వెనుక సంసారమందు అపేక్షగలవాఁడైతిరుగనేని అట్టివాఁడు మహాపాతకములు చేసినవాని ఫలమును బొందును- వానికంటె పాపాత్ముఁడెవ్వఁడును లేఁడు- వాని ముఖము జూచినవానికిఁగూడ మహాపాతకములు గలుగును- ఇట్టివారొ భిక్షులు మొదలగువారిని విడిచి నిరంతరము తీర్థయాత్రలు జేయువాఁడెవఁడో ఆతఁడు బ్రహ్మాదులి దేర్తురు. తీర్థయాత్రార్థమై కొంతమార్గము చని మధ్యలో మృతినొందెనేని వానికి స్వర్గసుఖము గలుగును- యాత్రార్థులను సహాయులను చెఱచువాఁడు పాపుడు. విఘ్నసంబంధముగువాఁడెలవాని గాపాడువాఁడు- పుణ్యక్షేత్రమున మృతినొందవలయునని బహుకాలము అచ్చటనే సద్వర్తనుఁడై యుండి గ్రహచారబలముచే వేరొకచోటికి యీడ్చుకొనిపోఁబడి అచ్చట గతించెనేని, అట్టివాఁడు మరుసటిజన్మమందు కాశీతీర్థవాసుఁడై పుట్టును. అంతట బ్రాహ్మణుఁడై, నీతిమంతుఁడై, పాపరహితమగు బుద్ధిగలవాఁడై, భగవద్భక్తిగలవాఁడై వేదశాస్త్రపారంగతుఁడై, వివేకవంతుఁడై పుట్టును- కొంతకాలమచ్చట నుండి అనంతరము స్వర్గలోకవాసుఁడగును- ఫలాని సుక్షేత్రమునకుబోయెదను- అందునివసింతును- తిరిగిరాను అని చెప్పి సద్బ్రాహ్మణులయొద్ద సంకల్పము జేసినపిమ్మట కొన్నిదినములచ్చట నుండి తిరుగ గృహమునకే రానేని వాఁడు మహాపాతకుఁడగును- అట్టివాఁడుగూడ ప్రాయశ్చిత్తము జేసికొనవలెను- అంత్యకాలము నందు ఏదైననొక సుక్షేత్రమునందు నివసించి అచ్చ



౫ వా క్షేత్రము

టనే ప్రాణము విడువవలయునని తలచి కొంతమార్గము నడచి మధ్యే ప్రాణము విడిచెనేని అట్టివానికి అడుగునకొక గోదానఫలము లభించును. పైజెప్పినట్టి యభిప్రాయముతోనే కొంతమార్గము పోయి యెట్టి అభ్యంతరముచేతనయినను వెనుకకు తిరిగివచ్చెనేని అట్టివాడికి అడుగుకొక గోహత్య సంభవించును. ఇంటియందుండునపుడు యెవడుగాని విశేషదోషములు జేసెనేని అట్టివాఁడు తీర్థయాత్రలు జేయుటచేతను, హరిభక్తులను గౌరవించుటచేతను, దేవతారాధన జేయుటచేతను నిర్దోషుండగును. ఎవడుగాని పుణ్యక్షేత్రములు జూచుటకై పోయి యందు పాపములు జేసెనేని అట్టివాడెచ్చటికేగినను నిర్దోషిగానేరడు. ఇదిగాక మఱికొన్ని విశేషంబులఁ జెప్పెద వినుము. లోకమందు అన్యులకుపకారము జేయుటకంటె తలిదండ్రులకును సోదరసోదరీజనంబులకును తనవల్లనయిన సహాయము జేయుట మిగుల శ్రేష్ఠమగును. తండ్రికి వలయు పదార్థములు కొమారుఁడిచ్చెనేని, సాంగాధ్యాపకుఁడును, మంచినడవడిక గలవాఁడునగు నొక ముసలిబ్రాహ్మణునకు కోరినవిచ్చిన దానికి నూరంతల ఫలమును బొందును. అట్లే తల్లియెడల నడుచుకొనెనేని వేయింతలధిక ఫలముగలుగును. తోడబుట్టువడుచు విషయమున అట్లు జేసెనేని లక్షపాళ్లధిక ఫలము గలుగును. అన్నదమ్ములు కోరినదిచ్చెనేని వానికి గలుగు ఫలమునకు మితిలేదు. ప్రయాసపడి తాను స్వధాగా సంపాదించిన సొమ్ము సత్కర్మములయందు సెలవుజేసెనేని వానికి విశేషపుణ్యము గలుగును. ఎవడుగాని మృత్యువును మరచి శరీరమును పోషించగూడదు. వస్త్రభూషణాద్యలంకారములచే నెల్లప్పుడు సంతోషము జెందుచుండుటచేఁ ప్రయోజనము లేదు. అట్టివానిని యముడు పరిహాసము జేయును. విశేషముగ ద్రవ్యమును గూర్చుటవల్లగాని, భూమిని సంపాదించుటవల్లగాని ఫలము లేదు. దానధర్మములు లేని ధనార్జనయు, ప్రయోజనము లేదు. అట్లుగూడబెట్టువానిని గని ధనదేవతయు భూదేవతయు పరిహాసము జేయుదురు. అదెట్లనగా లోకమందొక స్త్రీ తాను పరపురుషునిగూడి కనినబిడ్డను, తనయజమానుఁడు యెత్తుకొని ముద్దులాడుచుండగాజూచి అయ్యో! వీడంత వెఱ్ఱివాడెవడును లేడు. తాను అలసి శ్రమపడి కన్నట్లు తనకు బుట్టినవాడని ముద్దులాడుచున్నాడె అని అనుకొనిన తనభార్య నవ్వినదానిని చూచి తాను జేయు కార్యమునకు తనభార్య నవ్వుచున్నదని వాఁడు తలచి తను జేయు కార్యమును వడిగా జేయును. అట్లాగే ధనము వృద్ధియగుట జూచి వీడు మఱికొంత చేర్చును. భూమియును ధనమును యెవనికిగాని స్వంతముగాదు కొన్నిదినములొక తావునుండును. వాఁడు దానధర్మములు లేక నికృష్టుడుగానుండెనేని అచ్చోటు వదలి వేరొక తావునకు బోవును. లోకమునందట్టి సంభవములు

మంచము లనేకములు నిచ్చును. భూమిగాని ధనముగాని, సద్బ్రాహ్మణునకు దానముగా నిచ్చిన దేని, అధికమును భూమియును మిగుల సంతసించును. భూదానము చేసినవాడును, పంచాగ్నిమధ్యమున తపము జేసినవాడును, గోయజ్ఞము జేసినవాడును, యుద్ధమునందు వెనుకకు రానివాడును, మాతాపితరుల యాజ్ఞ మీరనివాడును పవిత్రుడగుచు స్వర్గసుఖముల ననుభవింతురు॥

౨౫-వ అధ్యాయము.

నిత్యశ్రాద్ధము.

కథకుడు శౌనకాదులతో నిట్లనియె. ఓ మునిశ్రేష్ఠులారా! వైనతేయుడు శ్రీమన్నారాయణుని జూచి జగద్రక్షకా! నిత్యశ్రాద్ధ మేరీతిగా జేయవలయును? ఇది నాకు సవిస్తరముగా జెప్పవేడుచున్నాను నాకెంతేని కుతూహలముగా యుండును. సర్వసాక్షియగు వాసుదేవుం డిట్లనియె. దినదినమును నొక బ్రాహ్మణునకు తృప్తిగా భోజనమిడవలయును. అనంతరము నొక పళ్లెపాత్రయందు అన్నము నిండుగా నించి నొక యోగ్యుడగు బ్రాహ్మణునకు దానమివ్వవలయును. ఈరీతిగా నిత్యదానము చేయుటవలన స్వర్గమును పొందినవాడై సంతుష్టుడగును. జీవించియుండ ప్రతిదినము జేయుటకు శక్తిగానొక సంకల్పదానము బట్టియును గాక్షనతో నియమము వొట్టి బాధలులేక, లక్ష్మీప్రాప్తి గలిగి సుఖముగ నాయువు పూర్తిగా బోయి చేరును. దీనిచే పితరులు సంతృప్తులగుదురు. మృతినొందిన పండ్రెండవ దినమునందు సంకల్పపూర్వకముగా పండ్రెండు పాత్రల దానము చేయవలయును. మిగుల శక్తి గలవాడు నీటితో నిండిన కలశదానమును, శ్రీమన్నారాయణునకు ప్రీతిగా నొక కలశదానమును, చిత్రగుప్తునకు నొక కలశదానమును చేయవలయును. గరుత్మంతుడు మరల నిట్లు ప్రశ్నించెను జగద్గురూ! మోక్షము గాని స్వర్గము గాని సంప్రాప్తమగు నెట్లు? స్వర్గ మోక్షములు రెండును నే కార్యము జేయుటచే గలుగును? తెల్లముగ వివరించి చెప్పవేడుచున్నాను. తత్కాలమున దేవుం డిట్లనియె. వినుము గరుడా! మోక్షదాయకములగు నయోధ్య, మధుర, మాయ, కాశి, కంచి, అవంతిక, ద్వారకావతి యను యేడు పట్టణములలో నేయొక దానియందు జన్మించినవాడు ముక్తిచెందును. మఱియు సన్యసించి మృతిజెందినవాడు మోక్షమందును. దైవభక్తియోగమున మృతిజెందినవాడును మోక్షమందును. భగవంతుని ధ్యానించుచు నే ప్రాణము విడచినవాడును మోక్షమందును. సాలగ్రామపూజ జేయుచు మరణించినవాడు వైష్ణవభక్తితో నుండువాడును గూడ మోక్షము జెందుటకు సందియము లేదు. బృందావనము వేయువాడును, దానిని పెంచువాడును, నిత్యము బాగుగా

డసద్భక్తితోనుండు వారివలనే మోక్షార్హులేరు. పశువులకును, బ్రాహ్మణులకు ను, బాలులకును, తకెట్టనోకులేనిజంతువులకును, ఆపదవచ్చినప్పుడు తనజీవము విడుచునంతటిప్రయత్నముతోనైనను, తప్పించువాఁడు స్వర్గమునకు పోవును. శ్రీరంగము, కాశీ, కురుక్షేత్రము, భృగుక్షేత్రము, ప్రభాసతీర్థము, కాంచీపుర ము, పుష్కరతీర్థము, భూతేశ్వరము, వీనిలోజచ్చినవాఁడు ముక్తిఁజెందును. ఎని మిదేండ్లకన్యకను పెండ్లాడినవాఁడును, వేదములుశాస్త్రములు జదివిన వాఁడును, కన్యాదానము, భూదానము, గోదానము, గృహదానములోనగుదా నములుజేసినవాఁడును, సాలదానము జేసినవాఁడును, గజదానము జేసినవాఁ డును ముక్తిఁజెందుదురు. పాడుబడిన బావులు, గుంటలు, కోనేళ్లు, తటాకములు మొదలగునవి బాగుజేయువాఁడును స్వర్గముజెందును. గృహదానము జేయు వాఁడు మూఁడుకోట్లయేబదిలక్షల దివ్యవర్షములు స్వర్గమందుండును. ప్రతిసం వత్సరము బ్రాహ్మణులకు అన్నదానము జేయువాఁడు స్వర్గముఁ బొందును॥

౩౬-వ అధ్యాయము.

— — * ఆశౌచవిచారము. * —

సూతుఁడు శౌనకాదిమహామునులంగనియిట్లనియె. తపోధనులారా! ఆ వలగరుత్మంతుఁడు జగత్కర్తుకుండగు వాసుదేవునిఁగని ఓజగద్వల్లభా! ఆశౌచ మననెట్టిది? దానిని నాకుఁ దెలుపుమనఁగ నాతనికిలోకరక్షకుఁడిట్లనియె. బ్రాహ్మణజాతివారికిబిడ్డఁబుట్టినను లేక వారియిండ్లయందొకరు మృతినొందిన ను దాయాదులుపదిదినములు ఆశౌచము నుండవలయును ఆశౌచముతోనుండు కాలమున దేవతారాధనయు, ఉపోశనము మొదలగుకర్మలు జేయగూడదు. ఆ శౌచమాచరించియుండువారి గృహమునందెవ్వరుభోజనము సేయరాదు. అ గ్నిలోబడిచచ్చినవానికిని మృగములచే జంపబడినవానికిని పరదేశమునబోయి మడి సినవానికిని శాస్త్రోక్తముగకర్మ జేయుటకూడదనిముందే తెల్పబడినది. కాఁబట్టికర్మ ము ఆరంభించినదినము మొదలు ఆశౌచముండవలయును. పైజెప్పినరీతిని మృతి నొందినవానిని గురించి చచ్చెనని వినగానే స్నానము మాత్రము జేయవలయును. రాజులకును, తపస్వికిని, యజ్ఞము జేయువానికిని, దీక్షకాలములో వారి దాయాదు లలోనెవ్వరైన మృతినొందిన ఆశౌచమాచరింపపనిలేదు. వారుకన్నెంట్లికి మాత్రము పదిదినములు ఆశౌచముండవలయును. తండ్రిజచ్చినయెడల స్నాన మాచరించినఁజాలును. ఇదికొందరియభిప్రాయము. వివాహదీక్షయందుండు నప్పుడును, యజ్ఞదీక్ష నందుండనప్పుడును, ఏదేని దేవతాకార్యము జేయుటకై కంకణముధరించియుండనప్పుడును, ఆశౌచము సంభవించెనేని, అట్టివారాచ

రింపఁబనిలేదు. ఒకయాశౌచమును ఆచరించియుండునపుడు మఱియొకయాశౌచముసంభవించెనేని రెండవతూరిసంభవించినది మొదటిదానితోఁగూడ వెళ్ళిపోవును. ఈవిధి దాయాదులకుమాత్రమేయగును. ఆశౌచమునకు పూర్వము బ్రాహ్మణులకు నేదేనియివ్వదలచియుండునప్పుడు ఆశౌచము సంభవించిననియ్యవచ్చును. అట్టిదానమును భూదేవులుగ్రహించుటవలనదోషములేదు. గోసంరక్షణచేయునెడలను, స్త్రీలనుకాపాడువిషయమందును, రణరంగమందును నెవడుగానిమృతిపొందెనేని వానితోఁగూడియుండువార లొకదినముమాత్రముఆశౌచమాచరింపవలయును. కొందరియభిప్రాయమందు స్నానమాచరించినఁజాలును॥

౨౭-వ అధ్యాయము.

—— ❋ దుర్మరణమునొందినవారికికర్మవిధి. ❋ ——

సూతుండు ఋషులంజూచి తపోధనులారా! వైనతేయుండు వాసుదేవునిఁగాంచి దేవా! దుర్మరణముపొందినవానికి యేగతిగలుగును? వానికి నేరీతిగా కర్మజేయవలయును. ఈవిషయములు తేటబడఁజెప్ప వేడుకొనిన, గరుడునకు సర్వాంతర్యామియగుభగవంతుండిట్లనియె. జారిపడిగాని, ఉరితీసికొనిగాని, విషముభక్షించిగాని, నిప్పులోపడిగాని, రవనూరుకొని త్రాగిగాని, చచ్చినవాఁడును, పక్షములక్రతోపొడిచిగాని, పశువుకుమ్ముటచేతగాని, నీళ్లలోబడిగాని, కుక్కలునక్కలు మొదలగు దుష్టజంతువులుగరచుటచేతగాని, కుష్ఠురోగముచేతగాని, దేహమందుపురుగులుబడిగాని, చచ్చినవాఁడును, బ్రాహ్మణులచేతగాని, యవనులచేతగాని, మ్లేచ్ఛులచేతగాని, పంచములచేతకొట్టబడిగాని చచ్చినవాఁడును, నరకప్రాప్తులగుదురు. పిడుగుబడిగాని, చెట్టుబడిగాని, గోడపడిగాని, చచ్చినవాఁడును, శూద్రులనుగాని రజకులనుగాని ముట్టుకొని స్నానమాచరించనివాఁడును, మహానరకకూపమునపడుదురు. పైజెప్పినరీతి నిమరణమునొందినవారితో చేరియుండినవారు పైలనుఆచరింపపనిలేదు. వారలకుతోడనే కర్మజేయనక్కరలేదు. నారాయణబలిజేసి నపిదపకర్మజేయవలయును. దుర్మరణమునొందినబ్రాహ్మణునకు ఆరుమాసములుగడచినతర్వాతకర్మజేయవలయును. క్షత్రియుండు దుర్మరణమునొందినవానికి రెండుమాసములతర్వాత కర్మజేయవలయును. వైశ్యుండుదుర్మరణమునొందినవానికిపదునైనుదినములకుతర్వాతకర్మజేయవలయును. శూద్రుఁడుదుర్మరణమునొందినవానికికర్మతక్షణముజేయవచ్చును గంగాతీరమందైనను యమునవొడ్డునవైనను నైమిశారణ్యములోనైనను, పుష్కరక్షేత్రమందైనను తటాకముయొ

కట్టెగట్టుచున్నైనను, రాగిమూర్తిసిద్ధమైనను, పశువులకొట్టమందైననుయింటియందైనను నారాయణునిబలిజేయవలయును. శ్రుతియందు జెప్పఁబడినప్రకారము శ్రీమన్నారాయణునిప్రార్థించవలయును. అనంతరముపూజించి దక్షిణముఖముగనలుచుండి శంఖచక్రగదాధరుఁడును, శాశ్వతుఁడును, సమస్తభూతములయందుండువాఁడును, మితిలేనిమంచిగుణములచేత పూర్ణుఁడుననగు మహాదేవునిఓసర్వేశ్వరా! గతించినజీవునకుసద్గతిగలుగజేయవలయునని ప్రార్థించవలయును బ్రాహ్మణులకు భక్తిపూర్వకముగా నన్నముబెట్టవలయును అనంతరమువస్త్రదానమును, పిండతర్పణములోనగునవియొనర్పవలయునుమఱుసటిదివసమునబంగారుచేవిష్ణుప్రతిమను, రాగిచేరుద్రప్రతిమను వెండిచేబ్రహ్మదేవునిప్రతిమను, యినుముచేయమప్రతిమను, గతించినవానిప్రతిమయొకటియును చేయించవలయును వానిలోవిష్ణుప్రతిమపడమరను, బ్రహ్మతూర్పునను, యముడుదక్షిణమునను, రుద్రునిప్రతిమఉత్తరమునను ఉంచి నడుమమృతినొందినవానిప్రతిమనుంచి పూజించవలయును. ఇదిగాకనైదుకలశములుబెట్టి వానిని నవరత్నములతోనిండించి, జంధ్యము మొదలగువానితో నలంకరించి పైజెప్పిన నైదుగురిపేరుజెప్పి శ్రాద్ధముజేసి, పిండముబెట్టి ఈకలశములను వేదవిదులగు తెలిసినబ్రాహ్మణులకు దానమియ్యవలయు, వీనితోటినువ్వులదానమును ఋగ్వేదికి పండినపైరుతోడ భూదానమును, యజుర్వేదికిగోదానమును, సామవేదికిసంబావుబియ్యపు దానమును జేయవలయును. మోదుగకాడలతో చచ్చినవానిదేహమువంటిదేహమును జేయవలయును. అందుకాడలుమున్నూటయరువదియుండవలయును మున్నూటరువదికికారణము దెల్పెదవినుము శిరస్సునకుగానునలువదిపదికుతుకమునకుగాను, ఇరువదిరొమ్మునకుగాను కడుపునకుయిరువదినడుమునకు యిరువదిరెండుచేతులకునునాలుగుతొడలకురెంటికినూరు రెండుమోకాళ్లకునుముప్పదిశిశ్నమునకుగాను నాలుగువృషణములకు ఆరుపాదములకుపది, ఈరీతిగానుంచవలయునుమఱియుతలకుగాను టెంకాయలను ముఖమునకునవరత్నములును, నోటికిఅరిటిపండ్లును, ముక్కునకునరాలపువ్వును కర్ణములకునువ్వులును, నరములకుతామరకాడలును, మాంసమునకుబదులు అన్నమును నెత్తురుకుబదులు తేనెయును, వెంట్రుకలకుగానుసవరమును, తోలునకుబదులుకృష్ణాజినమును స్తనమునకుబదులుగురిగింజలును, బొడ్డునకుగాను తామరపువ్వును, వృషణములకుబదులు తాటికాయలును బెట్టియేర్పరచవలయును అనంతరమాప్రతిమను, పుష్పగంధముచేనలంకరించి, శాస్త్రోక్తముగ కర్మజేయునది పైజెప్పినరీతినియావద్విశిష్టమును జేయుటచే కర్మమువదలి దుర్మరణ

మునొందువాఁడు సద్గతినొందును పైజెప్పిన ప్రకారకర్మ జేయుపుత్రునికి పదిదినము లున్నతక్కిన దాయాదులకు మూడు దినములు ననౌచము గలదు॥

౪౮-వ అధ్యాయము.

——— ✽ విశేషవృషోత్సర్జనము దానమును. ✽ ———

సూతుండు శౌనకాదిమహామునులకిట్లనియె. అనంతరము శ్రీవాసుదేవుండు గరుత్మంతునితో ఓ గరుడా! వృషోత్సర్జనమును గురించి వేరొకవిధమును జెప్పెదవినుము. మృతుడైనపదినములలోనే పదకొండవదినమందు ఇల్లును శుద్ధి జేసిన వెనుక, అగ్నిని వేల్చవలయును తరువాత యేకవర్ణముగల యొకకోడెదూడను, వయస్సునమొసికంబెచిన్నదియగు యొకపెయ్యదూడను తీసికొనివచ్చి యారెంటికిని స్నానము జేయించవలయును. పిమ్మట వస్త్రాభరణాదులచే నలంకరించి, లోకమీదవర్పణము జేయవలయును. తరువాత నాందీశ్రాద్ధము జేయవలయును. మఱిమూపదునైదుదినములవరకు బ్రాహ్మణులకు భోజనము పెట్టి నువ్వులు వెండియును, ఉదకుంభదానమును, వస్త్రదానము గోదానము, లోనగు దానములు జేయవలయును. పైజెప్పినరీతిన జేయుటచే నతని యొక్కపితరులువారు స్వర్గలోకవాసులగుదురు. దీనికి వృషోత్సర్జనమని చెప్పుదురు॥

౪౯-వ అధ్యాయము.

———(✽) విశేషదానములు కర్మవిధియును. (✽)———

సూతమహాఋషి పురాణఋషులతో మునిశ్రేష్ఠులారా! వాసుదేవుండు వైనతేయునింగనియిట్లనియె. ఓ ఖగేశ్వరా! జీవుండు సుఖదుఃఖములనుభవించుటకు హేతువు పూర్వము వాడార్జించిన దుష్కృతములే కారణముగాని వేరుగాదు జీవకోట్లు అనేకములున్నవే, తొలిజన్మమున నేకర్మ జేసినవాఁడు ఫలాని వాఁడని తెలిసికొనివానినే చెందును. ఒకఁడొనర్చిన సుకృతముగాని దుష్కృతముగాని మఱియొకనిని చెందదు. అట్లెట్లనగా నొకచోట ననేకములగుపశువులు గుమిగూడి మేయుచుండగా నొకదూడ తనతల్లినెట్లు తెలిసికొని నేరుగ నదానియొద్దకుఁబోవుచున్నదో అట్టిరీతిని పాపపుణ్యములుగూడ తెలిసికొనుచు భూదానమునకంటె మేలైనదానము లోకమందేదియును లేదు. సత్యవాక్యమునకంటె శ్రేష్ఠమగువ్రతమేదియును లేదు. అబద్ధమాడుటకంటెను తప్పువాక్యమాడుటకంటెను అధికపాపకార్యములులేవు భూమిని భగవంతునకర్పించి బంధించినపదిపశువులు సూర్యునిసంతతియగును. బంగారమును అగ్నిదేవునకు కుమారుడగుచున్నాడు పైజెప్పిన మాటనెరిగి దానము జేయువాఁడు సురలోకాధిపతియగు

గును గోపాదమంత భూమిని దానమిచ్చినప్పటికిని, ఆ దానము బట్టినవానిని మహాపాతకములనుండి తొలగించును. భూదానము జేసి ఫలము లేదని తిరుగబాటగు వాడును, అట్టి భూమిలో సఫలముగా దానము పట్టినవానికి అందకుండగ జేయువాడును, దానము జేసిన భూమిని స్వాధీనము జెట్టువాడును అట్టి కాలమందు దానము తీసినవానికి సహాయము జేయనివాడును, వీరు లోకప్రళయము వరకు నరకవాసము జేయుచుందురు. ఒకని జీవనమును తీసినవాడు వేయి గోవుల జంపిన పాపమును పొందును. ఒకనికి జీవనము కలుగ జేయువాడు కోటి గోదానఫలమును బొందును. గోవుల నుకొట్టుచుండువాడును, దొంగతనము జేయుచుండువాడును నరాధు గోదానముల ఫలమును పొందుదురు. ఒక గోవును జంపి ఆ పాపమును తొలగించుకొనుటకై నరాధు గోదానములు జేసినను పాపము పోనేరదు. చతుర్వేదపారగుడగు నొక బ్రాహ్మణుని బిలిచి వానిని రాష్ట్రపురోహితులను గుణజ్ఞు సకలశాస్త్రకుశలుని వానికి యిచ్చిన వర్షాశతయాగ ఫలము లభించును. యజ్ఞయాగాది క్రతువుల చేయుటచేత దేవతలును బ్రాహ్మణులును తృప్తులగుచున్నారు. రాజుని ప్రభుత్వ సొమ్మును పహరించి దానిచేత చతురంగబలములను కూర్చి యుద్ధము జేసెనేని వాని సైన్యము రణరంగమందు నాశమునొందును. తాను గాని తన పెద్దలు గాని బ్రాహ్మణులకిచ్చిన ద్రవ్యమును తిరిగి పుచ్చుకొనకూడదు. అట్లు అపహరించినవాడు అరువదివేలయేండ్లు మలములో పురుగై పుట్టును. ద్రవ్యమునందాశగలవాడై కపటస్నేహము జేసి బ్రాహ్మణులను మోసము జేసి వారి ధనమును పహరించువాడు నిరంతరము నరకబాధలం బొందును. బ్రాహ్మణుల సొమ్ము కంటెను విషము మేలు, విషమైనను జీర్ణమగును గాని బ్రాహ్మణుల సొమ్ము జీర్ణము గాదు. దేవతా సొమ్మును పహరించినను, విప్రుల సొమ్ము పహరించినను లేక వారల నవమానపరచినను వంశనాశనమగును. సదాచారుడును శాస్త్రవేత్తయును నగు బ్రాహ్మణుని గౌరవించి అసత్యుడగు బ్రాహ్మణుని నుల్లంఘించినను దోషము లేదు. యోగ్యుడగు బ్రాహ్మణుని కొసగిన దానము యజ్ఞియందు వేల్చిన యాహుతికి సమమగును. అయోగ్యున కొసగిన దానము బూడిదలో నెయ్యి పోసినట్లు నిష్ఫలమగును. సంక్రమణములయందు ధర్మకార్యములు జేసిన వాని ధనసంచయములు మితిలేక వృద్ధియగును. బ్రాహ్మణులకు గల షట్కర్మములలో నొకటియగు దానము తీయుటచే దోషము లేదు. దానము పట్టుటచేత కలుగు పాపము వారాచరించు సంధ్యావందనాది క్రియలచే నివర్తి యగును. యాగము చేయుచుండుట గాని, అధ్యయనము జేయుచుండుట గాని వానికి నిగడిలోపన వల్ల సంభవించెడి దోషము లేదు. సదా

చారుఁడును, ఇతరులసొమ్మునుభుజించినవాఁడునగు బ్రాహ్మణునకొసఁగిన దానమువిశేషగొప్పఫలమునిచ్చును. అట్టిబ్రాహ్మణుఁడు చతుస్సముద్రముద్రితంబగు భూమియంతయు దానముగొనినను దోషసహితుఁడుగాఁడు. ఇదియునుగాఁకనింకకొన్నివిశేషంబులుజెప్పెదవినుము||

౩౦-వ అధ్యాయము.

——(*) అకాలమరణము దుర్మరణమును. (*)——

వ్యాసశిష్యుఁడు దండకారణ్యవాసులగుఋషులారా! జగద్రక్షకుఁడు వైనతేయునింగని ఓగరుడుడా! నాల్గుసంవత్సరములువయసైననదిమొదలుపండ్రెండుసంవత్సరములవరకు బిడ్డలుజేయుపాపములుతల్లిదండ్రులఁజెందును. మాతాపితరులులేనిపక్షమున వారుయెవరిపోష్యవర్గములోనుందురో వారినిజెందును. అట్టిపాపనివారణమునకై ప్రాయశ్చిత్తముజేసికొనవలయును. బాలురనుపాపముజెందదు. వాండ్రకురాజదండనగూడలేదు. మఱియు వ్యాధిగ్రస్తుఁడుగానుండువానికి అంటుగానిపురుడుగానిసంభవించినయెడల వేరొకడుపదిమారులుస్నానముజేసియొకతూరియారోగినితాకవలయును. ఇట్లు పదిమారులాచరించిన యారోగికియాశౌచముఁవదలును. దైవములేదనువానికంటెలోకమందువేరొకపాపిలేఁడు. అట్టివాఁడుగతించిన నుత్తరక్రియలుజేయవక్కఱలేదు. దుర్మరణమునొందినబ్రాహ్మణుఁడుయజ్ఞముజేసినవాఁడగునేనివానిపాత్రలునిప్పుయందును, వానియాగాగ్నినీటియందును, ఆపోసినముసంధులయందును పారవైచుటమేలు. అనంతరముసంవత్సరాంతమునవానిపుత్రుఁడుగాని, దాయాదిగానివానికిక్రియలుజేయతగినవారెవరైనను శుక్లపక్షమందలియేకాదశినాఁడు మిగులప్రీతితో శ్రీమన్నారాయణుని, యమునిని ప్రార్థించి చచ్చినవానిగుఱించి పదిపిండములుబెట్టివానినెత్తుకొనిపోయి దక్షిణముగాతిరిగినిలుచుండికిటలోగలుపుచు చచ్చినవానిపేరు ముమ్మారునుచ్చరించునది. అనంతరముతానుస్నానముజేసియిల్లుచేరి నాఁడుపవాసముండవలయును. మఱునాఁడుసద్గుణులైయైదుగురువేదవిదులగు బ్రాహ్మణులనుని మంత్రణజెప్పవలయును. వారినిఉత్తరముఖముగకూర్చుండనియమించి ఆరాధించవలయును. ఆసమయమునందే భక్తవత్సలుఁడగునారాయణునిప్రార్థించి ఆబ్రాహ్మణులకుతృప్తిగభోజనమిడవలయును. అనంతరముత్రిమూర్తులకును, దూతలతోగూడయమునికిని, చచ్చినవానికిని, ఒక్కొకరికిఒక్కొకపిండమువేయవలయును అందుప్రేతకముయొక్క గోత్రనామములుచ్చరించి అందుపెట్టినపిండములలో చచ్చినవానివగు నైదవపిండమునుతీసి వేసినపుస్సాక్కరముజేయవలయును. ఏఁ

ననగా మృతినొందినవాఁడు పితృదేవతులతోఁ జేరఁడు గనుక అట్లు చేయవలయును. అనంతరము దానాదికృత్యములు జేయవలయును. ప్రేతస్థానమునందుండు బ్రాహ్మణునకు విశేషద్రవ్యమివ్వవలయును. అటుతర్వాత భోజనము జేసిన బ్రాహ్మణులకు ప్రదక్షిణనమస్కారములొనర్చి వారినిపంపి యనంతరము దక్షిణముఖముగా తిరిగి తర్పణముజేయవలయును. మఱియు సంవత్సరశ్రాద్ధము జేయురీతిని వినిపించెదవినుము.

౩౧-వ అధ్యాయము.

❋ సాంవత్సరికశ్రాద్ధము. ❋

అనంతరము సూతుఁడు వైదికక్రియాదినిపుణులగు మునిశ్రేష్ఠులం గని తపోధనులారా! వాసుదేవుండువైనతేయునకిట్లు జెప్పందొడంగె కుమారుఁడుగాని నితరదాయాదులుగాని యెవరుగాని చచ్చినవానికి ప్రతిసంవత్సరము శ్రాద్ధము పెట్టవలయును. తండ్రికుమారునకు శ్రాద్ధము బెట్టునట్లు తటస్థించినగాని లేక, జ్యేష్ఠుఁడు కనిష్ఠునకు జేయునట్లు తటస్థించినగాని మూఁడుతరములవానినిగానక యేగతించినవానికిమాత్రము శ్రాద్ధము జేయునది- కుమారుఁడు మాతాపితరులకు శ్రాద్ధమాచరించునెడల మూఁడుతరములవారిని యుద్దేశించి మఱి పెట్టవలయును. శ్రాద్ధదినమునందు కర్త జాతాశౌచమృతాశౌచములాచరించియుండునేని, ఆయాశౌచము విడుదలైనదినమునందు తద్దినము బెట్టవలయును మరణమైనవానికర్మ జేయుకాలముననే సపిండీకరణము జేయకుండి నెలనెలమాసికము పెట్టుచుండుకాలమున పైజెప్పినరీతిగానే యాశౌచములవల్ల నిలిచిపోయెనేని మఱుమాసికముతోఁ జేర్చి పెట్టవలయును- కుమారునకు ఉపనయనమునకు పూర్వమే తండ్రిగతించెనేని అట్టివాఁడు తిథి బెట్టునట్లు తటస్థించెనేని సంకల్పవిధానముగా శ్రాద్ధము జేయవలయును. దేశాంతరము బోయియుండియనేకులొక్కటేసమయమున గతించిరని వింటిమేని, వారిలో ముందుగతించినవారికి ముందుకర్మ జేయవలయును. చచ్చినదినము దెలియక గతించినది మాత్రము దెలిసెనేని అట్టివానికి అమావాస్యనాడు ఆరంభించి కర్మ జేయవలయును. దినము తెలిసి మాసము మాత్రము దెలియనియెడల, ఆషాఢమాసమందైనను, భాద్రపదమాసమందైనను, మార్గశిర మాఘమాసములయందైనను కృష్ణాష్టమియందైనను లేక అమావాస్యయందైనను కర్మ నారంభించి చేయనగును. ఎవఁడుగాని యాత్రార్థమైపోవుచుండి యెచ్చోటనైనను మృతినొందినయెడల వాఁడు చచ్చిన సమాచారము మాత్రము తెలిసి వాఁడు చచ్చినదినముగాని మాసముగాని తెలియనియెడల వాఁడు యాత్రకై బైలుదేరినదినమందే కర్మ జేయనగును

ఒకయింటివారందుండి పలుమంది బైలుదేరియాత్రార్థముబోయి అందులోనొ
కడుమృతిబొందిన యెడల వారితోకూడానుండినవారు ఆసమయమందు ఆ
శౌచమాచరించియిల్లుచేరవలయును. అప్పుడును చనినవానికర్త మఱియొకనికి
తిధిబెట్టుచుండెనేని, దేశాంతరమునుండివచ్చినవారు యిల్లుచేరక అతిథిజరి
గినవెనుకనింటికిరావలయును శ్రాద్ధమునకైనియమింపబడిన బ్రాహ్మణునకు,
కర్తకువేరొకయాశౌచమువచ్చినదని తెలిసియుండి యాసమయమునజెప్పక
భోజనముజేసిపోయెనేని ఆదోషమువానిని జెందును. తలిదండ్రులుమృతినొంది
నదినము తెలియకయుండెనేని, అష్టమియందైనను, ఏకాదశియందైనను, అ
మావాస్యయందైనను తిధిబెట్టవలయును దినము దెలియదని తిధిపెట్టకవిడువ
రాదు-శ్రాద్ధమువిడిచినవానికంటె జాతిచండాలుడు- శ్రేష్ఠుడు ఎవడుగాని
మృతినొందువరకు నిత్యశ్రాద్ధముజేసికొనుచుండి గతించిన యెడల మేలైనలో
కమునొందును బ్రతికియుండువాడుగూడ తనమేలుకై జేయునదిగనుక దానికివి
ధిలేదు ఎట్లుండినను జేయవలయును దీనికిఅతివాసనియతిలేదు. భోజనముజే
యుబ్రాహ్మణునకుగూడ నేవిధియునులేదు నిత్యశ్రాద్ధమనగా ప్రతిదినమును
నొకబ్రాహ్మణునకుతప్పక భోజనమునిడుటయేయనియెరుంగునది॥

౩౨-వ అధ్యాయము.

* నానావిధజన్మకారణఫలశ్రుతి. *

పౌరాణికశ్రేష్ఠుడగు సూతుడు నైమిశారణ్యవాసులగు ఋషులతో, గరుడుడు సకలపురాణపురుషుడగు వాసుదేవునిజూచి దేవా! లోకమందుగలసమస్తజీవులలో నీజీవుడీపాపమును జేసెననియు నీజీవుడీపుణ్యమును జేసెననియు నెట్లుతెలిసికొననగును? పాపులను దండించుటకు యముడుదప్ప వేరెవ్వరునులేరా? ఈవిషయమునెల్లవిశదముగ దెల్పవేయనిన గరుత్మంతునకువాసుదేవుండిట్లనియె. ఈజీవుడీపాపము జేసెనని చక్కగ దెలిసికొనువిధము పూర్వమే జెప్పబడియె యోగ్యుడగువాడు దురాచారములయందు ప్రవర్తించెనేని వానిని వానిగురువు శిక్షించును. దుర్మార్గుడై తప్పుజేసినవాడు గురువాజ్ఞనులోబడనియెడల వానిని రాజుశిక్షించును దుర్మార్గుడైనను సన్మార్గుడైనను నెవ్వరికిని తెలియక గోప్యముగ పాపముజేసెనేని వానినియముడు దండించును పాపకార్యములుజేసినవాడు వానికి ప్రాయశ్చిత్తములముగ నివృత్తి జేసికొనకయే మృతినొందెనేని వాడుకలంతరమునరకప్రాప్తుడగుచు, కొంతకాలమునకుతర్వాత శునకసూకరజన్మమెత్తును. ఆవలకొన్నిజన్మములకు పిమ్మట మానవజన్మమెత్తి పూర్వముజేసిన పాపఫలములననుభవించును మాటలాడు

టకుశక్తిలేనివానిని పూర్వజన్మమందు అబద్ధమాడి నరకవాసము జేసినవాడని తెలిసికొనవలయును. గోహింస జేసినవాఁడును మూకలబాధించినవాఁడును అదేరూపమును ధరించును. గృహదహనము జేసినవాడును భూదేవులను జంపినవాఁడును కుష్ఠురోగియగును, మద్యపానము జేసినవాఁడు పుప్పిదంతములుగలవాఁడుగ జన్మించును. బంగారము దొంగలించినవాఁడు పుప్పిగోళ్లుగలవాఁడుగా పుట్టును గురుద్రోహి విరూపుండై పుట్టును స్వజాతియందలి పరస్త్రీని గూడినవాఁడు పంచముఁడై పుట్టును దానధర్మములు జేయనివాఁడు దరిద్రుఁడగును మరికొన్ని విశేషంబులు జెప్పెద వినుము. అయోగ్యులకును శూద్రులలో సత్యము లేనివానికిని పౌరోహితము జేయువాఁడు, మరుజన్మమున పందియై పుట్టును ఒకయూరికి అనేక పురోహితులుండిన యెడల పాపమును అందరు పంచుకొందురు. గ్రామపురోహితుఁ డొక్కఁడైన యెడల ఆపాపమునంతయు వాఁడే జేరును. గ్రామపురోహితుఁడు గాడిదె జన్మమునెత్తును స్నానము సంధ్యయు దేవతార్చనయు లేక భోజనము జేయువాఁడు కాకియై జన్మించును పైన ఆచ్ఛాదనము లేక బైలులో భోజనము జేయువాఁడు నిర్మానుష్యమగు నడవియందు కోతియై జన్మించును. కఠినముగా మాటలాడువాఁడు పిల్లిజన్మమునొందును. చెట్లు తగలబెట్టినవాఁడు మిణుగురుబూచియై జన్మించును శూద్రస్త్రీ సాంగత్యము జేయువాఁడును భూదేవులకు చెడిపోయిన పదార్థములు దానమిచ్చువాఁడును వృషభరూపులై జన్మింతురు బ్రాహ్మణులకు సద్దియన్నము బెట్టినవాఁడు నల్లకోతియై జన్మించును. నిర్హేతుకముగ నెల్లవారలను విరోధము జేసికొనువాఁడు నీచజన్మము వందును, పుస్తకములు దొంగలించువాఁడు కొంతవయస్సు గడచిన వెనుక నడిమధ్యమున నంధకుండగును. బ్రాహ్మణకుటుంబమును హతము జేసినవానికి పుట్టిన బిడ్డలెల్ల నాశనమగుదురు. ఆకలిగొని అన్నమడుగ లేదన్నవాఁడికి బిడ్డలుగలుగవు బట్టలు దొంగలించినవాఁడు యుడుము జన్మము నెత్తును విషము బెట్టి లోకులను చంపినవాఁడు సర్పరూపము దాల్చును సన్యసించినవాని భార్యతో రమించినవాఁడు పిశాచమై పుట్టును. ఇతరుల భార్యలను గలయువాఁడు అల్పాయువై పుట్టును గురుభార్యమీద ఆశగలవాఁడు తొండరూపము ధరించును తక్కువజాతిస్త్రీని గూడినవాఁడు రేచుకుక్క జన్మమెత్తును. బావులు తటాకములు లోనగునవి త్రవ్వించి తిరుగపూడ్పించినవాఁడు చేపజన్మమెత్తును. న్యాయవిరుద్ధముగ నటించువాఁడు గుడ్లగూబయై పుట్టును. ఇచ్చిన లేదని నేగబెట్టువాఁడు నక్కయై పుట్టును రాజస్త్రీలతో సాంగత్యము జేయువాఁడు నీచజన్మము నొందుననుట సిద్ధము బ్రాహ్మణుల దోషము లెన్నువాఁడు తాబేలై జన్మించును దరాకలు

పుచ్చుకొని దేవతారాధన జేయువాఁడును, వేదపారాయణము జేయువాఁడును చండాలజన్మ మెత్తుదురు. చెట్లు నరికినవాఁడును గనులు త్రవ్వినవాఁడును దిక్కు లేనివారగుదురు. వాసనవస్తువులు దొంగలించినవాఁడు దుర్వాసనగలశరీరధారియగును పరుల ద్రవ్యమును నపహరించువాఁడు క్రిమికీటకాది హీనజన్మ మెత్తును అఘోరకృత్యములు జేయువారిని యమపురిమార్గమందుండు వైతరిణీనదిలో స్నానము జేయింతురు. ఆనది రక్తముచేతను పలలముచేతను పురుగులచేతను మొసళ్లు మొదలగు దుష్టజంతువులచేతను నిండియుండును. అందలి జలరూపమగు మాంసరక్తములు యుష్ణాధిక్యముచేత పెల్లుచుండును. మఱియు నావైతరణి ననేకవిధములగు పాపములు జేయువారికి వాసస్థానమగును అపియ్య నగా మనకంటె నధికుఁడు లేడని గర్వపడువాడికిని తలిదండ్రులను, గురువును, పురోహితుని లోనగువారిని నవమానపరచువానికిని, తనహితునికి నపకారము జేసినవానికిని తన్ను కాపాడినవానికిని స్త్రీలకును బిడ్డలు లోనగువారికిని అపకృతి జేసినవానికి నిట్టివారందరికి యానదియే నివాసస్థానమగును. ఇంద్రియములు గాని యవయవములు గాని లోపించియుండువారికి చెఱుగు జేయువాఁడును, పెండ్లికార్యములకు విరోధము జేయువాఁడును, భూదేవులకు నపకారము జేయువాఁడును, దానధర్మములను చెడగొట్టువాఁడును, బ్రాహ్మణులకు నిచ్చెదనని యీకుండువాఁడును, యాచకునకు ఆశబెట్టి త్రిప్పువాఁడును, పురోహితుని భార్యతో గూడువాఁడును, భారతభాగవతాది పురాణములు జెప్పుచోట అల్పప్రసంగములతో ప్రొద్దుబుచ్చువాఁడును, వివాహము గాని కన్యలకు దోషములు గల్పించువాఁడును, గోవులకు చక్కగా మేతనీళ్ళను విచారించనివాఁడును, తన పశువులను చక్కగా చూచుకొని యితరుల పసలను విచారించనివాఁడును, దానధర్మములు జేసినఖర్చునకై చింతించువాఁడును, బ్రాహ్మణజాతి నిష్ఠయందుండు శూద్రుడును, తనవిహితకర్మములను వదలు బ్రాహ్మణుఁడును, దేవుఁడు లేడని చెప్పువాఁడును, పరులపైకోపించువాఁడును, ఎప్పుడును పరుల తప్పులెన్నువాఁడును, పైజెప్పిన వైతరిణినదియందే మునుఁగుచు తేలుచు, అందుండు మృగములచే ననేకలబాధలను పడుచుందురు. ఓ వైనతేయా! మఱియుం జెప్పెద వినుము. సదాచారుఁడై నిరంతరము సత్కర్మములననుష్ఠించువాఁడు మరణమునొందిన నాస్వర్గలోకవాసము జేయుచుండును. చాలాకాలమచటయుండి పిదప శ్రేష్ఠులగు కులమునందు దివ్యక్షేత్రమున జన్మించి సకలశాస్త్రపారంగతుఁడై యుండి సదా స్నానసంధ్యలు త్రైకాలముగ జరుపును. తలిదండ్రులు గతించిన పిదప దశరాత్రములలోపల వారికి అశౌచముతో పిండరత్నమును సాంగముగ

సావధానులైవినెనేని, గతించినవారునిరతిశయానందాస్పదంబగు స్వర్గలోక వాసులైయుందురు మఱియువినినవానితల్లికిపురుషజన్మముగలుగును ఎవడుగానిఈపురాణమును శ్రద్ధతోవినెనేనివానినిగురించిపితృదేవతలుసంతసించుదురు సంక్రాంతిదినమునాడుగానివిషువత్కాలమందుగాని, గ్రహణసమయమునందుగాని, శ్రాద్ధముపెట్టినదినమునందుగానిఈపురాణరత్నమునుచదువువారును వినువారును, చదివించువారునుస్వర్గముచేరుదురు వారియొక్కపితరులునుసద్గతినొందుదురు ఈపురాణమునువినువారికికోటికన్యాదానఫలమును, నూఱుషోడశమహాదానములఫలమును, గయాశ్రాద్ధఫలమునుగలుగును. ఇదివినుటచేతగానిచదువుటచేతగాని పాపనివృత్తియైయమపురవాసభయముతీరిస్వర్గలోకవాసులగుటకుసందియములేదుఇట్లుచెప్పగగరుత్మంతుండువిని మిగులసంతసమందిశ్రీమన్నారాయణునకుప్రదక్షిణపూర్వకముగ దండప్రణామంబులాచరించి ఓదేవా! నాపూర్వపుణ్యఫలమేమనవచ్చును. బ్రహ్మకు వేదములనుపదేశించిన మీదివ్యవదనమువలననీపురాణమువినుటకలిగెనుగదా యనిచెప్పిసంతోషంబునొందెకావునఓఋషిపుంగవులారా! ఆప్రకారముమీకు నేను నాకు తెలిసినకొలదిని తెలియజెప్పితినని సూతుండుశౌనకాదిమహామునులతోచెప్పి, భగవంతుని ధ్యానించుచు సంతోషభరితుడైయుండె. అత్తరిశౌనకాదులందరు పురాణశ్రవణముచేత సంతోషభరితస్వాంతులైఓసూతుడా! మామీదదయదలచిఈపురాణరత్నమునువినుపించితిరి. మాకుమిగులసంతోషమొదవెను. బహుపురాణములుమీముఖముగ వింటిమిగానినన్నిటిలోనిది జీవునకుదృఢతత్వమునుబోధించునదిగానున్నది దీనికంటెహెచ్చుగ తత్వవిషయమును బోధించు పురాణమేదియును లేదు మేముమిగులపేదవారము మీయొక్కకరుణాతిశయమునకుతగినసన్మానముచేయజాలమని యనేకవిధంబులప్రస్తుతించియర్ఘ్యపాద్యాదివిధులంబూజించిరి. అందుకొందరుపురాణశ్రవణమును నూరకచేయుటయుచితంబుగాదనికొందరుపాత్రలనుకొందఱుయజ్ఞోపవీతములను, కొందఱుయజినములను, కొందరుదర్భలను, కొందరుపులితోలునొసిచ్చిబహుప్రకారంబులసన్మానముజేసిరితర్వాతయావన్మందియు మిగులసంతోషముజెందినవారై వారివారియాశ్రమంబులకుపోవనుద్యమించిసూతునకుదండప్రణామంబులాచరించి సూతునిచేసెలవుపుచ్చుకొనితమతమనిజనివాసంబులకుంబోయిరి.

శ్రీ గరుడపురాణము - సర్వంబును
ముప్పదిరెండవయధ్యాయమును
సమాప్తము.